

# యుద్ధాలతో పాఠాలు నేర్వని అగ్రదేశాలు!

ఉక్రెయిన్ యుద్ధానికి మూడేళ్లు పూర్తయ్యాయి. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ఈ మూడేళ్లలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపింది. అనేక దేశాలు ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రభావితం అయ్యాయి. రష్యా అధినేత పుతిన్ అహంకారం, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మూర్ఖత్వం కారణంగా ఇరు దేశాల ప్రజలు కూడా తీవ్రంగా నష్టపోయారు. అయినా యుద్ధం అయిపోయిదంనడానికి లేకుండా పోయింది. అడపాదడపా దాడులు సాగుతూనే ఉన్నాయి. అలాగే ఇజ్రాయిల్, పాలస్తీనా యుద్ధం కూడా తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రస్తుతానికి నివురుగప్పిన నిప్పులా ఉంది. ప్రపంచంలో రాజ్యాధినేతల కారణంగా చిన్నచిన్న దేశాలు చిగురుటాకులా వణుకుతున్నాయి. ఒక్క ఉక్రెయిన్ యుద్ధం కారణంగానే ప్రపంచం ఎంతగా నష్ట పోయిందీ అందరికీ తెలుసు. ప్రధానంగా ధరలపై విపరీత ప్రభావం చూపింది. ఆర్తిక వ్యవస్థలు చిన్నాభిన్నం అయ్యాయి. ఈ సమయంలో అన్ని దేశాలు ఉమ్మడి నిర్ణయం తీసుకుని భవిష్యత్ యుద్ధాల నివారణకు పూనుకోవాలి. మధ్యయుగాల్లో దాడులతో ఆయా దేశాలను కబళించిన రాజ్యకాంక్ష ఉన్న నేతల తరహాలోనే నేటి అగ్రరాజ్యాలు వ్యవహరిస్తున్నాయనడానికి ఎలాంటి సంకోచం అవసరం లేదు. ఇలా సైనిక పాటవం ఉన్న దేశాలు ఇదిగో యుద్ధం అదిగో యుద్ధం అంటూ పరిస్థితులను వేడెక్కించడం కారణంగా ప్రజల బతుకులు ఛిద్రం అవుతున్నాయి. ఇలాంటి పరిస్థితి కొనసాగితే ఇప్పుడు ప్రతి దేశం సైనికంగా బలపడాలి. అలాగే చుట్టుపక్కల ఉన్న దేశాలు సైనిక కూటమిగా ఏర్పడాలి. ఇతరదేశాల దాడులను తట్టుకునేందుకు సైనికంగా బలమైన వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరాన్ని ఉక్రెయిన్ యుద్ధం పాఠాలు నేర్పు తోంది. లేకుంటే ఉక్రెయిన్‌లా లొంగిపోక తప్పదు. ఇటీవలే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఉక్రెయిన్ అధినేత జెలెన్ స్కీనే తప్పుపట్టారు. ఆయన టర్మ్ అయిపోయిన నేతగా ప్రకటించారు. అలాగే గాజాను ఆక్రమించు కుంటామని అన్నారు. ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ఆపడానికి రష్యాను కట్టడి చేయడానికి ప్రపంచదేశాల్లో ఏ ఒక్కటీ ప్రయత్నించలేదు. అగ్రరాజ్యాలు తలచుకుంటే ఏ దేశం మీదయినా దాడులు చేయవచ్చని తాజాగా ఉక్రెయిన్ యుద్ధంతో మరోమారు తేలిపోయింది. సైనికపరంగా..ఆర్థికంగా బలంగా ఉంటే చాలని రష్యా, అమెరికాలు తేల్చేశాయి. ఇక అణు సామర్థ్యం ఉంటే అంతే సంగతులు. రేపు చైనా కూడా ఇదే నీతిని అవలంబిస్తుందని వేరుగా చెప్పనక్కర లేదు. పక్కనే ఉన్న తైవాన్ తమ భూభాగమే అని వాదిస్తోంది. అనేకమార్లు దాన్ని ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు చేసింది. భారత్‌తో గిల్లి కజ్జాలు పెంచు కుంటోంది. భారత్‌లో ఉన్న అరుణాచల్ తమదే అంటోంది. టిబెట్‌ను అప్పనంగా ఆక్రమించుకుంది చాలక, పాక్‌ను ఎగదోస్తోంది. రెండో ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచం అత్యంత ప్రమాదకరపరిస్థితిలో ఉందని తాజా ఘటనలు రుజువు చేశాయి. గత ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే అగ్రరాజ్యాలుగా ఎదిగిన అమెరికా, రష్యాలు దాడులకు తెగబడుతూనే వచ్చాయి. అమెరికన్లు 1975లో వియత్నాం నుంచి నిష్క్రమించారు. 28 సంవత్సరాల అనంతరం 2003లో ఇరాక్‌ను ఆక్రమించారు. సోవియట్ యూనియన్ సైన్యం 1989లో అఫ్ఘానిస్తాన్ నుంచి వెనక్కి వెళ్లిపోయింది. తరవాత తాలిబన్లను అణచివేసే క్రమంలో అమెరికా అఫ్గాన్‌లో పాగా వేసి చేయి కాల్చు కుంది. 33సంవత్సరాల అనంతరం రష్యా సైన్యం ఉక్రెయిన్‌ను దురాక్రమించింది. అమెరికా రష్యాల అగ్రరాజ్య అభిజాత్యాలకు సమస్త ప్రపంచమూ, ముఖ్యంగా వియత్నాం, అఫ్ఘానిస్తాన్, ఇరాక్, ఉక్రెయిన్‌లు భయానక మూల్యాన్ని చెల్లించుకుంటూనే ఉన్నాయి. ఏ చిన్న కారణం దొరికినా అగ్రరాజ్యాలు తమ ప్రతాపం చూపిస్తున్నాయి. రష్యా, అమెరికాల సరసన ఇప్పుడు చైనా కూడా చేరబో తున్నది. తన ప్రతాపం చూపేందుకు అది అడపాదడపా యత్నిస్తూనే ఉంది. భారత్ వంటి పెద్ద దేశాన్ని కూడా అది భయపెడుతూనే ఉంది. ఇలా పొరుగు దేశం ఉక్రెయిన్‌ను రష్యా దురాక్రమించడమే ఇందుకు తాజా ఉదాహరణగా చెప్పుకోవాలి. అగ్రరాజ్యాలు గతంలో పాల్పడిన సైనిక దుస్సాహసాల గురించి ప్రపంచం ఇప్పుడు ఆలోచించాలి. వియత్నాం, ఇరాక్‌లో అమెరికా, అఫ్ఘానిస్తాన్‌లో సోవియట్ యూనియన్ ఇటువంటి దుస్సాహసాలకే పాల్పడ్డాయి. ఆ మూడు సైనిక జోక్యాలు అంతిమంగా విఫలమయ్యాయి. దురాక్రమించుకున్న దేశంలో ప్రజల జీవితాలను ఛిద్రం చేశాయి. ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర ప్రతికూల పర్యవసానాలకు ఈ దురాక్రమణలు దారితీశాయి. 1965లో అధ్యక్షుడు లిండన్ జాన్సన్ వియత్నాంలో అమెరికా జోక్యంతో మొదల య్యింది. అయితే వియత్నాం అమెరికాను నిలువరించడంలో గట్టిగానే పోరాడిరది. క్యూబా విషయంలోనూ అమెరికాకు గట్టి ఎదురుదెబ్బే తగిలింది.1979 డిసెంబర్‌లో అఫ్ఘాని స్తాన్‌ను ఆనాటి సోవియట్ యూనియన్ ఆక్రమించుకుంది. అఫ్ఘాన్‌లో సోవియట్ యూనియన్ ఒక దశాబ్దం పాటు తిష్ఠవేసింది. అయితే రష్యాను వ్యతిరేకించే క్రమంలో అమెరికా తాలిబన్లను సృష్టించింది. విషాద మేమిటంటే సోవియట్ వ్యతిరేక పోరు మత ఛాందసవాదతత్వాన్ని సంతరించుకుంది. అంతర్యుద్ధం కారణంగా అఫ్ఘాన్ శిథిలం అయ్యింది. వియత్నాం నుంచి అమెరికా నిష్క్రమించినట్టుగానే సోవియట్ అఫ్ఘాన్ నుంచి నిష్క్రమించక తప్పలేదు. అఫ్ఘాన్ అనంతరం ఇరాక్‌ను దురాక్రమించేందుకు అమెరికా దాడులు చేసింది. ఇరాక్ వద్ద అణ్వాయుధాలు ఉన్నాయనే కట్టుకథను అమెరికన్ పాలకులు ప్రచారం చేశారు. నిజానికి ఇరాక్‌ను దురాక్రమించుకోవడం అగ్రరాజ్య దురహంకార చర్య తప్ప మరోటి కాదు. అలా అక్కడి సద్దాం ప్రభుత్వాన్ని కూలదోయడమే గాకుండా అతడిని ఉరితీసే వరకు నాటి అధ్యక్షుడు బుష్ నిద్రపోలేదు. ఇలా జరిగిన ఘటనలన్నీ ఇప్పటికీ ప్రపంచాన్ని కలవరపెడుతూనే ఉన్నాయి. వియత్నాం, ఇరాక్‌లు అమెరికాకు భౌగోళికంగా వేల కిలోమీటరల్ దూరంలో ఉన్నాయి. అఫ్ఘానిస్తాన్ సోవియట్ యూనియన్ సరిహద్దులకు సమీపంలో ఉన్న దేశం. ఉక్రెయిన్, రష్యన్ ఫెడరేషన్‌కు పొరుగు దేశం. తాను ప్రపంచ ఏకైక అగ్ర రాజ్యాన్ని కనుక ఎక్కడైనా సరే ఎవరూ తన మాటను జవ దాటకూడదనే అహంకారమే ఇరాక్ ఆక్రమణకు అమెరికాను పురిగొల్పింది. వియత్నాం, అఫ్ఘాన్, ఇరాక్, ఉక్రెయిన్లలో అగ్రరాజ్యాల దాడులు అన్నీ అహంకారపూరితంగా సాగినవే అని చెప్పాలి. అలాగే 1979లో అఫ్ఘాన్‌ను సోవియట్ యూనియన్, ఇప్పుడు ఉక్రెయిన్‌ను రష్యా దురాక్రమించడం పూర్తిగా న్యాయవిరుద్ధం. అధికారంలో ఉన్న అమెరికా, రష్యా నేతల అహంకారమే అందుకు పురిగొల్పాయని భావించాలి. తమకంటే చిన్న వైన, సైనికంగా అంతగా శక్తిమంతం కాని దేశాలను ఆక్రమించుకోవడం తమ హక్కుగా అగ్రరాజ్యాలు భావించడం వల్లనే ఇలాంటి విపత్కర పరిస్థితులను ఇప్పుడు ప్రపంచ దేశాలు చూడాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో ప్రపంచ దేశాలు భవిష్యత్ గురించి ఆలోచించాలి. ఐక్యరాజ్య సమితి ఉత్సవ విగ్రహంలా కాకుండా నిర్ణయాత్మక పాత్ర పోషించాలి. ఐక్యరాజ్యసమితిని బలోపేతం చేయడంతో పాటు, అన్ని దేశాలకు సమాన ప్రాతినిధ్యం దక్కేలా చేయాలి.

# ఆనందమే అసలు సిసలు ఐశ్వర్యం

సంతోషంగా ఉండటమనేది ఎంతో అవసరం. ఎంత సంపాదించానే దానికన్నా మనం ఎంత సంతోషంగా ఉన్నామన్నదే ముఖ్యం. మనం ఎంత సంపాదించామనే దానిపై ఇది ఆధారపడి ఉండదు. సంతోషమన్నది మన మానసిక ప్రవర్తనను బట్టి ఉంటుంది. మనస్సులో ఆనందంగా ఉండాలన్న సంకల్పం ఉంటే అందుకు అడుగు పడుతుంది. ప్రతి విషయానికి ఆందోళన చెందితే...డబ్బు, స్వార్థం కోసం తంటాలు పడితే ఆనందం ఆవిరైపోయింది. ఎన్ని ఆధునిక పరికరాలు మన వద్ద ఉన్నాయనే దానిపైనా ఉండదు. అవసరాన్ని బట్టి భారమైన విషయాల్ని తేలిగ్గా భావించాలి. జీవితంలో చేసిన తప్పులన్నీ క్షమించేయాలి. స్నేహితులతో, కుటుంబ సభ్యులతో తగవులు మానాలి. మనం మానవ మాత్రులమని గుర్తించాలి. బాధ కలిగించే సంఘటనలు జీవితంలో ఎన్నో జరుగుతాయి. పగలు, ప్రతీకారాలు సంతోషాన్నివ్వవు. పగ అంటే తలపై ఎంతో భారంతో ఒక కొండ పైకి ఎక్కుతున్నట్టే! బరువంతా దింపుకొంటే కొండ ఎక్కడం తేలిక. అవసరాన్ని బట్టి మన డబ్బు, శారీరక శ్రమ, మానసిక శ్రమ, మన సమయాన్ని ఇతరులకివ్వాలి. ఇతరుల విజయం, సంతోషం కోసం పాటుపడాలి. అనాథలకు సేవ చేయడంలో సంతోషం దాగి ఉంటుంది. 'సొంత లాభం కొంత మానుకు పొరుగు వానికి తోడు పడవోయ్... అన్న గురజాడ మాటలను చేతల్లో చూపెడితే సంతోషం జాడ తెలుస్తుంది. ఇతరులు సంతోషం కోసం చెట్టు ఫలాలిస్తుంది. ఇతరుల సంతోషం కోసం ఆవు పాలిస్తుంది. ఇతరుల సంతోషం కోసం నది నీరిస్తూ ప్రవహిస్తుంది. అందుకే, ఇతరులు సంతోషం కోసం కొంతైనా మనిషన్న వాడు కృషిచేయాలి. అప్పుడే మానవ జన్మకు సార్థకత కలుగుతుంది.

# కుంభమేళాపై వక్రబుద్ధి

## తప్పుడు కథనాల పై అధికారుల చర్యలు

## 140 సోషల్ మీడియా అకౌంట్స్ సీజ్

ప్రయాగ్‌రాజ్ :

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహాకుంభమేళా మరో రెండు రోజుల్లో ముగియనుంది. 45 రోజుల పాటూ సాగే ఈ కుంభమేళాలో ఇప్పటికే 60 కోట్ల మందికిపైగా భక్తులు త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. అయితే, మహాకుంభ్‌పై తప్పుదారి పట్టించే కంటెంట్ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. కొందరు దీనిపైనా దురుద్దేశ్య పూర్వక కథనాలు ప్రసారం చేపట్టారు. దీంతో వీటిపై అధికారులు చర్యలు చేపట్టారు. మహాకుంభ్‌పై తప్పుదారి పట్టించే కంటెంట్‌ను వ్యాప్తి చేసిన 140 సోషల్ మీడియా అకౌంట్స్‌పై కేసు నమోదు చేసినట్లు మహాకుంభ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వైభవ్ కృష్ణ వెల్లడిరచారు. ఆయా సోషల్ మీడియా ఖాతాలపై 13 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు తెలిపారు. ఇక ఈ మహాకుంభమేళా ముగింపు రోజు ఫిబ్రవరి 26న జరగనున్న మహాశివరాత్రి పండుగకు అవసరమైన అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసినట్లు ఆయన వెల్లడిరచారు. ఆరోజు పెద్ద సంఖ్యలో జనం ప్రయాగ్‌రాజ్‌కు వస్తారని అంచనా వేసినట్లు చెప్పారు. ఈ మేరకు మహాకుంభ్ ప్రాంతంలో ఎక్కడా ట్రాఫిక్ జామ్ లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఎంత మంది యాత్రికులు వచ్చినా పోలీసు యంత్రాంగం పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉన్నట్లు వెల్లడిరచారు. కాగా, పౌష్ పూర్ణిమ సందర్భంగా జనవరి 13న ఈ మహాకుంభమేళా ప్రారంభమైన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26 శివరాత్రితో ముగియనుంది. దాదాపు 45 రోజుల పాటు సాగే ఈ కుంభమేళాకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు కోట్లాదిగా తరలి వస్తున్నారు. అక్కడ గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. మరో రెండు రోజుల్లో ఈ కుంభమేళా ముగియనుంది.



# చేసిన అభివృద్ధిని విస్మరించి విమర్శలా..?

**కెసిఆర్‌పై బురదజల్లడమే కాంగ్రెస్ పనా**

**తెలంగాణ విముక్తి తరహాలో కాంగ్రెస్ విముక్తి**

**కెసిఆర్ ఎత్తిన పిడికిలితోనే ఇది సాధ్యం**

**బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వెల్లడి**

నిజామాబాద్ :

తెలంగాణకు విముక్తి దక్కినట్లే కాంగ్రెస్ పాలన నుంచి ముక్తి కలగాల్సి ఉందని బిఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవిత అభిప్రాయపడ్డారు. కేవలం ఏడాది కాలంలోనే తెలంగాణ ఆగమయ్యిందని అన్నారు. అభివృద్ధి వెనక్కి పోయిందన్నారు. ఆరు గ్యారెంటీలతో మభ్య పెట్టిన నేతలకు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. మళ్లీ తెలంగాణను గాడిలో పెట్టడం కెసిఆర్‌తో మాత్రమే సాధ్యమని అన్నారు. ఇప్పుడు కెసిఆర్ యుద్ధం మొదలు పెట్టారని, ఆయన ఏ పని మొదుల పెట్టినా విజయం సాధించే వరకు వదలరని ఆమె అన్నారు. తెలంగాణ పురోగించినట్లే దేశం కూడా ముందుకు సాగాల్సి ఉందన్నారు. మోడీ పదేళ్ల పాలనలో దేశానికి ఒరిగిందేమీ లేదని ఆమె అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు

చేసి గుర్తింపు తీసుకుని వచ్చారని అన్నారు. తెలంగాణ బ్రాండ్ క్రియేట్ చేశారని అన్నారు. కానీ నేటి రేవంత ప్రభుత్వం కేసీఆర్‌పైనా బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతల విమర్శలను రానున్న రోజుల్లో పార్టీ కార్యకర్తలే తిప్పికొట్టాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ సింహం లాంటిదని ప్రజల గుండెల్లో ఎప్పుడు రారాజుగా నిలుస్తుందన్నారు. ఆనాటి అభివృద్ధి సంక్షేమ పథకాలను బిఆర్ఎస్ కార్యకర్తలే తీసుకుని వెళ్లాలని ఎమ్మెల్సీ కవిత సూచించారు. తెలంగాణ రైతాంగం కోసం కాళేశ్వరం లాంటి భారీ సాగునీటి ప్రాజెక్టలను నిర్మించి, కోటి ఎకరాలకు సాగునీరు అందించిందని అన్నారు. ఈ ప్రాజెక్టును సక్రమంగా వినియోగించుకోలేని నేతలు పాలకులుగా ఉన్నారని అన్నారు. రైతు బీమా, రైతుబంధు, 24 గంటల ఉచిత కరెంట్ సరఫరా చేస్తూ రైతన్నలకు అన్నం పెట్టిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. అయితే ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం రైతాంగానికి సున్నం పెడుతుందని ఎమ్మెల్సీ కవిత తీవ్రంగా మండిపడ్డారు. ఏటా కోటి ఉద్యోగాలు అంటూ మభ్యపెట్టి ఇప్పుడు మొహం చాటేస్తున్నారని మోఈపై విమర్శలు గుప్పించారు. ఈ విషయాలపై బీజేపీ నేతలను గ్రామాల్లో నిలదీయాల్సిన బాధ్యత తమ కార్యకర్తలపై ఉందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్ట్‌ను ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్మించిందని, దీన్ని అడ్డుకునేందుకు ప్రతిపక్ష నేతలు ఎన్నో ప్రయత్నాలు చేశారన్నారు. మల్లన్న సాగర్ ప్రాజెక్ట్ పూర్తికావడంతో లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. ఇదే మల్లన్న సాగర్ నుంచి నిజాంసాగర్‌కు కాళేశ్వరం జలాలను మళ్లించి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాను సస్యశ్యామలం చేయడం కోసం కెసిఆర్ ప్రణాళికలు రచించారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల నిజామాబాద్ కూడా లబ్ది పొందుతుందని భావించారని అన్నారు. ప్రాజెక్ట్‌ను పూర్తిచేసి తెలంగాణ రైతులకు గోదావరి జలాలతో పంటలు పండేవిధంగా చూశారని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు దేశంలో ఎక్కడా జరగడం లేదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అనేక పనులు చేసినప్పటికీ తెలంగాణలోని కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు విషం చిమ్మే కార్యక్రమం చేస్తున్నారని అన్నారు. తెలంగాణను అవమానించిన, నిధులు ఇవ్వకపోవడాన్ని రాష్ట్రంలోని బీజేపీ నేతలు అధిష్ఠానాన్ని ఎందుకు నిలదీయడం లేదని కవిత ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న



నిర్ణయాల వల్ల జిల్లా వ్యవసాయరంగ ముఖచిత్రం మారిందని అన్నారు. రూ.300 కోట్లతో నిజాంసాగర్ ప్రాజెక్ట్ కాలువలను ఆధునికీకరించామని అన్నారు. కాళేశ్వరం ప్యాకేజీ 22 ద్వారా రూ.1500 కోట్లతో నాలుగు నియోజకవర్గాలకు 1 లక్ష 82 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు పనులు చేపట్టామని అన్నారు. మంజీరాపై రూ.476 కోట్లతో నాగమడుగు ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేశామన్నారు. ఇలా జిల్లాను వ్యవసాయ రంగంలోనే కాకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసామని అన్నారు. కాంగ్రెస్ ఎంపీలు ఉన్నా ప్రజల పక్షాన పార్లమెంట్‌లో బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీసే ధైర్యం ఏ ఒక్కరికీ లేకపోయిందన్నారు. తెలంగాణ ప్రజల పక్షాన కాకుండా దేశ ప్రజల సమస్యలపైన టీఆర్ఎస్ కేంద్రంనైన, ప్రధాని నరేంద్రమోదీనైనా నిలదీసేందుకు వెనకాడబోమని కవిత అన్నారు.

# రెండేళ్లు పూర్తి చేసుకున్న రాష్ట్ర గవర్నర్

## వివాద రహితుడుగా జస్టిస్ అబ్దుల్ నజీర్

అమరావతి :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన గవర్నర్‌గా విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ రెండేళ్ల ప్రయాణం పూర్తి చేసుకున్నారు. 2023 ఫిబ్రవరి 24న ఆయన ఎపి గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. విజయవాడలోని రాజ్‌భవన్‌లో ఆయన చేత ఆనాటి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ఆనాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో పాటు ప్రతిపక్షనేత చంద్రబాబు, పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఏపీకి మూడో గవర్నర్‌గా సయ్యద్ అబ్దుల్ నజీర్ బాధ్యతలు చేపట్టారు. కర్ణాటకకు చెందిన అబ్దుల్ నజీర్.. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేయకుండానే.. దేశ అత్యున్నత న్యాయస్థానానికి ప్రమోట్ అయిన మూడో న్యాయమూర్తిగా నజీర్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. 2023 జనవరిలో పదవీ విరమణ చేసిన ఆయన ఫిబ్రవరి మాసాంతానికి ఒక రాష్ట్ర గవర్నర్ గా ప్రమాణ స్వీకారం చేయటం విశేషం. ఆనాటి ఎపి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ స్థానంలో జస్టిస్ అబ్దుల్ నజీర్ నియమితులయ్యారు. అప్పటి వరకు రాష్ట్ర గవర్నర్‌గా కొనసాగిన బిశ్వభూషణ్ హరిచందన్ ఛత్తీస్‌గఢ్ గవర్నర్‌గా నియమితులు కావడంతో నజీర్ ప్రమాణం చేశారు. గత రెండేళ్లుగా నజీర్ ` వివాద రహితుడిగా పేరు సంపాదించుకున్నారు.

## భక్తుల కోరికలు నెరవేర్చే

# వేములాడ రాజన్న

## శివరాత్రికి వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ముస్తాబు

**వేములవాడ పుణ్య క్షేత్రంలో వెలసిన దేవుడు వేములవాడ రాజన్న గా తెలుగు నాట ఎంతో ప్రసిద్ధి. ఈ ఆలయానికి పౌరాణిక, చారిత్రిక ప్రాముఖ్యత ఎంతో ఉంది.**

వేముల వాడ పూర్వ నామం లేంబుల వాటిక. కాలక్రమంలో "లేంబుల వాడ" గా ఆ తర్వాత "వేముల వాడగా" రూపాంతరం చెందినది. ఈ ఆలయాన్ని చోళ రాజులలో ప్రముఖుడైన రాజ రాజ నరేంద్రుడు నిర్మించినట్లు చరిత్రకాధారాలున్నాయి. క్రీ.శ. 750 నుండి 175 సంవత్సరాలపాటు చాళుఖ్యులు, ఇక్ష్వాకులు. పరి పాలించినట్లు ఇక్కడ లభ్యమైన చారిత్రక ఆదారాలను బట్టి తెలుస్తున్నది. ఒకనాడు ఈ ప్రాంతం శైవ, వైష్ణవ, జైన మతాలకు కేంద్రంగా వుండేదని తెలుస్తున్నది. అనంతర కాలంలో ఈ ప్రాతం కాకతీయుల, డిల్లీ సుల్తానుల ఆధీనంలో వున్నట్లు చరిత్రను బట్టి తెలుస్తున్నది. రాజ రాజేశ్వరుని వేములవాడ రాజన్న అని ప్రేమతో పిలుచు కుంటారు.

ప్రధాన ఆలయంలో రాజరాజేశ్వరునికి కుడి వైపున రాజ రాజేశ్వరీ అమ్మవారు, ఎడమ వైపున లక్ష్మి సమేత గణపతి ఉన్నారు. ఆలయ ముఖ ద్వారం పై గజలక్ష్మి, సింహ ద్వారానికి ఎదురుగా అనంత పద్మనాభ స్వామి ఆలయం వున్నది. ఆలయం చుట్టూ బాల రాజేశ్వర, విఠలేశ్వర, ఉమామహేశ్వర, బాలా త్రిపుర సుందరీ దేవి ఆలయాలున్నాయి. సమీపంలో నగరేశ్వర, వేణుగోపాలస్వామి మొదలగు ఆలయాలున్నాయి. జగన్మాత స్వరూపిణి అయిన బద్ది పోచమ్మ ఆలయం కూడ వున్నది. దేవాలయం ప్రక్కనే వున్న ధర్మకుండం (పుష్కరిణి) చాల పవిత్రమైనదిగా భక్తులు భావిస్తారు. దక్ష యజ్ఞ సమయంలో వీరభద్రుని చేతిలో చేతులు కోల్పోయిన సూర్యభగవానుడు, ఈ పుష్కరిణిలో స్నానం చేయగా చేతులు వచ్చాయని పురాణ గాథ.

దేవేరి శ్రీ పార్వతీ రాజరాజేశ్వరీదేవి సమేతుడై శ్రీ రాజరాజేశ్వరుడు లింగరూపంలో వెలసి నిత్య పూజలందు కుంటున్నాడు. శ్రీ కాశీనగరి, చిదంబరపురి, శ్రీశైల, కేదారాది శివక్షేత్రాల వలె వేములవాడ క్షేత్రం మహిమాన్వితమై భక్తకోటిని తరింప జేస్తున్నది. లేంబాల వాటికగా, భాస్కర క్షేత్రంగా, హరిహర క్షేత్రంగా నామాంతరాలు కలిగివున్న ఈ క్షేత్ర ప్రశస్తి భవిష్యత్తోత్తర పురాణంలోని రాజేశ్వర ఖండంలో పేర్కొన బడింది. కృత యుగంలో దేవేంద్రుడు లోక కంటకుడైన వృత్తాసురుడు అనే రాక్షసుని సంహరించి తదనంతరం సంక్రమించిన బ్రహ్మహత్యా పాతకం తొలగించేందుకు పలు క్షేత్రాదులు తిరుగుతూ వేములవాడ క్షేత్రానికి విచ్చేసి ధర్మకుండ పుష్కరిణిలో స్నానమాచరించి స్వామివారిని అర్చించి పునీతుడైనట్టు రాజేశ్వర ఖండంలో వివరించ బడింది.



త్రేతాయుగంలో దక్షుడు గంధమాదన పర్వతంపై యజ్ఞం చేయగా, శివ యజ్ఞ భాగలేమితో యున్న మంత్ర పూతమైన హవిస్సును సూర్యుడు తీసుకొని తన నిజ బాహువులు కోల్పోయాడట. శతవత్సరముల అనంతరం సూర్యుడు విప్రుల సూచనలపై ఈ క్షేత్రంలో స్వామివారిని ఆరాధించి తిరిగి బాహువులు పొందినట్లు, అందుకే ఈ క్షేత్రానికి భాస్కర క్షేత్రమని పేరు వచ్చినట్లు పురాణాంతర్గత కథనం. దండకారణ్య ప్రాంత సంచారణ సమయంలో శ్రీ సీతారామ లక్ష్మణులు, అరణ్య వాసంలో పంచ పాండవులు ఈ క్షేత్రాన్ని సందర్శించి పూజలు చేసినట్లు, స్వామివారి కృపకు పాత్రులైనట్లు స్థలపురాణ విదితం. కాశీ, చిదంబరం, శ్రీశైలం, కేదారేశ్వరం లను పావనం చేసిన తరువాత శివుడు వేములవాడ వేంచేసాడని పురాణ కథనం.

ఏ ఆలయంలోలేని ప్రత్యేక సాంప్రదాయం ఈ ఆలయంలో వున్నది. పిల్లలు పుట్టని దంపతులు పిల్లలు కలగాలని స్వామి వారికి మొక్కుకొని, పిల్లలు కలిగాక ఆ బాలునితో, ఒక కోడె దూడను తెచ్చి, ఆలయం చుట్టు తిప్పి ముందున్న స్థంబానికి కట్టి వెళతారు. దీన్నే కోడే మొక్కు అంటారు. కోడే దూడను తెచ్చుకోలేని దూర ప్రాంతం వారి సౌకర్యార్థం ప్రస్తుతం ఇక్కడ ఆ సమయానికి కోడే దూడలను అద్దెలకు ఇస్తారు. మహా శివ రాత్రి వంటి పర్వ దినాలల్లో కోడే మొక్కు చెల్లించుకొనే వారి సంఖ్య వేలలో వుండడాన్ని బట్టి చూస్తే ఈ ఆలయ ప్రాశస్త్యం ఎంత గొప్పదో తెలుస్తుంది. అదే విధంగా స్వామి వారికి బెల్లం సమర్పించడం కూడ ఇక్కడున్న మరో ఆచారం. మరెక్కడాలేని మరో ఆచారం కూడ ఇక్కడ మరొకటి వున్నది. రోగాల బారిన పడిన లేక ఇతర కష్టాల బారిన పడిన స్త్రీలు రాజ రాజేశ్వరునికి మొక్కుకొని అవి తీరాక ఆది బిక్షువు అడుగు జాడల్లోనే జీవితాంతం బిక్షాటన వృత్తిగా చేసుకొని, పార్వతిగా మహా శివునికే అంకితమై పోతారు. అలాంటి వారు ఈ ప్రాంతంలో వేల సంఖ్యలో వుంటారు.

శివరాత్రి రోజున మూడు లక్షలకు పైగా భక్తులు రాజరాజేశ్వర స్వామిని సేవించుకుంటారు. ఆ రోజున ప్రత్యేక పూజలు జరుపుతారు. వంద మంది అర్చకులతో మహాలింగార్చన జరుపుతారు. అర్ధరాత్రి వేళ శివునికి ఏకాదశ రుద్రాభిషేకం చేస్తారు. రాత్రివేళ దీపాలంకరణలతో దేవాలయం దేదీప్యమానంగా వెలుగుతూ ఉంటుంది. భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేస్తారు. అనేక సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి.

వేములవాడ కరీంనగర్‌కు 36 కిమీల దూరంలో కరీంనగర్ – కామారెడ్డి దారిలో ఉంటుంది. హైదరాబాద్ నుంచీ, కరీంనగర్ నుంచీ ఎక్స్‌ప్రెస్ బస్సులు నడుస్తుంటాయి.

ఈ నెల 25నుండి 27వరకు మహా శివరాత్రి ఉత్సవాలకు తగిన ఏర్పాట్లు పూర్తి చేశారు. 26న బుధ వారం ఉదయం 3.30నుండి 3.40వరకు ఆలయ శుద్ధి, మంగళ వాద్యాలు, 3.40నుండి 4.20వరకు సుప్రభాతం, 4.30నుండి 6వరకు ప్రాతః కాల పూజ, అనువంశిక అర్చకుల దర్శనం, 7గంటలకు టిటిడి మరియు 8గంటలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్షాన పట్టు వస్త్రాల సమర్పణ, సాయంత్రం 4గంటలకు శివ దీక్షా స్వాముల దర్శనం, 6.05గంటలకు శ్రీ స్వామివారి కళ్యాణ మంటపంలో మహా లింగార్చన, రాత్రి 11.35కు లింగోద్భవ కాలమందు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లుగా పయనం

- ఏపీ బడ్జెట్ సమావేశాల్లో ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం
- మధ్యలోనే సభనుంచి నిష్క్రమించిన జగన్, వైకాపా సభ్యులు

అమరావతి,ఫిబ్రవరి24 (నినాదం న్యూస్):



సంక్షేమం, అభివృద్ధి సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని ఎపి గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ ఉభయసభలను ఉద్దేశించి అన్నారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర కల సాకారం దిశగా అడుగులు వేస్తున్నట్టు చెప్పారు. 'పెన్షన్లు రూ. 4 వేలకు పెంచాం. ఏడాదికి రూ. 3 సిలిండర్లు ఫ్రీగా ఇస్తున్నాం. పోలవరంను పట్టాలెక్కించాం. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగింది. ఐటీ నుంచి ఏఐ రివల్యూషన్ దిశగా అడుగులు వేస్తున్నాం. ప్రజలు కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. గత ఐదేళ్లలో రాష్ట్రం అనేక ఇబ్బందులకు గురైంది. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ఎంతో నష్టపోయింది. మా ప్రభుత్వం వచ్చాక తలసరి ఆదాయం పెరిగింది. రూ. 6.5 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తున్నాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం' అని గవర్నర్ తెలిపారు. సోమవారం ఉదయం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఉభయ సభలనుఉద్దేశించి గవర్నర్ జస్టిస్ నజీర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..అన్న క్యాంటీన్లతో పేదల ఆకలి తీరిస్తున్నామని.. విద్య, వైద్య రంగాల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించమని గవర్నర్ అన్నారు. 2029 నాటికి ప్రతి పేద కుటుంబానికి ఇల్లు సమకూరేలా చూస్తామన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి ప్రోత్సాహిస్తున్నాం. పీఎం సూర్య ఘర్ యోజన కింద.. సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. మరోవైపు ఏపీ అసెంబ్లీ సమావేశాలు హాట్‌హాట్‌గానే ప్రారంభ మయ్యాయి. గవర్నర్ ప్రసంగంపై నిరసనలకు దిగారు వైసీపీ సభ్యులు. తమకు అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ వైసీపీ డిమాండ్ చేసింది. వైసీపీ అధినేత జగన్ సహా అందరూ గవర్నర్ ప్రసంగానికి నిరసన తెలిపారు. కొద్దిసేపు నినాదాలు చేసిన అనంతరం సభ్యులంతా వాకౌట్ చేశారు. ఎన్నికల్లో ప్రజలు మా ప్రభుత్వానికి తిరుగులేని మెజారిటీ ఇచ్చారు. ప్రజల కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. గత ఐదేళ్లలో రాష్ట్రం అనేక ఇబ్బందులకు గురైంది.

గత ప్రభుత్వ పాలనతో రాష్ట్రం ఎంతో నష్టపోయింది. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తున్నాం. అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. మెగా డీఎస్సీ దస్త్రంపై సంతకం చేశాం. అన్న క్యాంటీన్‌లు తెచ్చి పేదవాళ్ల ఆకలి తీరుస్తున్నాం.కూటమి వచ్చాక రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం. మా ప్రభుత్వం వచ్చాక తలసరి ఆదాయం పెరిగింది. అవకాశాలిస్తే ప్రతి ఒక్కరూ మెరుగైన సేవలు అందిస్తారని నమ్ముతున్నాం. ప్రతి నెలా ఒకటో తేదీనే ఇంటికి వెళ్లి పింఛన్లు అందిస్తున్నాం. పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్నాం. విద్య, వైద్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాం. 2047 నాటికి స్వర్ణాంధ్ర కలను సాకారం చేస్తాం. బీసీ వర్గాలు సమాజానికి వెన్నెముక. వారికోసం ప్రత్యేక కార్యక్రమాలు. స్థానిక సంస్థలు, నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టాం. అర్హుల్కైన అందరికీ సొంతిల్లు ఉండాలనేదే మా ఆకాంక్ష అని తెలిపారు. గవర్నర్ ప్రసంగిస్తూ కందుకూరి వ్యాఖ్యలను ప్రస్తావించారు. ప్రతి వ్యక్తిలో ప్రతిభ ఉంటుంది. అవకాశమిస్తే బయటకు వస్తుంది. సమాజ అభివృద్ధికి సంక్షేమం, అభివృద్ధి కలిసి కట్టుగా వెళ్లాలి. మా ప్రభుత్వం గత ఎనిమిది నెలల్లోనే గణనీయమైన పురోగతి సాధించింది. 22 కొత్త విధానాల ద్వారా సుస్థిర వృద్ధికి బాటలు వేశాం. పోలవరం, అమరావతి మళ్లీ పట్టాలెక్కించాం. విశాఖ ఉక్కు పరిరక్షణ, రైల్వే జోన్ ఏర్పాటు హామీలు నెరవేర్చాం. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, టాటా పవర్, గ్రీన్ కో గ్రూప్, బీపీసీఎల్, టీసీఎస్ కంపెనీలకు ఆకర్షించాం. ఇన్వెస్టర్లు ఇప్పటి వరకు రూ. 6.5 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టారు. ఆయా పెట్టుబడుల ద్వారా 4 లక్షల మందికి ఉపాధి అవకాశాలు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ రూ. 16 లక్షల కోట్లకు విస్తరించింది. తలసరి ఆదాయం కూడా రూ. 2.68 లక్షలకు పెరిగింది. రాష్ట్రంలో ఐటీ విప్లవానికి సీఎం శ్రీకారం చుట్టాం. అమెరికాలోని ప్రవాస తెలుగువాళ్ల తలసరి ఆదాయం ఎక్కువ. ప్రస్తుతం ఏపీ మరో విప్లవానికి నాయకత్వం వహిస్తోంది. పరిపాలన, పరిశ్రమలు, ఆర్థిక వృద్ధిలో ఏఐను వినియోగిస్తున్నాం. పీపుల్ ఫస్ట్ విధానంతో స్వర్ణాంధ్ర సాధనకు సమగ్ర రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేశాం. దేశంలోనే తొలిసారిగా మెగా పేరెంట్ %-% టీచర్ విరీటింగ్ నిర్వహించాం. తల్లులకు చేయూత నిస్తూ 'తల్లికి వందనం' అమలు చేయబోతున్నామని గవర్నర్ వెల్లడిరచారు. సమావేశాలు ప్రారంభమైన 11 నిమిషాలకే ఇక చాల్లే పోదం పదండి అన్నట్లు వైకాపా సభ్యులతో కలిసి జగన్ బయటకు వచ్చేశారు. గవర్నర్ ప్రసంగం సాగుతుండగా సభలో గందరగోళం సృష్టించేందుకు వైసీపీ సభ్యులు యత్నించారు. ప్రతిపక్షంగా గుర్తించాలని ఆ పార్టీ సభ్యులు నినాదాలు చేశారు.

ఓటమి భయంతోనే..

## పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిపై దుష్ప్రచారం

- అధికారపక్షంపై ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి విమర్శలు



తెనాలి,ఫిబ్రవరి24(నినాదం న్యూస్): ఓటమి భయంతోనే పాలక పక్షం పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిపై అసత్య ప్రచారం, ఆరోపణలు చేస్తున్నారని, దమ్ముంటే ఆధారాలతో నిరూపించాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి సవాల్ విసిరారు. ఈనెల 27న జరగనున్న కృష్ణ గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉపాధ్యాయ, ఉద్యోగ, నిరుద్యోగ, కార్మిక, ఎన్జీవో సంఘాలు బలపరిచిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం తెనాలిలో ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ఎమ్మెల్సీగా లక్ష్మణరావు విజయం నిరుద్యోగులు, ఉద్యోగులు, పట్టభద్రులు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బంది విజయంగా చెప్పారు. ఆయా వర్గాల సమస్యలపై శాసనమండలిలో లక్ష్మణరావు అలుపెరుగని పోరాటం చేశారన్నారు. శాసనమండలి రికార్డులను పరిశీలిస్తే లక్ష్మణరావు పోరాట పటిమ అర్థమవుతుందన్నారు. అలాంటి వ్యక్తిపై మరొకరి కాళ్లు పట్టుకున్నారంటూ అసత్య ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. పూర్తిస్థాయి ఆధారాలుంటే ఇప్పటికైనా నిరూపించాలని కోరారు. సొంత ప్రయోజనాల కోసం పాకులాడే వారికే మరొకరి కాళ్లు పట్టుకోవాల్సిన ఆవశ్యకత ఉంటుందన్నారు. ఇలాంటి అసత్య ప్రచారాలను ఆపకుంటే చట్టాన్ని ఆశ్రయిస్తామన్నారు. నామినేషన్ సమయంలో గెలుస్తామని దీమా వ్యక్తం చేసిన పాలకపక్షం అభ్యర్థి ఆ ధైర్యం కోల్పోవడంతోనే అసత్య ఆరోపణలు చేయిస్తున్నారని పరోక్షంగా విమర్శించారు. కేవలం అసెంబ్లీ ఎన్నికలలో తెనాలి సీటు దక్కలేదన్న కారణంగా ఎమ్మెల్సీ స్థానంలో పోటీ చేసేందుకు ఆ పార్టీ అవకాశం కల్పించిందని, అలాంటి వ్యక్తులను గెలిపిస్తే సమస్యలపై పోరాడే సత్తా ఉండదని ఓటర్లు గమనించాలన్నారు. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికలలో మంచి ప్రభుత్వం కోసం ప్రజలు ఓటు వేశారని, అయితే వారి ఆశలను ఆవిరి చేసే ప్రభుత్వముగా ప్రస్తుత ప్రభుత్వం ఉందన్నారు. అందుకు తాజా ఉదాహరణ గ్రూప్ 2 పరీక్షకు హాజరయ్యే 92 వేలమంది అభ్యర్థులు సాంకేతిక సమస్యలపై రో÷-డడెక్కినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. విజ్ఞులైన పట్టభద్రులు వివేకంతో ఆలోచించి మొదటి ప్రాధాన్యత ఓటును లక్ష్మణరావుకు వేసి గెలిపించాలని ఆమె కోరారు. ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములక శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ లక్ష్మణరావుకు ఏపీ రైతు సంఘం పూర్తి మద్దతు ప్రకటించిందన్నారు. దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ లో జరిగిన అగ్నిప్రమాదంలో రూ 100 కోట్ల విలువైన పసుపు నష్టంలో రైతాంగానికి లక్ష్మణరావు అండగా నిలిచారని, రైతుల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంలో చొరవ చూపారన్నారు. గుంటూరు ఛానల్ పొడిగించి 60 గ్రామాలకు తాగు, సాగునీరు అందించే విషయంలో ఆయన చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పట్టభద్రుల సమస్యలే కాకుండా కార్మిక, రైతాంగ సమస్యలపై కూడా పోరాడే లక్ష్మణరావు గెలుపు కు ప్రతి ఒక్కరు సహకరించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు షేక్ హుస్సేన్ వలి, న్యాయవాది స్టాలిన్ పాల్గొన్నారు.

ప్రతిపక్షహోదా అడిగితే..

## వచ్చేది కాదు

- ప్రజలు ఇస్తేనే అది వస్తుంది
- జగన్ తీరుపై మండిపడ్డ పవన్ కళ్యాణ్



అమరావతి, ఫిబ్రవరి24 (నినాదం న్యూస్): ఆరోగ్యం బాగాపోయినా గవర్నర్ సభకు వచ్చి ప్రసంగిస్తే వైసీపీ అడ్డుకోవాలను కోవటం హేయమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మండిపడ్డారు. ప్రతిపక్ష హోదా అడిగితే వచ్చేది కాదు ప్రజలు ఇస్తేనే వస్తుందన్నారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో వైసీపీ నేతలు నినాదాలు చేస్తూ.. కాసేపటికి సభ నుంచి వాకౌట్ చేశారు. దీనిపై డిప్యూటీ సీఎం స్పందిస్తూ.. సభలో వైసీపీ వ్యవహారశైలిపై మండిపడ్డారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పవన్ మాట్లాడుతూ.. శాసనసభలో గవర్నర్ ప్రసంగం సమయంలో ప్రతిపక్ష సభ్యులు వ్యవహరించిన తీరు సరైంది కాదన్నారు. గవర్నర్‌కు ఆరోగ్యం సరిగా లేకపోయినా ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్యక్రమాల గురించి చెప్పారని తెలిపారు. ఇప్పుడు అసెంబ్లీలో రెండో అతిపెద్ద పార్టీ జనసేన అని చెప్పుకొచ్చారు. జనసేన కంటే ఒక్క సీటు ఎక్కువ వచ్చినా ప్రతిపక్ష హోదా వైసీపీకి వచ్చేదన్నారు. సభలో రెండో అతిపెద్ద పార్టీ జనసేన అని వైసీపీ గుర్తించాలన్నారు. 11 సీట్లు మాత్రమే ఉన్న వైసీపీకి ప్రతిపక్ష హోదా వస్తుందని ఎలా ఊహిస్తున్నారని ప్రశ్నించారు. ఈ ఐదేళ్లలో వైసీపీకి ప్రతిపక్ష హోదా రాదు అని.. అది నిశ్చయం అయి పోయిందని స్పష్టం చేశారు. ఈ 5ఏళ్ళు ప్రతిపక్ష హోదా తమకు రాదని వైసీపీ మానసికంగా ఫిక్స్ అయితే మంచిదని హితవుపలికారు. హోదా అనేది సీఎం , స్పీకర్ ఇచ్చేది కాదన్నారు. వైసీపీ హుందాగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు. వైసీపీ నేతలు సభకు వస్తే, ఆ పార్టీకి ఉన్న బలం బట్టి ఎంత సమయం కేటాయి ంచాలో కేటాయిస్తారని తెలిపారు. డిప్యూటీ సీఎంగా నేనేమీ బ్రేక్ చేయడం లేదు. ఉదయం గవర్నర్‌ను ఆహ్వానించే సమయంలో నన్ను పిలిచినా ప్రోటోకాల్ కాదని నేను సున్నితంగా తిరస్కరించా. ఓట్ల శాతం గురించి మాట్లాడే వైసీపీ నాయకులు జర్మనీకి వెళ్లిపోవచ్చు. మన దేశ నిబంధనల మేరకు వారికి ప్రతిపక్ష హోదా సాధ్యం కాదని స్పష్టం చేశారు. సనాతన ధర్మం కోసం తమిళనాడు ప్రభుత్వం కూడా పోరాడుతోందన్నారు. వక్ఫ్ బోర్డు ఉన్నప్పుడు సనాతన ధర్మం బోర్డు ఉంటే తప్పా అని ప్రశ్నించారు. సనాతన ధర్మంపై మార్చి 14 న మాట్లాడతానని తెలిపారు. రాష్ట్రంలో మిర్చి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సీఎంతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. తన యూపీ పర్యటనపై వస్తున్న ఆరోపణలపై అంతగా స్పందించాల్సిన అవసరం లేదన్నారు. 'వెనక ఉండి మాట్లాడటం కాదు నేరుగా ముందుకు వచ్చి మాట్లాడాలి. నేనేంటో చూపిస్తా . రాజకీయాల్లోకి వచ్చినప్పుడే అన్నిటికీ సిద్ధపడి రావాలని పవన్ పేర్కొన్నారు.

## గవర్నర్ ప్రసంగాన్ని బాయ్‌కాట్ చేసిన వైకాపా

- ప్రతిపక్ష హోదా ఇచ్చేందుకు విముఖం
- అందుకే సభకు హాజరయ్యేది లేదు
- పార్టీ నేతలతో వైకాపా అధినే జగన్ స్పష్టీకరణ



అమరావతి,ఫిబ్రవరి24 (నినాదం న్యూస్):ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన రోజే సమావేశాలను బాయ్ కాట్ చేసింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. గవర్నర్ ప్రసంగం సమయంలో.. వైసీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ నినాదాలు చేసి.. ఆ తర్వాత పోడియం వద్ద నిరసన వ్యక్తం చేసిన వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.. అనంతరం గవర్నర్ ప్రసంగం కొనసాగుతుండగానే బాయ్‌కాట్ చేసి వెళ్లిపోయారు.. ఇక, తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశమైన వైఎస్ జగన్.. అసెంబ్లీ సమావేశాలకు హాజరుపై కీలక వ్యాఖ్యలు చేశారు.. వైసీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా ఇచ్చే ఆలోచనలో ప్రభుత్వం లేనందున అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకూడదని వైసీపీ నిర్ణయం తీసుకుంది.. అసెంబ్లీకి వెళ్లినా.. వెళ్లకున్నా.. ప్రజా సమస్యల పై పోరాటం చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు..నేనింకా ముప్పై ఏళ్ల పాటు రాజకీయాల్లో వుంటాను అని మరోసారి వ్యాఖ్యానించారు వైఎస్ జగన్.. నాతో పాటు వుండేవాళ్ళు నా వాళ్లు.. 2028 ఫిబ్రవరిలో జమిలి ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. ఆ ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలి.. పేదలకు వైసీపీ ఇచ్చిన ఇళ్ల స్థలాలు వెనక్కి తీసుకోవడం కుదరదు.. ఎక్కడైనా అలాంటి సంఘటనలు జరిగితే వారికి అండగా ఉండాలని సూచించారు.. గతంలో అసెంబ్లీకి చంద్రబాబు రాని సమయంలో కూడా ఆయన సభలో ఉంటే బాగుండేదని చెప్పా.. వాళ్లేమో సభలో వైసీపీ లేకుండా నడపాలని చూస్తున్నారు.. ఏది ఏమైనా ప్రజా సమస్యలపై ప్రజా క్షేత్రంలో పోరాడాలి అంటూ వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి..పిలుపునిచ్చారు.క్షేత్ర స్థాయిలో ప్రభుత్వం మీద వ్యతిరేకత తీవ్రంగా ఉంది. మనం యుద్ధ రంగంలో ఉన్నాం, విజయం దిశగా అడుగులు వేయాలి. ప్రజా సమస్యల విషయంలో రాజీలేని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు జగన్.. నిజాయితీగా, చిత్తశుద్ధితో ప్రజల తరఫున పోరాటం చేయాలి. ప్రజలకు తోడుగా, ప్రజల్లో ఉంటే గెలుపు సాధించినట్టే. అందుకనే ప్రజాసమస్యలపై పోరాటంలో వెనుకడుగు వేయొద్దు అన్నారు.. ఈ ప్రభుత్వాన్ని చూసి భయపడాల్సిన అవసరం లేదు. ప్రతి ఒక్కరికీ నేను భరోసా ఇస్తున్నాను, అండగా ఉంటాను. ప్రతిపక్షంలో మన సమర్థతను నిరూపించుకోవడానికి ఇదొక అవకాశం.. పార్టీకోసం, ప్రజలకోసం గట్టిగా పనిచేస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. కళ్లుమూసుకుని, తెరిచేలోగా ఏడాది గడిచిపోతోంది. జమిలి ఎన్నికలు అంటున్నారు. అదే జరిగితే ఎన్నికలు మరింత ముందుగా వస్తాయి. అందుకే ప్రజా సమస్యల విషయంలో ఎక్కడా రాజీ వద్దు.. ప్రజల తరఫున గొంతు విప్పే విషయంలో ఎక్కడా తగ్గాల్సిన అవసరం లేదు. రాజకీయాల్లో మనం విలువలు, విశ్వసనీయత పాటిస్తున్నాం. ఎన్నో క్లిష్టపరిస్థితులను అధిగమించాం. ఇంత దూరం ప్రయాణం చేశాం. అసెంబ్లీలో మనం తప్ప వేరే ప్రతిపక్షం లేదన్నారు. అయితే, ప్రతిపక్ష హోదా విషయంలో అధికార పార్టీ వైఖరిని ప్రజలకు తేటతెల్లం చేసేందుకే ఇవాళ అసెంబ్లీకి వెళ్లాం. ప్రతిపక్షహోదా ఇస్తే.. హక్కుగా మనకు సమయం ఇవ్వాల్సి వస్తుంది. సభా నాయకుడికి దాదాపు సమాన స్థాయిలో సమయం ఇవ్వాల్సి ఉంటుంది. అందుకనే ప్రతిపక్ష హోదాను ఇచ్చేందుకు ముందుకు రావడంలేదని విమర్శించారు వైఎస్ జగన్.. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. నేను ఏ అంశంపై మాట్లాడినా నిందలకు, దూషణలకు దూరం. ప్రతి అంశాన్నీ ఆధారాలు, రుజువులతో మాట్లాడతాను. అసెంబ్లీలో ఎలాగూ అవకాశం లేదు కాబట్టి, ప్రెస్‌మీట్లలో ప్రజలకు వివరిస్తున్నాను. కాని కౌన్సిల్‌లో మనకు మంచి మెజార్టీ ఉంది. దీన్ని వినియోగించుకోవాలన్నారు.. మన హయాంలో 31 లక్షలమందికి ఇళ్లపట్టాలు ఇచ్చాం. పార్టీలు చూడకుండా, పక్షపాతం లేకుండా ఇళ్లపట్టాలు ఇచ్చాం. ఎవరైనా ఇళ్లు కట్టుకోకపోతే ప్రభుత్వం వారికి ఇళ్లు మంజూరుచేసి ఇవ్వాలి. పేదలపై కక్ష కట్టి పట్టాలు రద్దుచేయడం ఏంటి. పట్టాలు రద్దు చేస్తే తప్పకుండా కోర్టును ఆశ్రయిస్తాం అని వైఎస్ జగన్ హెచ్చరించారు.

మార్చి19 వరకు..


## ఏపీ అసెంబ్లీ సమావేశాలు



అమరావతి,ఫిబ్రవరి24 (నినాదం న్యూస్): మార్చి 19వ తేదీ వరకు అసెంబ్లీ సమావేశాలను నిర్వహించాలని బీఏసీ నిర్ణయించింది.. మొత్తంగా 15 వర్కింగ్ డేస్ లో సమావేశాలు జరగనున్నాయి.. అవసరం అయితే మరో రెండు రోజులు పొడిగించాలని బీఏసీలో నేతలు అభిప్రాయపడ్డారు.. వారానికి ఐదు రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి.. ఏపీ అసెంబ్లీ సమావేశాలు గవర్నర్ ప్రసంగంతో సోమవారం ప్రారంభం అయ్యాయి.. అనంతరం సభ మంగళవారానికి వాయిదా పడింది. సభానంతరం బిఎసి సమావేశమై సమావేవ తేదీలపై చర్చించింది. స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన బిఎసి జరిగింది. సిఎం చంద్రబాబు తదితరులు హాజరయ్యారు. సభను వచ్చే నెల 19 వరకు జరపాలని బీఏసీ లో నిర్ణయించారు.. అవసరం అయితే మరో రెండు రోజులు పాటు రిజర్వ్ లో ఉంచారు.

## ప్రతిపక్షనేత హోదా కోసం అడిగాం


- అయినా స్పందించని స్పీకర్
- ప్రజా సమస్యలపై మాట్లాడాటంలే హోదా కావాలి
- వైసీపీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



అమరావతి,ఫిబ్రవరి24 (నినాదం న్యూస్): మొదటి నుంచి అసెంబ్లీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ప్రతిపక్షంగా గుర్తించాలని కోరామని మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. తమ నేత ప్రజా సమస్యలపై మాట్లాడాలని అడిగామన్నారు. అందరూ సభ్యులలాగే అసెంబ్లీలో అవకాశం ఇస్తే తమ నేత వైఎస్ జగన్ కు కూడా కేవలం ఒకటి, రెండు నిమిషాల సమయం మాత్రమే ఇస్తారన్నారు. అందుకే ప్రతిపక్ష హోదా కోసం స్పీకర్ ను అడిగామని.. కోర్టును కూడా ఆశ్రయించామన్నారు. కానీ, వారు ఇంత వరకు స్పందించలేదన్నారు. ప్రభుత్వం తమ అభ్యర్థనకు పాజిటివ్ స్పందిస్తుందనే నమ్మకం లేదన్నారు పెద్దిరెడ్డి.. అయితే, ప్రతిపక్ష హోదా వచ్చే వరకు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూనే ఉంటామంటున్న వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి .. అసెంబ్లీ బ్జడెట్ సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో.. ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించగా.. గవర్నర్ ప్రసంగం సమయంలోనే.. సభలో ఆందోళనకు దిగిన వైసీపీ సభ్యులు.. ఆ తర్వాత గవర్నర్ ప్రసంగాన్ని బాయ్‌కాట్ చేసిన విషయం విదితమే..

యువకుడి హత్య కేసులో..


## నిందితులకు యావజ్జీవశిక్ష



అనంతపురం,ఫిబ్రవరి24 (నినాదం న్యూస్): అనంతపురం జిల్లా నార్పలకు చెందిన మట్టి పవన్ కుమార్ హత్య కేసులో ఐదుగురికి జీవిత కాలపు కఠిన కారాగార శిక్ష విధిస్తూ అనంతపురం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ సోమవారం సంచలన తీర్పు చెప్పారు. కేసు పూర్వాపరాల్లోకి వెళితే, నార్పలకు చెందిన హతుడు మట్టి పవన్ కుమార్, మొదటి ముద్దాయి డిపో షాజిద్ మంచి స్నేహితులు. వారి మధ్య భేదాభిప్రాయాలు తారాస్థాయికి చేరడంతో మట్టి పవన్ కుమార్ తన తల్లిదండ్రులతో పాటు సంసారాన్ని నార్పల నుండి అనంతపురానికి మార్చారు. 12-4-2022 తేదీ మట్టి పవన్ కుమార్ అతని తండ్రి మట్టి శ్రీనివాసులు రేషన్ బియ్యం తెచ్చుకోవడం కోసం నార్పలకు వెళ్లారు. మధ్యాహ్నం తండ్రికి చెప్పకుండా మట్టి పవన్ కుమార్ నార్పల తహసీల్దార్ ఆఫీస్ వద్దకు పోయాడు. అక్కడ డిపో షాజిద్ తారసపడడంతో ఇద్దరూ ఘర్షణ పడ్డారు. ఆ క్రమంలో మట్టి పవన్ కుమార్ డిపో షాజిద్ పై కత్తితో దాడి చేయగా, అతని చేతికి గాయాలయ్యాయి. ఆ తర్వాత అదే రోజు రాత్రి డిపో షాజిద్ తన అనుచరులైన చింతాకు రమేష్, చిక్కేపల్లి నాగేంద్ర, తలారి సుధాకర్, మరియు తలారి అరుణ్ లను వెంటపెట్టుకొని మట్టి పవన్ కుమార్ కోసం వెతుకుతూ వుండగా, రాత్రి సుమారు 10-30 గంటల సమయంలో నార్పల గ్రామంలోని వడ్డే తిమ్మన్న తోట వద్ద మట్టి పవన్ కుమార్ వున్నాడన్న సమాచారం తెలుసుకున్నారు. వారందరూ తమ వెంట తెచ్చుకొన్న స్టీల్ రాడ్, కట్టెలతో అతి దారుణంగా కొడుతూ, కొట్టేటప్పుడు తలారి సుధాకర్, చిక్కేపల్లి నాగేంద్రను వీడియో తీయమని ఆదేశించాడు. ఈ వీడియో చూచి అందరూ మనమంటే భయపడాలి అని చెప్పగా నాగేంద్ర తన సెల్ నుండి మట్టి పవన్ కుమార్ ను చంపేటపుడు వీడియో తీసి, దానిని తలారి సుధాకర్ సెల్ కు ఫార్వర్డ్ చేశాడు. అందులో సుధాకర్ అంటే ఒక బ్రాండ్ అంటూ రాడ్ తో ఇష్టానుసారంగా కొట్టే దృశ్యాలు వున్నాయి. ఈ వీడియో సోషల్ మీడియాలో హల్చల్ చేసింది. పోలీసులు నాగేంద్ర మరియు తలారి సుధాకర్ సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని ఫారెన్సిక్ ల్యాబ్ కు పంపి, అందుకు సంబంధించిన బలమైన డిజిటల్ సాక్ష్యాలను కోర్టు ముందు ప్రవేశపెట్టారు. ప్రత్యక్ష సాక్షులు సాక్ష్యం చెప్పకపోయినప్పటికీ, సెల్ ఫోన్ లో నిక్షిప్తమైన సాక్ష్యంతో పాటు అధికారులు చెప్పిన సాక్ష్యం ఆధారంగా నేరం ఋజువు అయ్యింది. దీంతో ముద్దాయిలు డిపో షాజిద్, చింతాకు రమేష్, చిక్కేపల్లి నాగేంద్ర, తలారి సుధాకర్, తలారి అరుణ్ లకు జీవిత కాలపు కఠిన కారాగార శిక్ష విధిస్తూ సోమవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ తరపున రాచమల్లు హరినాథ్ రెడ్డి బలమైన వాదనలు వినిపించారు. కేసులోని ముద్దాయిలు అందరూ 25 సంవత్సరాల లోపు యువకులు, ఒక్కరు మినహా అందరూ అవివాహితులు. ఈ కేసులో అప్పటి నార్పల ఎస్సై వెంకట ప్రసాద్ కేసు నమోదు చేయగా, అప్పటి ఇటుకలపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్లు ÷ూ. విజయ భాస్కర్ గౌడ్, అస్రార్ బాషా, సమగ్ర దర్యాప్తు జరిపి ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. ఈ కేసులో సాక్షులను తీసుకు రావడంలో ఎఎస్ఐ మల్లి రెడ్డి, కానిస్టేబుళ్ళు రామమోహన్, షానవాజ్ తదితరులు బాగా సహకరించారు. వీరందరిని అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్ అభినందించారు. తన కొడుకును నిర్దాక్షణంగా చంపిన ఐదుగురికి శిక్ష పడిన అనంతరం తమకు న్యాయం జరిగిందంటూ మట్టి పవన్ తల్లిదండ్రులు మీడియాతో అన్నారు.

## జగన్‌కు ఝలక్ ఇచ్చిన అసెంబ్లీ

- గవర్నర్ ప్రసంగం సెషన్ డే కాదని ప్రకటన
- తొలిరోజు అసెంబ్లీ సమావేశాలు లెక్కలోకి రావు
- మరోమారు జగన్ అసెంబ్లీకి హాజరైతేనే లెక్క



అమరావతి,ఫిబ్రవరి24 (నినాదం న్యూస్): అనర్హత వేటు నుంచి తప్పించుకునేందుకుబడ్జెట్ సమావేశాలకు హాజరైన వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు అసెంబ్లీ అధికారులు గట్టి ఝలక్ ఇచ్చారు. సోమవారం ఉదయం ప్రారంభమైన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు సంబంధించి ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్ ప్రసంగం మాత్రమే చేశారని ఉన్నతాధికారులు వెల్లడించారు. అంటే తొలి రోజు సోమవారం జరిగిన సెషన్ వర్కింగ్ డే కాదని అసెంబ్లీ ఉన్నతాధికారులు తేల్చి చెప్పారు. పార్లమెంటరీ సంప్రదాయం ప్రకారం సమావేశాల ప్రారంభానికి ముందు గవర్నర్ ప్రసంగం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. ఆ క్రమంలో సోమవారం ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ చేసిన ప్రసంగం కస్టమరీ సెషన్ మాత్రమేనని ఈ సందర్భంగా అసెంబ్లీ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. అయితే మంగళవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు సాంకేతికంగా ప్రారంభం కానున్నాయని వారు సోదాహరణగా వివరించారు. అసెంబ్లీ సమావేశాలంటే స్పీకర్ అధ్యక్షతన జరిగే సమావేశాన్నే వర్కింగ్ డేగా పిలుస్తారని వారు తెలిపారు. సోమవారం జరిగిన అసెంబ్లీ సెషన్‌కు హాజరైన.. అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకాలు చేసినవి తాము పరిగణలోకి తీసుకోమని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. అదీకాక రాజ్యాంగంలోని ఆర్టికల్ 101 క్లాజ్ 4లో వరుసగా 60 రోజులు సభ్యుడు.. సమావేశాలకు హాజరు కాకపోతే సీటు వేకెంట్ అంటూ డిక్లేర్ చేసే అధికారం స్పీకర్‌కు ఉందని ఈ సందర్భంగా అసెంబ్లీ ఉన్నతాధికారులు గుర్తు చేశారు. మంగళవారం నుంచి అసెంబ్లీ సమావేశాలకు వెళ్లకూడదని వైసీపీ నిర్ణయించింది. దీంతో జగన్ మెడపై 60 రోజుల సభకు గైర్హాజర్ అనర్హత కత్తి వేలాడుతున్నట్లు అయింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బ్జడెట్ సమావేశాలు ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ప్రారంభమైనాయి. ఈ నేపథ్యంలో గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ ప్రసంగం ప్రారంభమైన కేవలం నిమిషాల వ్యవధిలోనే తాను అసెంబ్లీని బాయ్ కాట్ చేస్తున్నట్లు ప్రకటించారు. తనకు ప్రతిపక్ష హోదా కేటాయించని నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన ప్రకటించారు. ఆయనతోపాటు మిగిలిన ఆ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి బయటకు వెళ్లిపోయారు. అయితే సమావేశాలు ఈ రోజు అంటే.. ఫిబ్రవరి 24 నుంచి ప్రారంభమైనా.. సోమవారం కేవలం గవర్నర్ ప్రసంగం మాత్రమే జరిగిందని అసెంబ్లీ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. కానీ టెక్నికల్‌గా రేపు అంటే.. మంగళవారం ప్రారంభమవుతోందని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ అసెంబ్లీని బాయ్ కాట్ చేసిన నేపథ్యంలో ఈ రోజు.. వైసీపీ సభ్యులు రికార్డులో చేసిన సంతకాలు పరిగణలోకి రావని వారు తెలిపారు. అలాంటి వేళ.. 60 రోజుల పాటు వైఎస్ జగన్‌కు అసెంబ్లీలో హాజరు లేకుంటే ఆయనపై అనర్హత వేటు పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక వచ్చే అవకాశం లేకపోలేదని సుస్పష్టమవుతోందిఇక జగన్ పార్టీకి కేవలం 11 స్థానాలు మాత్రమే వచ్చాయి. ఈ నేపథ్యంలో తనకు ప్రతిపక్ష హోదా కేటాయించాలంటూ ఆయన స్పీకర్ అయ్యన్నపాత్రుడికి లేఖ రాశారు. అయితే సభలో మీ పార్టీకి సంఖ్య బలం లేకుంటే ఈ హోదా కేటాయించడం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. దాంతో ప్రతిపక్ష హోదా కేటాయించాలంటూ వైఎస్ జగన్ ఏపీ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

పుష్ప పల్లకీలో విహరించిన

## ఆదిదంపతులు..

శ్రీశైలంలో ఘనంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలు

శ్రీశైలం, (నినాదం న్యూస్): మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు శ్రీశైల క్షేత్రంలో వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో ఆరో రోజైన సోమవారం భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లు పుష్ప పల్లకీలో విహరించారు. అష్టాదశ శక్తిపీఠాల్లో ఆరవశక్తి పీఠమైన, ద్వాదశ జ్యోతిర్లింగాల్లో రెండోదైన శ్రీశైల మహాక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్స వేడుకలతో ఇల కైలాసాన్ని తలపిస్తున్నది. భ్రామరి సమేతుడైన శ్రీశైలేశుడు సర్వాలంకరణ భూషితుడై పుష్ప పల్లకీలో భక్తులను అను గ్రహించారు. ఉదయం చండీశ్వరపూజ, మండపారాధన, కలశార్చన, శివ పంచాక్షరీ, జపానుష్టానాలు, రుద్రపారాయణలు, రుద్రహోమం, చండీహోమం జరిపించినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు.



## కాంగ్రెస్ అభ్యర్థులకే టీజేఎస్ మద్దతు



నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్): శాసన మండలి ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్న అభ్యర్థులకే మద్దతు ఇస్తున్నట్లు తెలంగాణ జన సమితి నాయకులు తెలిపారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కోదండరామ్ ఆదేశాల మేరకు సోమవారం నిజామాబాద్ నగరంలో పార్టీ నేతల అత్యవసర సమావేశం నిర్వహించారు.పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో నరేందర్ రెడ్డికి, టీచర్స్ స్థానం కోసం పోటీ చేస్తున్న వై.అశోక్‌కు తమ పార్టీ మద్దతు ప్రకటిస్తుందని టీజేఎస్ నేతలు దువ్వ వెంకట్, కిరణ్ తెలిపారు. నరేందర్ రెడ్డి, అశోక్ గెలుపు కోసం తాము విస్తృతంగా ప్రచారం చేస్తానని పేర్కొన్నారు.

## శుభకార్యానికి హాజరైన చంద్రశేఖర్



ఖమ్మం, ఫిబ్రవరి24(నినాదం న్యూస్): మేడా విజయ్ కుమార్ (జాన్ వెస్లీ), సుధా(కేజియా) దంపతుల పిల్లలు సాగరిక, రిషి పాల్‌ల నూతన వస్త్ర బహుకరణ, పంచ కట్టు వేడుకను సోమవారం నగరంలోని సారిగమ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించగా కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ హాజరై ఆశీర్వదించారు. అందరూ బాగుండాలని.. అంతా మంచి జరగాలని.. మనస్ఫూర్తిగా దీవించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు సమస్యలు పరిష్కరించాలి

- టీడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి



నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్) : రాష్ట్రంలో జర్నలిస్ట్ లు పరిస్థితి దారుణంగా మారాయని అనేక ఒడిదుడుకుల మధ్య వృత్తి బాధ్యతలు నిర్వహిస్తున్నారని చాలీచాలని వేతనాలతో బ్రతుకులు ఈడుస్తున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ఆవేదన వ్యక్తం చేసింది. టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ చాంబర్లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి రాంచందర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండే మీడియాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. కనీస సమస్యలను పరిష్కరించకుండా ఏళ్ల తరబడి నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ప్రభుత్వమే రివ్యూ పిటిషన్ వేసి వాదనచేసి జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టులకు కొత్త ఆరోగ్య భీమా పథకాన్ని ప్రవేశపెట్టి ఉద్యోగుల మాదిరిగా అమలు చేయాలని జర్నలిస్టుల కంట్రిబ్యూషన్ ప్రభుత్వం భరించాలని కోరారు. కొత్త అక్రిడేషన్ కార్డులు అందజేయడంలో మీడియా అకాడమీ విఫలమైందని, రెండుసార్లు వాయిదా వేసింది అని వెంటనే జర్నలిస్టులకు కొత్త అక్రిడేషన్ కార్డులు అందజేయాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల మాదిరి జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలు చేయాలని కోరారు. జర్నలిస్టులపై అరికట్టాలని ఇందుకోసం ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని కోరారు. అర్హత ఉన్న చిన్న మధ్య తరహా పత్రికలను ఎంపానెల్మెంట్లో చేర్చాలని కోరారు. వార్తల సేకరణకు కలెక్టరేట్కు వచ్చే జర్నలిస్టుల కోసం కలెక్టరేట్లో ఒక ప్రత్యేక గది కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు అనిత, జర్నలిస్ట్ నాయకులు మధు, రాకేష్, రాజేందర్, కృష్ణ, అమంద్ ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఎస్సెస్సీ, ఇంటర్ పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు

- అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్



నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్) : పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం తన చాంబర్లో సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమావేశమై పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి నెల 5వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. అలాగే, పదవ తరగతి వార్షిక పరీక్షలు మార్చి 21 నుండి ఏప్రిల్ 04 వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కొనసాగుతాయని వివరించారు. ఇంటర్ పరీక్షలకు 36222 మంది విద్యార్థులు హాజరు కానుండగా, 57 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. అదేవిధంగా పదవ తరగతి పరీక్షలకు 22915 మంది విద్యార్థులకు గాను 141 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని వివరించారు. పరీక్షలను సాఫీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ హితవు పలికారు. కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించి, కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. సమీక్షా సమావేశంలో జెడ్పి సీఈఓ సాయాగౌడ్, డీఐఈఓ తిరుమలపుడి రవికుమార్, జిల్లా విద్యాశాఖ పరీక్షల విభాగం సహాయ కమిషనర్ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతగా ఉందాం...
## రిజర్వేషన్ల పెంపు కోసం పోరాడుదాం

- జాతీయ మాల మహానాడు భద్రాద్రి జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణ మూర్తి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం): రాష్ట్రంలో ఉన్న దళితులందరూ ఐక్యతగా ఉండి రిజర్వేషన్ల పెంపు కోసం కృషి చేయాలని జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి పిలుపునిచ్చారు. సోమవారం కొత్తగూడెంలో నియోజకవర్గ అధ్యక్షులు గుడివాడ రాము అధ్యక్షతన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని ఆరోపించారు.ఆశాస్త్రీయంగా ఎస్సీ వర్గీకరణ జరిపితే సహించేది లేదని హెచ్చరించారు. ఎస్సీలకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను ఎత్తివేసే కుట్ర జరుగుతుందని, దళిత సమాజం ఈ కుట్రను గుర్తించాలని కోరారు.కుల వివక్ష నుండి దళితులకు స్వాతంత్రం కల్పించేందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లను ఎత్తివేసే కుట్రగానే తాము భావిస్తున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని పార్టీలు, సంఘాలు మాల,మాదిగల మధ్య విభేదాలు సృష్టించి రిజర్వేషన్లను ఎత్తి వేయించేలా చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. మాల,మాదిగలు ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం పోరాడాలని సూచించారు. ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై అత్యుత్సాహం మానుకొని పంజాబ్, తమిళనాడు రాష్ట్రాల తరహా ఎస్సీల రిజర్వేషన్ ను 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు.రిజర్వేషన్ శాతాన్ని పెంచుకోవడానికి ఎస్సీలలోనే అన్ని కులాలు ఐక్యంగా ఉండి పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్,నాయకులు జెట్టి మోహన్,జెంజర్ల కృష్ణమూర్తి ( జె కె ), దాసరి అశోక్,కేడం రాము, సృజన్, పురుషోత్తం,రాధారాపు రామస్వామి పాల్గొన్నారు.



# విద్యార్థులు నూతన అంశాలను నేర్చుకోవాలి

- 10వ తరగతి పరీక్షలలో ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి
- రాబోయే నెల రోజుల పాటు ఫోన్, టీవీలకు దూరంగా ఉండాలి
- టేకులపల్లిలోని మోడల్ పాఠశాల, కళాశాలను తనిఖీ చేసిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం, ఫిబ్రవరి 24(నినాదం న్యూస్): నూతన అంశాలను నేర్చుకోవాలనే ఉత్సుకత విద్యార్థులు అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ పెనుబల్లి మండలం, టేకులపల్లి గ్రామంలో పర్యటించి తెలంగాణ మోడల్ పాఠశాల, కళాశాలను తనిఖీ చేశారు. 10వ తరగతి గదిలో విద్యార్థులతో కూర్చొని, ఉపాధ్యాయిని బోధిస్తున్న తీరును పరిశీలించారు. ఉపాధ్యాయుడిలా 10వ తరగతి విద్యార్థులకు కలెక్టర్ సోషల్ స్టడీస్ క్లాస్ తీసుకున్నారు. బెంగాల్ విభజన, ఇండియా మ్యాప్, వాతావరణం వంటి పలు అంశాలను కలెక్టర్, చాక్ పీస్ తో బోర్డుపై బొమ్మలు వేస్తూ విద్యార్థులకు కూలంకషంగా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. విద్యార్థులు జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలను పెట్టుకోవాలని, వాటి సాధన దిశగా నూతన అంశాలను నేర్చుకోవాలనే ఉత్సుకతను అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు.రాబోయే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని కలెక్టర్ తెలిపారు. మనం వీక్ గా ఉన్న సబ్జెక్టుపై శ్రద్ధ పెట్టాలని, గతంలో జరిగిన పరీక్షల ప్రశ్నా పత్రాలను పరిశీలించి రెగ్యులర్‌గా వచ్చే ప్రశ్నలకు సంపూర్ణంగా సిద్ధం కావాలని అన్నారు. తరగతి గదిలో బాగా చదివే పిల్లలు కొంత వెనుకబడిన పిల్లలకు సహాయం చేయాలని, ఇతరులకు మనం ఒక అంశాన్ని బోధిస్తే ఆ అంశం మనకు బాగా గుర్తుంటుందని అన్నారు.రాబోయే నెల రోజులపాటు విద్యార్థులు సెల్ ఫోన్, టీవీ లకు దూరంగా ఉండాలని, పూర్తి సమయం పరీక్షలకు సిద్ధమయ్యేందుకే కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు ఉదయం సమయమ లేచి చదువు కోవాలని అన్నారు. పెట్రోల్ లేకుండా కారు నడవడం ఎలా సాధ్యం కాదో, అదేవిధంగా ఖాళీ కడుపులతో ఉంటే చదువు మెదడుకు ఎక్కదని, విద్యార్థులు తప్పనిసరిగా బ్రేక్ ఫాస్ట్ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు ప్రణాళిక ప్రకారం సిద్ధం కావాలని అన్నారు. జీవితంలో ఎదురు దెబ్బలు సహజమని, అట్టి పరిస్థితులను ఎదుర్కొని లక్ష్యం దిశగా కృషి చేసిన వారే విజయం సాధిస్తారని కలెక్టర్ తెలిపారు. అనంతరం పాఠశాలలో టాయిలెట్స్ ఎలా ఉంటున్నాయి, రెగ్యులర్ గా క్లీన్ చేస్తున్నారా, మధ్యాహ్న భోజనం నాణ్యత ఎలా ఉంది, స్నాక్స్ ఏం ఇస్తున్నారు మొదలగు వివరాలను కలెక్టర్ పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ఇంకనూ కావాల్సిన వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రాంప్రసాద్, పెనుబల్లి మండల విద్యాధికారి సత్యనారాయణ, తహసీల్దార్ సుధీర్, ఎంపిడిఓ అన్నపూర్ణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందం



- ప్రజల ఆలోచనలతో ఎన్నికైన ప్రజాప్రభుత్వం మాది
- పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో సీఎం రేవంత్ రెడ్డి

నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్) : బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు, కుతంత్రాలు చేస్తూ ప్రభుత్వాన్ని బలహీనపర్చాలని చూస్తున్నాయని, నాలుగు కోట్ల ప్రజల ఆలోచనలతో ఎన్నికైన ప్రజాప్రభుత్వమని తమదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని భూమారెడ్డి కన్వెన్షన్ హాలులో సోమవారం నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. ప్రజలు తిరస్కరించినా బీఆర్ఎస్ కుట్రలు మానడం లేదని ఆరోపించారు. తెలంగాణతో బీఆర్ఎస్ కు పేరు బంధమే కాదు.. పేగు బంధం లేదని తరిమి కొట్టారన్నారు. కాంగ్రెస్ ను ఓడించాలంటున్న బీఆర్ఎస్ వాళ్లు ఎవరికి ఓటు వేయాలో చెప్పడం లేదన్నారు. ముందు మీ పరిస్థితిని మీరు అంచనా వేసుకోవాలని హితవు పలికారు. అభ్యర్థి లేని ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ నిలిచిందన్నారు. 10 నెలల పాలనలో కాంగ్రెస్ ఏమీ చేయలేదని అంటున్న బీఆర్ఎస్ వాళ్లు తమ పదేళ్ల పాలనలో ఏం చేశారోచెప్పాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల ఉద్యోగాల నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తూ హైదరాబాద్ లోని అశోక్ నగర్, దిల్ సుఖ్ నగర్ , అమీర్ పేట్ చౌరస్తాల్లోని కోచింగ్ సెంటర్ల చుట్టూ పదేళ్లు తిరగడానికే సరిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నామన్నారు. టాటా కంపెనీతో ఒప్పందం చేసుకుని 65 ఐటీఐలను అడ్వాన్సడ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రే చేశామని, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని దేశంలో ఎక్కడా లేని విధంగా పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంతో ప్రారంభించామని, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివరిటీని ప్రారంభించామని వివరించారు. ఇన్ని చేసిన తమకే ఓటు అడిగే హక్కు ఉందని పేర్కొన్నారు.

**పట్టభద్రులు, ప్రభుత్వానికి వారధిగా ఉంటా..**
**ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి**

తనను గెలిపిస్తే పట్టభద్రులకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటానని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని భూమారెడ్డి కన్వెన్షన్ హాలులో సోమవారం నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. ఎన్నికల ప్రక్రియకు ఐదు నెలల ముందు నుంచే తాను ప్రచారం ప్రారంభించానని, ఎక్కడికి వెళ్లినా ఉద్యోగులు, టీచర్లు, ఉద్యోగార్థులు రేవంత్ పాలనపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. తనను గెలిపించాలని, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నరేందర్ రెడ్డి అన్నారు.

## పది, ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- ఇంటర్ పరీక్షలకు 72, పదవ తరగతి పరీక్షలకు 97 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు
- అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్



ఖమ్మం, ఫిబ్రవరి24(నినాదం న్యూస్): రాబోయే ఇంటర్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్, 10వ తరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షలు, మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పదవ తరగతి పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం 72, పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం 97 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. ప్రశ్నా పత్రాల తరలింపు కోసం అవసరమైన వాహనాలను రవాణా శాఖ అధికారి ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద స్థానిక సంస్థల ద్వారా పారిశుద్ధ్య నిర్వహణ చేయాలని అన్నారు. వేసవి కాలం నేపథ్యంలో ప్రతి పరీక్షా కేంద్రం వద్ద చల్లని త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టాలని, ప్రతి పరీక్షా కేంద్రం వద్ద కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పబ్లిక్ పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని, పరీక్షా కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల పరిసరాలలో 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షలు ముగిసిన తర్వాత పోస్టల్ శాఖ ద్వారా జవాబు పత్రాలు సరిగ్గా పంపేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా క్లోస్డ్ కంటెయినర్ లలోనే జరగాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రానికి త్రాగునీటి సరఫరా ఉండే విధంగా సంబంధిత మున్సిపల్ అధికారులు లేదా గ్రామీణ నీటి సరఫరా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, డి.పి.ఓ. ఆశాలత, ట్రాన్స్కో ఎస్ఇ సురేందర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ఆర్టిసి, విద్యుత్, మునిసిపల్, పోస్టల్, ట్రెజరీ, పోలీస్, సంబంధిత ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏ మొహం పెట్టుకుని సీఎం ప్రచారం చేస్తున్నారు



- ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 24(నినాదం న్యూస్) : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఏ మొహం పెట్టుకుని సీఎం రేవంత్ రెడ్డి జిల్లా పర్యటనకు వచ్చారని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ ప్రశ్నించారు. పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నగరంలో చంద్రశేఖర్ కాలనీలో రీజినల్ లైబ్రరీలో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిద్దుల గుట్ట మీద ఒట్టు పెట్టి ఇప్పటివరకు ఒక్క హామీ నెరవేర్చకుండా ఏ మొఖం పెట్టుకొని నిజామాబాద్ కు ఓటు అడగటానికి వచ్చారో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.జాబ్ క్యాలెండర్ ద్వారా ప్రభుత్వం ఇస్తానన్న 2 లక్షల ఉద్యోగాలలో నిజామాబాదు యువతకు ఎన్ని ఇచ్చారో చెప్పాలన్నారు. రూ.4 వేల భృతి ఎంత మంది నిరుద్యోగులకు ఇచ్చారని, రూ.2500 ఎంత మంది ఆడపచులకు ఇచ్చారని ప్రశ్నించారు. రూ. 6 వేల కోట్ల ఫీజు రియింబర్స్ మెంట్ బకాయిలతో ఎస్సీ, ఎస్టీ,బీసీ ల విద్యార్థులు చదువులకు దూరం అయ్యే పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించించదని మండిపడ్డారు. జిల్లా జర్నలిస్ట్ లకు ఇందిరమ్మ ఇండ్లు, వారి సంక్షేమనికి ఎన్ని నిధులు కేటాయించారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల తరుపున మండలిలో ప్రశ్నించే గొంతు వినపడాలంటే బీజేపీ బలపరిచిన పట్టభద్రుల అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, మండల అధ్యక్షులు ఆనంద్ రావు, బీజేపీ నాయకులు వినోద్,మాస్టర్ శంకర్,గంగాధర్, మఠం పవన్, ఆనంద్,సాయి ప్రవీణ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితులకు ప్రభుత్వమే న్యాయం చేయాలి

- ఖమ్మం కలెక్టరేట్ ప్రజావాణిలో బాధితులు వినతి



వైరా, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని అగ్రిగోల్డ్ బాధితులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే న్యాయం చేయాలని, అగ్రిగోల్డ్ సంస్థల ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని బాధితులకు డబ్బులు చెల్లించి న్యాయం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం ప్రజావాణిలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మేకల శ్రీనివాసరావు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కంపెనీ 1996లో ప్రారంభించబడిందని, అగ్రిగోల్డ్ కంపెనీలో డిపాజిట్లు చేస్తే ఎక్కువ లాభాలు వుంటాయని నమ్మించి, డిపాజిట్లు పేరుతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలలో దాదాపు 5 వేల కోట్ల రూపాయలు వసూలు చేసి కంపెనీలను ప్రారంభించారని, ఆ డబ్బులతో స్థలాలు, రిసార్ట్స్ నిర్మించారని తెలిపారు. 2015లో డిపాజిట్ దారులకు డబ్బులు తిరిగి ఇవ్వాల్సి వచ్చినప్పుడు అగ్రిగోల్డ్ కంపెనీ యాజమాన్యం చేతులు ఎత్తివేసిందని విమర్శించారు. అగ్రిగోల్డ్ కంపెనీ మూతపడి పది సంవత్సరాలు అవుతున్నా బాధితులకు న్యాయం జరగలేదని, ఇటీవల కాలంలో అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మెమోరాండం ఇవ్వడంతో అగ్రిగోల్డ్ సమస్యపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, అగ్రిగోల్డ్ ఆస్తులన్నింటిని వేలం వేసి బాధితులకు డబ్బులు చెల్లిస్తామని హామీ ఇచ్చారని, కానీ ఆదిశగా నేటి వరకు ఎలాంటి చర్యలు చెపట్టలేదని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు డబ్బులు చెల్లించి న్యాయం చేయాలని కోరారు.

## చివరి ఆయకట్టు వరకు సాగు నీరందించాలి

- నీటి విడుదల షెడ్యూల్‌పై రైతులకు ముందుగా సమాచారం అందించాలి
- టేకులపల్లిలో పర్యటించి రైతులతో మాట్లాడిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం, ఫిబ్రవరి 24(నినాదం న్యూస్): రైతుల పంట పొలాలకు సాగు నీటి విడుదల సమయంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామంలో పర్యటించి వ్యవసాయ పొలాల వెంబడి రెండు కిలోమీటర్ల వరకు నడుస్తూ రైతులతో ముచ్చటించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, సాగు నీటి విడుదల షెడ్యూల్ ను సంబంధిత ఆయకట్టు రైతులకు ముందుగానే సమాచారం అందించాలని అధికారులకు తెలిపారు. టెయిల్ ఎండ్ విధానంలో సాగునీరు సరఫరా జరగాలని ముందుగా చివరి ఆయకట్టు ప్రాంతాలకు నీరు విడుదల కావాలని అన్నారు. మండలంలో రైతులకు అవసరమైన మేర యూరియా నిలువలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి సహకార సంఘం వద్ద యూరియా నిల్వలు ఉండాలని, ఎప్పటి కప్పుడు నిల్వలను పరిశీలిస్తూ స్టాక్ విషయమై పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో పెద్ద రైతులతో ఇతర రైతులకు సాగు పద్ధతులు, వ్యవసాయ అధికారులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో అమలు అవుతున్న పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు లాభసాటి పంట సాగు చేయాలని అన్నారు. వ్యవసాయంతో పాటు పాడి పశువులు పెంచుకుంటే మనకు ఆదాయం లభిస్తుందని కలెక్టర్ సూచించారు.రైతుల పిల్లలు ఎక్కడ చదువుతున్నారు, గ్రామంలో త్రాగునీటి సరఫరా, పాఠశాల, ఆసుపత్రి పనితీరు ఎలా ఉన్నది మొదలగు వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఇ వాసంతి, వ్యవసాయ శాఖ ఏడి శ్రీనివాస రెడ్డి, పెనుబల్లి మండల తహసీల్దార్ జి. సుధీర్, ఎంపిడిఓ డి. అన్నపూర్ణ, మండల వ్యవసాయ అధికారి ప్రసాద్, శ్రీనివాస్, ఇరిగేషన్ ఏఇ ఖాదర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



ఖమ్మం, ఫిబ్రవరి24(నినాదం న్యూస్): ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణికి సంబంధించి వచ్చిన అర్జీలను పరిశీలన చేసి పెండింగ్ లో లేకుండా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారిణి ఏ.అరుణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల పట్ల ఆటోడ్రైవర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలి

- ఎస్సై సాయికిశోర్ రెడ్డి..

దమ్మపేట, ఫిబ్రవరి 24(నినాదం న్యూస్): జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై సాయి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ఉన్న ఆటోలకు టాప్ నెంబర్లు డ్రైవర్ యొక్క పూర్తి వివరాలు అలాగే చుట్టుపక్కల ఉన్న పోలీస్ స్టేషన్ లకు సంబంధించిన అధికారుల ఫోన్ నెంబర్లు మరియు మహిళలు భద్రత కొరకు షీ టీం ఫోన్ నెంబర్లు కలిగిన పోస్టర్లను స్థానిక పోలీస్ స్టేషన్లో ఆటోలకు పోస్టర్లు అంటించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కించి ఇబ్బంది పెట్టరాదని, ఎక్కడ పడితే అక్కడ వాహనాలను అపి ట్రాఫిక్ కు అంతరాయం కలిగించొద్దన్నారు. మహిళలను గౌరవించి వారి పట్ల సత్ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు. ఈ క్రమంలోనే ఆటో డ్రైవర్లు ఎవరైనా టాప్ నెంబర్లు తీసుకోకుండా ఉన్నట్లయితే పోలీస్ స్టేషన్ కు వచ్చి వారి యొక్క వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు.



# మానుకోటను అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్ దే

## -మాజీ ఎంపీ కవిత



**డోర్నకల్ /మరిపెడ ఫిబ్రవరి 24(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత రాష్ట్ర సాధకుడు రైతుల పక్షాన నిలబడే రైతు పక్షపాతి మాజీ సీఎం కేసీఆర్ జన్మదినోత్సవ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తకు స్వయం ఉపాధి పొందడానికి లక్ష రూపాయలతో ఇంటర్నెట్ సెంటర్ కోసం సహాయం చేయడం జరిగింది.. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వయంగా వచ్చి ఇంటర్నెట్ సెంటర్ ను ప్రారంభించారు..కెసిఆర్ వీరాభిమాని ఆనం దానికి అవధులే లేకుండా పోయింది.. తెలంగాణ జాగృతి నాయకురాలు మాధవి గృహప్రవేశా కార్యక్రమంలో పాల్గొన్నారు..అనంతరం మరిపెడ చేరుకున్న ఎమ్మెల్సీ కవితకు బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు..డోర్నకల్ నియోజకవర్గానికి రావడం ఇదే మొదటిసారి కావడంతో బీఆర్ఎస్ శ్రేణులకు కొండంత ధైర్యం ఏర్పడింది.. కురవి వీరభద్రుడి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు చేసి ఎమ్మెల్సీ కవితను ఆశీర్వదించారు..ఈ కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్,మాజీ ఎంపీ కవిత,మాజీ ఎమ్మెల్యే లు రెడ్యా నాయక్,శంకర్ నాయక్,సుదర్శన్ రెడ్డి,మాజీ గ్రంథాలయ చైర్మన్ నవీన్ రావు, టిఆర్ఎస్ నాయకులు మహేందర్ రెడ్డి,అరుణ రాంబాబు నాయక్,శారదా రవీందర్,కాలు నాయక్,బీ ఆర్ ఎస్ మరిపెడ మండల నాయకులు ఇంకా తదితరులు పాల్గొన్నారు..

# వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, ఫిబ్రవరి 24(నినాదం న్యూస్):** నర్సంపేట నియోజకవర్గం లోని చెన్నారావుపేట మండలం జల్లి గ్రామానికి చెందిన మహ్మద్ శర్ఫుద్దీన్-నూర్జహాన్ దంపతుల కుమారుడు మహ్మద్ నజీమొద్దీన్-మహ్మద్ అమినా ల రిసెప్షన్ వేడుకల్లో ముఖ్య అతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం హాజరయి నూతన వదూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి

## -జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. ఈ నెల 27న జరిగే ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సోమవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో కాటారం, భూపాలపల్లి డివిజన్ల పిఓ, ఎపిఓలకు రెండో విడత శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు ముందురోజే చేరుకుని ఓటర్ల జాబితా, బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, ఎలక్షన్ సామగ్రిని పరిశీలించుకు పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. 26వ తేదీ ఉదయం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సామగ్రి అందజేస్తామని తెలిపారు. 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా ఎన్నికల విధులు నిర్వహించాలని, ఏదేని పొరపాటు జరిగితే ఎన్నికల సంగం ఆదేశాల ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, భూపాలపల్లి ఆర్డిఓ రవి, పిఓలు, ఎపిఓలు తదితరులు పాల్గొన్నారు.


# జర్నలిస్టులకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలి

## -కలెక్టర్ కు టీయుడబ్ల్యూజే(ఐజేయు) వినతి



**భూపాలపల్లి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పని చేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులందరికి ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని కోరుతూ టీయుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా టీయుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు క్యాతం సతీష్, సామంతుల శ్యామ్ లు మాట్లాడుతూ వార్తల సేకరణ కోసం నిరంతరం తిరుగుతూ, ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా జర్నలిస్టులు పనిచేస్తున్నారని, ఎలాంటి జీతభత్యాలు లేకుండా నిరంతరం రోడ్లపై తిరుగుతూ వార్తలు సేకరిస్తున్న జర్నలిస్టులకు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉందని, కాబట్టి జర్నలిస్టుల కుటుంబాలకు భరోసా కల్పిస్తూ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికి ప్రమాద భీమా పాలసీ చేయించేందుకు జిల్లా కలెక్టర్ బడ్జెట్ నుండి నిధులు కేటాయించాలని కోరారు. వార్తల సేకరణలో ప్రమాదవశాత్తు జర్నలిస్టులకు ఏదైనా ప్రమాదం జరిగితే ఈ ప్రమాద భీమా ఎంతగానో ఉపకరిస్తుందని, ఈ ప్రమాద భీమా పాలసీని చేయించి, జిల్లాలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికి ప్రమాద భీమా పత్రాలను అందజేయాలని ఈ సందర్భంగా వారు జిల్లా కలెక్టర్ కు కోరారు. ఈ కార్యక్రమంలో ఐజేయు రాష్ట్ర హెల్త్ కమిటీ మెంబర్ సామల శ్రీనివాస్, రాష్ట్ర ఈసీ మెంబర్ విజయ్, ఐజేయు జిల్లా ఉపాధ్యక్షుడు తడుక సుధాకర్, టెంజు జిల్లా అధ్యక్షుడు కొంకుల సాంబయ్య, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ సమ్మయ్య గౌడ్, జర్నలిస్టులు సాంబయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ అభివృద్ధికి సహకరించడం అభినందనీయం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 ( నినాదం న్యూస్):** పిల్లలమర్రి చారిత్రక దేవాలయాల అభివృద్ధికి సహకరించడం అభినందనీయమని దేవాల య కమిటీ చైర్మన్ గవ్వ వెంకటకృష్ణారెడ్డి అన్నారు. సూర్యాపేట ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ పిల్లల మర్రి మహాదేవ నామేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో మారేడు చెట్టు చుట్టూ రూ 40 వేల వ్యయంతో రెయిలింగ్ పనులు చేయించారు. సోమవారం పూర్తయిన పనులను చల్లా లక్ష్మీకాంత్ శృతి దంపతులు పరిశీలించి త్రికూటాలయంలో శివయ్యకు పంచామృతాలతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటి చైర్మెన్ గవ్వ వెంకటకృష్ణారెడ్డి వారిని సన్మానించారు.

# శ్రీశైలం వెళ్లే ప్రయాణికులకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు



**చింతపల్లి, ఫిబ్రవరి 24(నినాదం న్యూస్):** దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైలం పుణ్య క్షేత్రానికి ఈనెల 25 నుంచి 27 వరకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు చెప్పారు.దేవరకొండలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా 25వ తేదీ మధ్యాహ్నం నుంచి 27వ తేదీ వరకు దేవరకొండ బస్ స్టేషన్ నుంచి బస్సులు నడుస్తాయని ఆయన చెప్పారు.డిపో పరిధిలోని ప్రయాణికులు, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. దేవరకొండ నుంచి శ్రీశైలానికి వెళ్ళడానికి పెద్దలకు రూ.400, పిల్లలకు రూ. 210 చార్జీలు ఉంటాయని తెలిపారు. ఈ బస్సుల్లో మహాలక్ష్మి పథకం మన రాష్ట్ర సరిహద్దు పాతాళగంగ వరకు వర్తిస్తుందని ఆయన తెలిపారు. ఆయన వెంట అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు ఉన్నారు

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి రైతులను ఆదుకోవాలి

## తెలంగాణ రైతు కూలీ సంఘం



**నర్సంపేట, ఫిబ్రవరి 24(నినాదం ):** మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో నర్సంపేట లోని ఆర్డిఓ కు ప్రతినిధి వర్గము వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఈర్లపైడి ఈ క్రింది విధముగా మాట్లాడటం జరిగింది.వరంగల్ జిల్లాలో నర్సంపేట డివిజన్ లో మిర్చి పంటను విరివిగా సాగు చేయడం జరుగుతున్నదన్నారు.మిర్చి రైతులు నారు పోసి, మిర్చి పంటను నాటి నప్పటి నుండి ఆ పంటలకు వస్తున్న చీడపీడలను అరికట్టుటకు నిరంతరం పురుగుమందులను పిచికారి చేయటం జరుగుచున్నదన్నారు.పంటను ఏపుగా ఎదుగుదల కోసం ఎరువులు వేయటం జరుగుతుందన్నారు. విత్తనాలకు,ఎరువులకు, పురుగుమందులకు, కంపనీలకు తమ ఇష్టానుసారం ధరలు పెంచుకొని రైతులను నిలువునా నష్టపరుచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్చి పంటను సాగు చేయుటకు రైతులు ఎన్నో కష్టనష్టాలను భరిస్తూ వివిధ రకాల రోగాల నుండి పంటను రక్షించుకుని మిర్చి పంటను సాగు చేస్తే చివరికి పంట చేతికి వచ్చే సమయంలో ఏదో ఒక రకమైన అంతుచిక్కని వైరస్ సోకి పూర్తిగా పంట నష్టపోవడం జరుగుచున్నదన్నారు.గత ఆరు ఏడు సంవత్సరములుగా ఈ పరిస్థితి కొనసాగుతున్నదని పేర్కొన్నారు. అంతు చిక్కని వైరస్ ను అరికట్టుటకు మన దేశంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రభుత్వాలు విఫలమైనాయన్నారు.పంటను పండించి రైతు మిర్చి పంటను వరంగల్ వ్యవసాయ మార్కెట్ కు తీసుకువస్తే వ్యవసాయ మార్కెట్ లోని అర్థిదారులు, వ్యాపారస్తులు కుమ్మక్కై రైతుల పంటలకు కనీస ధరలు పెట్టకుండా నిలువునా ముంచుతున్నారు. అర్థిదారులు అర్థి కమిషన్ పేరుతో 5% తీసుకున్నాను మార్కెట్ అధికారులు నిమ్మకు నీలెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారే తప్ప రైతుల సంక్షేమం కోసం ఏం మాత్రం కూడా ఆలోచించటం లేదన్నారు.మిర్చి రైతులు సుమారుగా ఒక ఎకరాకు ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు కూలీలతో కలిపి ఎకరాకు 1,50,000 నుండి 2 లక్షల రూపాయల వరకు పెట్టుబడి పెట్టడం జరుగుతున్నదన్నారు. రైతులు చేసే పెట్టుబడులకు కనీసం బ్యాంకులు, ప్రభుత్వాలు సహకరించడం లేదన్నారు.ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి రైతులు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెడితే కనీస ధర లేకపోవడంతో మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి మిర్చి ని ఇతర దేశాలకు ఎక్స్పోర్ట్ పర్మిషన్ ఇచ్చి రైతుల పెట్టుబడులను దృష్టిలో ఉంచుకొని రైతుల మిర్చికి గిట్టుబాటు ధర నిర్ణయించి ప్రభుత్వాలే కొనుగోలు చేసి మిర్చి రైతులను ఆదుకోవాలని మల్లేశం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గం, తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా నాయకులు ఈరెల్లి రామచందర్, బర్ల గౌరయ్య, ఎల కంటి చిన్న కుమారస్వామి, అజ్మీర శివరాం, అజ్మీర ఫుల్ సింగ్, బక్కతట్ల శోభ, భాష బోయిన అనిత, బొనగిరి రామ్మూర్తి, రాజు, అందే లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుకకే పట్టం కట్టాలే

## సామాజిక కార్యకర్త పీక కిరణ్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం న్యూస్):** పట్టభద్రుల ఎన్నికలలో నిరుద్యోగుల కొరకు పోరాడుతూ సమస్యలపై ప్రశ్నించే గొంతుకకే పట్టబద్రులు పట్టం కట్టాలని సామాజిక కార్యకర్త పీక కిరణ్ కోరారు. కాటారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికలలో కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల జరగబోతున్నసందర్భంగా పట్టభద్రుల సమస్యలపై పోరాడేవారిని, పట్టభద్రుల నిరుద్యోగులకు అండగ ఉండేవారిని గెలిపించాలని కోరారు. కాటారం సబ్ డివిజన్ నియోజకవర్గంలోని పట్టభద్రులందరూ ఏకం కావాలని అన్నారు. అగ్రవర్ణాలకు,అణగారిన వర్గాలకు జరుగుతున్న పోరాటంగా ఎన్నికలను గుర్తించాలని అన్నారు. విద్యా వ్యాపార రంగాలలో కోట్ల రూపాయల దండుకున్న దళారులు ఓట్ల కోసం తిరుగుతున్నారని, పట్టభద్రులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. అపారమైన విద్యావేత్తను ,జ్ఞానిగా పేరున్నవారికి మాత్రమే అవకాశం కల్పించాలన్నారు. విద్యను వ్యాపారం చేసే వారు ఎమ్మెల్సిగా గెలిస్తే చదువుకునే పరిస్థితులు ఇక ఉండవన్నారు. విద్యావ్యవస్థ ను బలోపేతం చేసేవారిని, నిరుద్యోగులకు వివిధ ఉద్యోగాలకు ఉచిత కోచింగ్ సెంటర్లను, జాబ్ మేళాలను ఏర్పాటు చేయాలన్నారు. పట్టభద్రులైన ప్రైవేట్ ఉద్యోగుల ప్రాథమిక అవసరలైన కనీసం వేతనం, ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించే వారిని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నీతికి నిజాయతికి కట్టు బడి ఉండే వారికీ ఓటు వేయాలని ప్రతి ఒక్కరు ఫిబ్రవరి 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

# జాగరణ ఉత్సవ కరపత్రాల ఆవిష్కరణ



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** జిల్లా కేంద్రంలోని నగరేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి జాగరణ ఉత్సవాల కరపత్రాన్ని ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. సోమవారం ఆలయ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా అధ్యక్షులు సిరికొండ బలరాం హాజరై మాట్లాడారు. ఈనెల 26 న శ్రావణ నక్షత్రన ములుగులోని శ్రీనగేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి జాగరణ ఉత్సవాలు ఆలయ కమిటి ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయంలో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. శివరాత్రి రోజున భక్తులు నిద్రాహారాలు మాని ఆ పరమశివుని భక్తి ప్రవర్తులచే పూజిస్తారని. ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. శివాలయంలో ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరమ శివుడికి అభిషేకాలు, సాయంత్రం ఏడు గంటల నుండి శివపార్వతుల కళ్యాణం, రాత్రి 10 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు భజన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. జాగరణ చేసే భక్తులకు రాత్రి సమయాలలో ఆలయ ప్రాంగణంలో పెండ్యాల జయశ్రీ శిష్య బృందం హనుమకొండ వారిచే కూచిపూడి భరతనాట్య ప్రదర్శన, పొన్నం రాణా ప్రతాప్ చే బీట్ బాక్సింగ్ అనుకరణ, శివ రోహిత్ మిమిక్రీ ప్రదర్శన ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు గాదం కుమార్, కొత్తపెల్లి బాబురావు, గంగిశెట్టి రాజ్ కుమార్, నేరెళ్ల శంకర్, దుడబోయిన రవి, ఓం ప్రకాష్, భూక్య జోహార్, కృష్ణకర్ రావు, రవి రెడ్డి, బల్గూరి నవీన్, సల్పాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ గెలుపు సబ్బండ వర్గాల గెలుపు



**నర్సంపేట, ఫిబ్రవరి 24(నినాదం ):** నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి నీలం సుధాకర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మండల పరిధిలోని హైస్కూల్లలో ప్రచారం నిర్వహించారు.అనంతరం నల్లబెల్లి మండల కేంద్రంలోని కారుణ్యజ్యోతి హైస్కూల్ ఆవరణలో ఉపాధ్యాయులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నల్లబెల్లి మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు హైస్కూల్లలోని ఉపాధ్యాయులను కలిసి ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ సంఘాలు, ఉపాధ్యాయులు, ఉద్యమకారులు, సామాజిక సంఘాలు బలపర్చిన సబ్బండ వర్గాల అభ్యర్థి ఎస్ సుందర్ రాజ్ యాదవ్ గెలుపు బడుగు బలహీన వర్గాల గెలుపు అని అన్నారు. కావున బడుగు బలహీన వర్గాలకు చెందిన ఉపాధ్యాయులు మొదటి ప్రాధాన్యత ఓటు 19వ నెంబర్ లో వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి సబ్బండ వర్గాల సత్తా చాటాలని డ్యాగల శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి నీల సుధాకర్ ముదిరాజ్, నల్లబెల్లి మండల నాయకులు తంగెళ్ళ భాస్కర్, కందుగుల కుమారస్వామి, రాజా సాహెబ్, బాబు లతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట, ఫిబ్రవరి 24(నినాదం):** మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.స్థానిక పార్టీ కార్యాలయం లో సోమవారం పెద్ది మాట్లాడుతూ మార్కెట్లో ప్రస్తుతం మిర్చి కి లభిస్తున్న ధరతో పాటు రైతులకు అదనంగా క్వీం టాకు 10000 చెల్లించాలన్నారు.మిర్చి ఎగుమతుల పైన సమీక్షించి, రైతులకు మద్దతు ధరపైన తక్షణమే చర్యలు చెల్పట్టాలన్నారు. మార్కెట్లో రోజు రోజుకు భారీగా పడిపోతున్న మిర్చి ధరను చూసి రైతులు తీవ్రఆందోళనకు గురి అవుతున్నారు.మిర్చి పంటలకు వస్తున్న అనేకమైన తెగుల్లను వ్యాధులను అరికట్టడానికి రైతులు అప్పులు చేసి పెట్టుబడి పెట్టి పంట పండించి మార్కెట్ కి తీసుకుళ్తే రైతులకు కనీసం గిట్టుబాటు ధర కూడా లభించడం లేదన్నారు. కొనుగోలు దారులు మార్కెట్ మాయజాలంతో రైతులకు తీవ్ర నష్టం జరుగుతున్న ఎలాంటి స్పందన లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను పట్టించుకోవడం లేదన్నారు. రైతులు పండించిన అన్ని పంటలకు మద్దతు ధర చెల్లిస్తామని రైతులకు అండగా ఉంటామని ఎన్నికల ముందు అనేక హామీ ఇచ్చిరైతుల విషయంలో చేతులెత్తేసిందన్నారు. గత ఏడాది రైతులు పండించిన మిర్చి కోల్డ్ స్టోరేజీలో ఉన్నదని తెలిసి కూడా ఈ సంవత్సరం రైతులకు మద్దతు ధర రావడానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రభుత్వ యొక్క నిర్లక్ష్య ధోరణి స్పష్టంగా కనబడుతుందన్నారు.గత రెండు నెలలుగా మిర్చి రైతులు మద్దతు ధర లేక అల్లాడుతున్నారని పేర్కొన్నారు.మార్కెట్లో వ్యాపారస్తులు కొనుగోలు చేయడం లేదని,ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అంతర్జాతీయంగా నాణ్యతతో కూడిన మిర్చిని తెలంగాణ జిల్లాల రైతులు పండిస్తున్నా మార్కెట్లో మిర్చికి కనీస మద్దతు ధర రాకపోవడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు భాధ్యత వహించాలన్నారు.మార్కెట్లో ప్రస్తుతం మిర్చి కి లభిస్తున్న ధరతో పాటు రైతులకు అదనంగా క్వీం టాకు 10000 చెల్లించి కష్టాల్లో ఉన్న మిర్చి రైతులను ఆదుకోవాలన్నారు.మిర్చి పండించిన రైతులు ఎవరు అధైర్య పడొద్దు బిఆర్ఎస్ పార్టీ మీకు అడగ ఉంటుంద న్నారు.మిర్చికి మద్దతు ధర వచ్చే విధంగా పోరాటం చేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే మిర్చి రైతులను ఆదుకోవాలని,, మద్దతు ధర చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది డిమాండ్ చేశారు.

# యాదవులు రాజకీయ వాటా దక్కించుకోవాలే




**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** సంపద సృష్టించే యాదవులు రాజకీయ పార్టీని ఏర్పాటు చేసుకుని రాజకీయ వాటాను దక్కించుకోవాలని తెలంగాణ యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏష బోయిన సాంబయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ములుగు జిల్లా కేంద్రంలో సోమవారం మండల అధ్యక్షులు గొర్రె శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాదవులు శ్రమ జీవులని, ఎండావాన చలి అనకుండా నిరంతరం శ్రమిస్తూ శ్రమజీవిగా పేరు తెచ్చుకుంటామన్నారు. నిరంతర శ్రమతోనే సంపదను సృష్టించి సమాజ అభివృద్ధికి పాటు పడుతున్నట్లు తెలిపారు. శ్రమ జీవనంలోనే కాకుండా రాజకీయంగా మన వాటా కోసం పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య దర్శి కోరే రవి యాదవ్, టౌన్ అధ్యక్షులు బైకానీ విష్ణు యాదవ్, జక్కుల వేణుగోపాల్ యాదవ్, గజ్జి ఓంకార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ జన్మదిన వేడుకలు



**మహదేవపూర్ ఫిబ్రవరి 24, ( నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో సోమవారం శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు శీను బాబు జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీపాద చౌక వద్ద మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు నగేష్ యాదవ్ ఆధ్వర్యంలో, అలాగే పలిమెల మండలంలోని బూరుగు గూడెంలో మాజీ ఎంపీపీ బుజ్జక్క ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో బ్రెడ్డు,పండ్లు పంపిణీ చేయగా పలిమెల మండలంలోని పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాలలో మహాదేవపూర్ మండల పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ రామ్మోహన్,మాజీ ఎంపీపీ రాణి బాయి, పద్మ,యూత్ నాయకులు ఎర్రవెల్లి విలాస్ రావు, అశోక్,నాగరాజు,సంతోష్, చక్రధర్, రాఘవేంద్ర,హరీష్, నయూమ్, సీనియర్ నాయకుడు వామన్ రావు తో పాటు పలువురు పాల్గొన్నారు.

# పలు వివాహాది శుభకార్యాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట, ఫిబ్రవరి 24(నినాదం న్యూస్):** నల్లబెల్లి మండలం లోని పలు వివాహల శుభాకార్యాలకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదివారం హాజరయ్యారు. నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామ పార్టీ నాయకులు మల్లాడి తిరుపతి రెడ్డి - జమున కుమారుడు చరణ్ రెడ్డి - పూజిత వివాహా రిసెప్షన్ కార్యక్రమానికి, నల్లబెల్లి మండలం రుద్ర గూడెం గ్రామ పార్టీ నాయకులు ఈర్ల రాముర్తి- తులసి గార్ల కుమారుడు గణేష్ - అనూష గార్ల వివాహా రిసెప్షన్ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించకచారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు, మాజీ ఎంపీపీ, చైర్మన్, మాజీ వైస్ ఎంపీపీ, మాజీ ఎంపీటీసీలు, క్లస్టర్ బాధ్యులు, గ్రామ పార్టీ ముఖ్య నాయకులూ పాల్గొన్నారు.

## బంజారా వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివాహ పరిచయ వేదిక



**మహేశ్వరం, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** లంబాడీ సుగాలి బంజారా వెల్ఫేర్ ట్రస్ట్, పద్మారావు నగర్, హైదరాబాద్. వారి ఆధ్వర్యం లో బంజారా వివాహ పరిచయ వేదిక అత్యంత వైభవంగా జరిగింది. మొదటగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ కి భోగ్ కార్యక్రమంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్రం లోని వివిధ జిల్లాల నుండి బంజారా అవివాహిత యువతి, యువకులు మరియు వారి కుటుంబ సభ్యులతో హాజరు కావటం తో గొప్ప సంబరంగా పరిచయ వేదిక సాగింది. యువతి, యువకులు ఎంతో ఉత్సాహంగా వారి యొక్క స్వయం పరిచయంతో వారి యొక్క అభిరుచులు,అభిప్రాయాలు తెలియచేశారు. ఇలాంటి కార్యక్రమం నిర్వహించిన ట్రస్ట్ వారిని అభినందించారు. భవిష్యత్తులో లంబాడీ సుగాలి బంజారా వెల్ఫేర్ ట్రస్ట్ వారు ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు ఏం. ఆర్ శంకర్ నాయక్ ఐ ఏ ఎస్( రిటైర్డ్), అధ్యక్షులు డీ.టి నాయక్ ఐపీఎస్ (రిటైర్డ్), జగన్నాథరావు ఐ పీఎస్ (రిటైర్డ్), ఉపాధ్యక్షులు రవీందర్ నాయక్, పాండు రంగా నాయక్, జనరల్ సెక్రెటరీ ఏ. శ్రీమన్నారాయణ, ట్రెజరర్ జి.శంకర్ నాయక్, అడ్వకేట్ జోగ్ రామ్ తేజావత్, హేము నాయక్, హార్టికల్చర్ డిపార్ట్మెంట్ బాబు నాయక్, కృష్ణ నాయక్, హరి రామ్, హమ్ బంజారా రామ్ లక్ష్మణ్, బాబు నాయక్, ట్రస్ట్ కార్యవర్గ సభ్యులు, సేవాలాల్ మహారాజ్ పూజారి రాజు బావోజీ పాల్గొన్నారు.

## హత్య కేసును ఛేదించిన చందానగర్ పోలీసులు



మృతుడు నసిర్



ప్రధాన నిందితుడు ఫక్రుద్దీన్....

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి24 (నినాదం న్యూస్):** నెహ్రూనగర్‌లో నివాసముంటున్న నసీరుద్దీన్ ను అదే బస్తీ కి చెందిన ఫక్రుద్దీన్ రాత్రి 8.30 గంటలకు మాట్లాడుదాం అని గోపిచెరువు దగ్గరకు తీసుకెళ్లి తన స్నేహితులు బురాన్, మహమ్మద్ ఖలీమ్, అజార్, మొహమ్మద్ అలీ,తో కలసి ఫక్రుద్దీన్ హత్య చేసినట్లు మియాపూర్ ఏసిపి శ్రీనివాస్ కుమార్ తెలిపారు. పథకం ప్రకారం ముందుగానే హత్య చేయాలని ఉద్దేశంతోనే చెరువు దగ్గరకు తీసుకెళ్లి మద్యం సేవించి హత్య చేసినట్లు తెలిపారు. తన కుటుంబం పై చేతబడి చేశారని అనుమానంతో ఈ హత్య చేసినట్లుఏసిపి తెలిపారు. అనంతరం పారిపోతున్న నసీరుద్దీన్ వెంబడించి పట్టుకున్నారు అది గమనించిన స్థానికులు ఎదురు తిరగడంతో హాస్పిటల్లో చేరుస్తానని ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లి కొండాపూర్ ఏరియా ఆసుపత్రిలో వదిలి వెళ్ళినట్టు ఏసిపి శ్రీనివాస్ కుమార్ తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ వచ్చి ఫక్రుద్దీన్ లొంగి పోయాడని అతనిని విచారించగా పూర్తి వివరాలు వెల్లడించినట్లు చెప్పారు. అనంతరం ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## మహిళ కిడ్నాప్ ఆపై రేప్ కేసును ఛేదించిన మియాపూర్ పోలీసులు



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి24 (నినాదం న్యూస్):** ఈ నెల 21వ తేదీ తెల్లవారుజాము మియాపూర్ వై జంక్షన్ దగ్గర మతిస్థిమితం లేని ఒక మహిళను కిడ్నాప్ చేసి ఆపై రేప్ చేసి న ఘటన కు సంబంధించిన ఇద్దరు నిందితులను మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు.చందానగర్ కు చెందిన నిందితులు బల కుమార్(25),మహేష్(24) గా గుర్తించారు. వీరు ఒక మహిళను ద్విచక్ర వాహనంపై బొల్లారం నిర్మానుష ప్రాంతాలకు తీసుకెళ్లి హత్యాచారం చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని ఏసిపి శ్రీనివాస్ కుమార్ తెలిపారు. కిడ్నాప్ పైన వెంటనే 100 కాల్ రాగా వెంటనే స్పందించిన మియాపూర్ పోలీసులు మూడు టీములు గాలించి కేవలం మూడు గంటల్లోనే మహిళను రిస్క్ చేశారని ఏసీపీ తెలిపారు. అనంతరం సిసి పుటేట్స్ ద్వారా నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు ఆయన చెప్పారు. వారిపై ఇదివరకే పలు పోలీస్ స్టేషన్ లో కేసులో ఉన్నాయన్నారు.నిందితుల వద్ద నుండి యాక్టివా వాహనం,రెండు మొబైల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నాను. అనంతరం రిమాండ్ కు తరలించామని ఏసిపి తెలిపారు.


## ప్రతిక్షణం ప్రజాసేవకై పాటుపడుతా..

- కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు..అనంతరం పలు ఆహ్వానాలు,వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రతిక్షణం ప్రజా సేవ,ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతా అన్నారు. నిరంతరం నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, నాయకులు, సంక్షేమ సంఘాల నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

## పోలేపల్లి ఎల్లమ్మను దర్శించుకున్న శాసనసభాపతి



**కొడంగల్, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని పోలేపల్లి ఎల్లమ్మ తల్లి ని తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సోమవారం రోజు దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు, ప్రభుత్వ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.శాసనాసభాపతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈకార్యక్రమంలో కొడంగల్ తహసీల్దార్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## మంచినీటి సమస్యను మెరుగుపరచండి

- జలమండలి అధికారులకు ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి వినతి



**అల్వాల్, జనవరి 24 (నినాదం న్యూస్):** గౌతమ్ నగర్ డివిజన్లో అన్ని కాలనీలలో మంచినీటి సమస్యను మెరుగుపరచాలని కోరుతూ జలమండలి జిఎం అశోక్ రెడ్డిని మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి, గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవులు సోమవారం వినతి పత్రం సమర్పించారు. వేసవి కాలం కాబట్టి గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు ఇందుకోసం మహేంద్ర హిల్స్ లో ఉన్న రిజర్వాయర్ నుండి నీటి సరఫరా సామర్థ్యాన్ని పెంచి ఎక్కువసేపు నీళ్లు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు అలాగే గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో బోర్లు మరమ్మతులు చేయాలని తెలిపారు.

# ఏ రైతుకు అన్యాయం జరగనివ్వం

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్) :**





కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 453, 454లోని చిన్న చెల్క భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటూ ఏర్పాటు చేసిన బోర్డులతో తీవ్ర గందరగోళానికి గురవుతున్నారని ప్రభుత్వ విధానాన్ని తప్పు పట్టారు. రైతులు దుండిగల్ లోని వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై రైతులు సాగు చేసుకునే భూమిలో ప్రభుత్వం బోర్డులు ఏర్పాటు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులతో చర్చిస్తామని, ఏ ఒక్క రైతుకు కూడా అన్యాయం జరగకుండా కాపాడుకుంటామని ఎమ్మెల్యే భరోసానిచ్చారు. 50 ఏళ్ల క్రితం సాగు కోసం నిరుపేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం చూస్తోందని, ఈ 453, 454 సర్వే నెంబర్లలోని రైతులల్లో ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా కాపాడుకుంటామని అన్నారు. రైతుల భూములను చట్టపరంగా రక్షించుకుందామని, రైతుల భూముల పరిరక్షణలో రాజకీయాలకతీతంగా పోరాడేందుకు తాను సిద్ధమన్నారు. అనంతరం మాజీ కౌన్సిలర్లు, రైతులతో కలిసి దుండిగల్ ఎమ్మార్వో కార్యాలయానికి చేరుకున్న ఎమ్మెల్యే తహసిల్దార్‌తో సమస్య తీవ్రతపై చర్చించారు.

**రైతులకు పూర్తిస్థాయి న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలి ఎమ్మార్వోను ఆదేశించిన ఎమ్మెల్యే**

దుండిగల్ గ్రామంలోని సర్వేనెంబర్ 453, 454 లలోని భూములు, రైతులకు సంబంధించిన వివరాలను పూర్తిగా సేకరించి ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. అవసరమైతే ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేసి ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, అమరం గోపాల్ రెడ్డి, శంభీపూర్ కృష్ణ, జక్కుల విజయ శ్రీనివాస్, ఆనంద్, మాజీ ఎంపిటీసీ బండారి మహేష్, వెంకటేష్, నాయకులు వీరాస్వామి, కె.వెంకట్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వం అందించే నష్టపరిహారాన్ని
# సద్వినియోగం చేసుకోవాలి

- హకీంపేట్, పోలేపల్లి రైతులకు చెక్కులు పంపిణీ
- కలెక్టర్ ప్రతీక్ జైన్



**కోడంగల్, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు భూములను కేటాయించిన రైతులకు నష్టపరిహార చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కొడంగల్ నియోజకవర్గం, దుద్యాల మండలం, హకీంపేట కు సంబంధించిన రైతులకు నష్ట పరిహార చెక్కులను తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ తో కలిసి జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... భూములు కోల్పోయిన రైతులు ప్రభుత్వం అందజేసిన నష్టపరిహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నష్టపరిహారం పొందిన రైతులు తమ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఇట్టి డబ్బులను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. దుద్యాల మండలం, హకీంపేటలో 93.16 ఎకరాల భూమిని బహుళార్ధసాధక పారిశ్రామిక పార్కుకు 62 మంది రైతులు తమ భూములను కేటాయించేందుకు సమ్మతి తెలిపినట్లు ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్. టీజీఐఐసి జోనల్ మేనేజర్ ఓవిటి శారద. అసిస్టెంట్ జాయిన్ మేనేజర్ అజీమా సుల్తానా. గ్రంధాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, దుద్యాల తహసిల్దార్ కిషన్. హకీంపేట రైతులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఈ ప్రభుత్వం చేసిందేమీ లేదు





- గత ప్రభుత్వం మాటలతో గారడీ చేసింది
- కాంగ్రెస్ ప్రభుత్వం అదే కొనసాగిస్తుంది
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్
- మేడ్చల్ కలెక్టర్ కార్యాలయం ఎదుట జర్నలిస్టుల నిరసన

**ఉమ్మడి రంగారెడ్డి బ్యూరో, మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి24,(నినాదం న్యూస్):** జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని, జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. దీనిలో భాగంగా సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టుల పరిస్థితులు దారుణంగా మారాయి. అనేక ఓడిదుడుకుల మధ్య వృత్తిబాధ్యతలు నిర్వహిస్తున్నారని, చాలీచాలని వేతనాలతో బతుకులీడుస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త అక్రిడేషన్, హెల్త్ కార్డులివ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండే మీడియాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని కనీస సమస్యలను పరిష్కరించకుండా ఏండ్ల తరబడి జాప్యం చేస్తున్నాయి. ఈనేపథ్యంలో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కోశాధికారి బెలిదే అశోక్ మాట్లాడుతూ ఇండ్ల స్థలాల విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాలి. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రివ్యూ పిటిషన్ వేసి వాదనలు చేయాలి. జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలి. లేకపోతే కొత్త విధానం ద్వారా ఇండ్లస్థలాలు ఇవ్వాలని కోరారు. కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి జి రోజా రాణి మాట్లాడుతూ మహిళా జర్నలిస్టులకు పనిచేసే కార్యాలయం నుంచి ఇంటి వరకు రాత్రి పూట రవాణా సదుపాయం కల్పించాలని, మహిళా జర్నలిస్టులకు భద్రత కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తదనంతరం ప్రతినిధి వర్గం మేడ్చల్ జిల్లా అదరపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పటేల్ నరసింహ యాదవ్, కుత్బుల్లాపూర్ అధ్యక్షులు గడ్డమీద అశోక్, మల్కాజిగిరి అధ్యక్షులు పబ్బు మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సత్య, కోశాధికారి రాజేంద్ర, వినోద్, ఎల్లా గౌడ్, అమర్, పరంజ్యోతి, రమేష్, దుర్గాప్రసాద్, శివ యాదవ్, మహేష్, అల్వాల్ సభ్యులు, ఉప్పల్ అధ్యక్షులు గంజి కృష్ణ, కూకట్ పల్లి నాయకులు కట్టెల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు. మేడ్చల్ జిల్లా లోని అన్ని నియోజకవర్గాల నుంచి దాదాపు 120 మంది జర్నలిస్టులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మేడ్చల్ కలెక్టరేట్‌కు 64 ఫిర్యాదులు

- పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆయా విభాగాలకు ఆదేశాలు
- అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి24(నినాదం న్యూస్):** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతి, డిఆర్ఓ హరిప్రియల తో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 64 ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

## మార్షల్ ఆర్ట్స్‌లో గోల్డ్‌మెడల్ సాధించిన విద్యార్థిని విజ్ఞశ్రీ




**చేవెళ్ల, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** 4వ నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ హైదరాబాద్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం లో జరిగాయి.ఈ పోటీలో నాలుగు దేశాలు పాల్గొన్నాయి. (ఇండియా,బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్). తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండల పరిధిలోని పర్వేద గ్రామానికి చెందిన శ్రీధర్ కూతురు విజ్ఞశ్రీ బంగారు పథకాన్ని సాధించింది. పర్వేద గ్రామానికి చెందిన అమ్మాయి గోల్డ్ మెడల్ సాధించినందుకు గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. విజ్ఞశ్రీ మరెన్నో విజయాలను సాధించాలని తల్లిదండ్రులు కోరుకున్నారు.

### సర్వ మతసారమే..
## మానవ జీవన విధానం

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి డి. పోచంపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల వద్ద నూతనంగా నిర్మించనున్న “మస్జిద్ – ఈ – మహబూబున్నీసా బేగం, మెహబూబా అఖ్తరి” మస్జిద్ కు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వమత సారమే మానవ జీవన విధానమన్నారు. అల్లా దయతో నిర్మాణం త్వరగా పూర్తి కావాలని, ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి క్రిష్ణ, మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, అమరం గోపాల్ రెడ్డి, శంభీపూర్ కృష్ణ, జక్కుల విజయ శ్రీనివాస్, ఆనంద్, మాజీ ఎంపిటీసీ బండారి మహేష్, వెంకటేష్, మైనార్టీ నాయకులు మహమ్మద్ అలీ నాయర్, చర్చి గాగిల్లాపూర్ బిఆర్ఎస్ మైనారిటీ ప్రెసిడెంట్ రాహత్ అలీ, మేడ్చల్ మల్కాజ్గిరి ఉర్దూ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ మహమ్మద్ నసీరుద్దీన్ ఖాద్రీ, ఖాజీ మహమ్మద్ అబ్దుల్ రషీద్, నాయకులు షేక్ గౌస్, మహమ్మద్ చాంద్ భాషా, శంషుద్దీన్, మహమ్మద్ జాకీర్, మహమ్మద్ ఇనాయత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్కాలర్స్ నెస్ట్, తుషార్ ప్లే స్కూల్ వార్షికోత్సవ వేడుకలు



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి24 (నినాదం న్యూస్):** చందానగర్ డివిజన్ లోని స్కాలర్స్ నెస్ట్ గ్లోబల్ స్కూల్ మరియు తుషార్ ప్లే స్కుల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి..ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా చందానగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు..ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అందరిని అలరించాయి. ఈ సందర్భంగా కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ రాణించాలని సూచించారు.విద్యార్థులకు బాల్యం నుంచే నాణ్యమైన విద్యను అందించాలని వారిలో ధైర్యం ఆత్మవిశ్వాసం పేరిగేల భోదనలు ఉండాలన్నారు..అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు



**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** రోడ్డు ప్రమాదంలో తండ్రి, కూతురికి త్రీవ గాయాలైన ఘటన ఆళ్లపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... చింతోనిగుంపు గ్రామానికి చెందిన శ్రీను తన కూతురు హర్షికను తీసుకొని తడికలపుడికి టు వీలర్ బైక్ పై వెళ్తుండగా మోట్లగూడెం అడవిలోని మూలమలుపు వద్ద అదుపుతప్పి కింద పడ్డారు. దీంతో ఇరువురికి త్రీవ గాయలవగా అటుగా వెళుతున్న యువకులు పవన్, రిక్కీ వారిని ఆసుపత్రికి తరలించారు.

## మహాశివరాత్రికి.. ఆలయాలు ముస్తాబు

**అల్వాల్, జనవరి 24 (నినాదం న్యూస్):** మహాశివరాత్రి పండుగ సందర్భంగా పలు ముస్తాబవుతున్న శివాలయాలు టెంపుల్ అల్వాల్‌లోని ఉమా మహేశ్వర దేవాలయంపలుభక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆలయ పూజారి శ్రీధర్ పంతులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు



# మీరు చీకటి ఒప్పందాలు చేసుకుని మాపై బురద చల్లుతారా

- మీరు విచారణ చేస్తూ... మమ్ముల్ని అరెస్ట్ చేయమంటారా?
- సర్వేలన్నీ కాంగ్రెస్ కు 3వ స్థానమేనని తేల్చేశాయి
- 51 శాతమున్న బీసీలను 46 శాతానికి తగ్గించి బుకాయిస్తారా?
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్, ఫిబ్రవరి 24(నినాదం న్యూస్ ):** ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చేసిన ప్రసంగమంతా పచ్చి అబద్దాలు, అర్ధ సత్యాలతో నిండిపోయింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి ఓటమి ఖాయమనే భయం ఆయనలో స్పష్టంగా కన్పిస్తోంది. ఇంటెలిజెన్స్ సహా అన్ని సర్వే సంస్థలన్నీ బీజేపీ గెలుపు తథ్యమని తేల్చేశాయి. కాంగ్రెస్ 3వ స్థానానికి పడిపోతుందని నివేదికలివ్వడంతో దిక్కుతోచని ముఖ్యమంత్రి హడావుడిగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి వచ్చి ఒకే రోజు 3 జిల్లాల్లో 3 మీటింగ్ ల్లో పాల్గొంటూ అబద్దాలాడుతూ, ఓటర్లను బ్లాక్ మెయిల్ చేసేలా మాట్లాడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. గెలిచినా ఓడినా ప్రభుత్వానికి ఢోకా లేదు... నాకేం ఫరఖ్ లేదని బుకాయిస్తున్నడు. అంత ధీమా ఉంటే ఎన్నికల ప్రచారానికి ఎందుకు వచ్చినట్లు? చరిత్రలో ఇంతవరకు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఏ ముఖ్యమంత్రి కూడా పాల్గొన్న దాఖలాల్లేవు. ఓటమి భయం పట్టుకుంది కాబట్టే ఎన్నికల్లో పాల్గొంటూ డబ్బు, అధికార బలంతో ఎలాగైనా గెలవాలని చూస్తున్నారు. దీనికితోడు ఓడిపోతే మీ సమస్యలను పరిష్కరించబోనంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. రేవంత్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ రేస్, గొర్రెల స్కాంలపై మాట్లాడిన వ్యాఖ్యలు చూస్తే. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నారా? లేక మేము ఉన్నామా అనే అనుమానం వస్తోంది. లా అండ్ ఆర్డర్ రాష్ట్రం పరిధిలోనిది. కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్ నేతలు స్కాంలు చేసింది రాష్ట్రంలోనే... దోచుకున్న సొమ్మంతా తెలంగాణ ప్రజలదే. విచారణ చేస్తున్నది రాష్ట్ర ప్రభుత్వమే. కొంత మంది నిందితులను అరెస్ట్ చేసింది ప్రభుత్వమే. లా అండ్ ఆర్డర్ మీ చేతిలో పెట్టుకుని మీరేందుకు అరెస్ట్ చేయలేదని కేంద్రాన్ని నిందించడం చూస్తుంటే నవ్వొస్తుంది. ప్రభాకర్ రావు, శ్రవణ్ విదేశాలకు పోతే.... కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు సహా ఆయా స్కాంల సూత్రధారులు తెలంగాణలోనే ఉన్నారు కదా? మరి వాళ్లను ఇన్నాళ్లుగా ఎందుకు అరెస్ట్ చేయలేదు అన్ని ఆధారాలున్నాయని చెబుతూ రాధాకిషన్ రావుసహా కొందరు అధికారులను అరెస్ట్ చేసి 10 నెలలకుపైగా జైల్లో ఉంచిన మీరు కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయలేదు పైకి తిడుతున్నట్లుగా ఉంటూ నటిస్తూ కేసీఆర్ కుటుంబంతో చీకటి ఒప్పందాలు చేసుకుంటూ అరెస్ట్ కాకుండా కాపాడుతూ ఆయా కేసులను నీరుగారుస్తున్నది మీరు కాదా మీకు నిజంగా నిజాయితీ ఉంటే ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ రేస్, గొర్రెల స్కాం, కాళేశ్వరం, కేటీఆర్ బామ్మర్థి డ్రగ్స్ వ్యవహారంపై సీబీఐ విచారణ జరపాలని లేఖ రాయండి. ఆయా కేసుల్లో దోషులెవరైనా అరెస్ట్ చేసి బొక్కలో వేయించే బాధ్యత కేంద్రం తీసుకుంటది. రాష్ట్ర ప్రభుత్వం కోరకుండా న్యాయ స్థానాల ఆదేశాలు లేకుండా సీబీఐ తనంతట తాను విచారణ జరిపే అధికారం లేదని తెలిసి ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి కేంద్రంపై బురద చల్లడం ఆయన దివాళాకోరుతనానికి నిదర్శనం.బీసీ రిజర్వేషన్ల విషయంలోనూ ముఖ్యమంత్రి అర్ధ సత్యాలు, అబద్దాలతోనే ప్రజలను మభ్యపెడుతున్నారు. సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా 51 శాతం ఉందని, ఆ సంఖ్యను 46 శాతానికి ఎట్లా తగ్గిస్తారని అసెంబ్లీ సాక్షిగా నాటి ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న కేటీఆర్, హరీష్ రావులే చెప్పారన్నారు.

## గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డిని గెలిపించండి

### -ఇంటింటి ప్రచారంలో మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్



**జమ్మికుంట, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో మంగళ వారం బిజెపి బలపరిచిన గ్రాడ్యుయేట్స్ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్. శ్రీరామ్ శ్యామ్ మాట్లాడుతూ గ్రాడ్యుయేట్స్ కలసి మొదటి ప్రాధాన్యత ఓటును అంజిరెడ్డికి వేయవలసిందిగా వారు కోరడం జరిగింది. ప్రశ్నించే గొంతు విధాల పరిస్థితిలో ఉన్నప్పుడే నిరుద్యోగుల సమస్య పరిష్కారం అవుతుందని వారు ఆశ భావం వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకులకు ఓటు వేస్తే ప్రశ్నించే శక్తి ఉండదని వారు ఎద్దేవ చేశారు. నిరుద్యోగి ఉద్యోగి సమస్యలు పరిష్కారం కావాలంటే కేవలం బిజెపి పార్టీతోనే సాధ్యమవుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్యావంతుల సమస్య పరిష్కరించే వారు మాత్రమే అంజిరెడ్డి అని మాత్రమే వారు కోరారు . విద్యావంతులు వారి యొక్క విలువైన ఓటును వృధా చేసుకోవద్దని గ్రాడ్యుయేట్స్ కు సూచించడం జరిగింది. జమ్మికుంట విద్యావంతులకు ప్రశ్నించే తత్వం ఎక్కువగా ఉంటదని వారి సందర్భంగా కోరారు. బిజెపి బలపరిచిన అభ్యర్థి గెలుపు ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాచపల్లి వెంకటేష్, పొట్యాల మల్లేష్, రాజ్ కుమార్,విక్రమ్ సమ్మయ్య, ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మట్టిలో మాణిక్యం ఈ క్రీడాకారుడు

### -ప్రైడ్ ఆఫ్ తెలంగాణ స్పోర్ట్స్ అవార్డ్ అందుకున్న అంబాల ప్రభు



**జమ్మికుంట, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** హైదరాబాద్ జింఖానా గ్రౌండ్లో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి మాస్టర్స్ గేమ్స్ పోటీలలో పాల్గొన్న జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల ప్రభాకర్ (ప్రభు) కు గత సంవత్సరం జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో అత్యంత ప్రతిభను కనబరిచి అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన సందర్భంగా ప్రభుకు 2025 సంవత్సరంలో ప్రైడ్ ఆఫ్ తెలంగాణ స్పోర్ట్స్ అవార్డును సుప్రీం కోర్టు న్యాయవాది చేతుల మీదుగా అందుకున్నారు.ప్రభు ను ఈ అవార్డు ఎంపిక చేసి, ప్రోత్సహించిన తెలంగాణ మాస్టర్స్ గేమ్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై రామారావు గారికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుకు ప్రయిడ్ ఆఫ్ తెలంగాణ స్పోర్ట్స్ అవార్డు రావడం పట్ల ప్రజా ప్రతినిధులు, అధికారులు క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి తెర.. ప్రలోభాలకు ఎర?

### -నేటితో ముగియనున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



**జమ్మికుంట, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్) :** ఉమ్మడి కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి నేటితో తెర పడనున్నది. మంగళవారం సాయంత్రం ఐదు గంటల వరకు ప్రచారానికి సమయం ఉన్నదని జిల్లా కలెక్టర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలు జరిగే ఈ నాలుగు జిల్లాల్లో మంగళవారం సాయంత్రం ఐదు గంటల నుండి 27వ తారీకు గురువారం సాయంత్రం ఐదు గంటల వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని 48 గంటల పాటు ప్రచారానికి అనుమతి ఉండదని ఆమె తెలిపారు. 48 గంటల పాటు ఈ జిల్లాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగడానికి అఖిలపక్ష నాయకులు పట్టభద్రులు గ్రాడ్యుయేట్స్ టీచర్లు సహకరించాలని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు.

**ప్రచారానికి తెర ప్రలోభాలకు ఏరా...**

ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటినుండి వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు ఆయా జిల్లాల్లో విస్తృతంగా పర్యటనలు చేసి పట్టభద్రుల ను ప్రసాదం చేసుకోవడానికి సాయి శక్తుల కృషి చేశారు. ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రం ఐదు గంటల వరకు మాత్రమే అభ్యర్థులకు అవకాశముంది. ఇక ప్రచారాన్ని పక్కనపెట్టి ప్రలోభాలకు తెర లేపడానికి రంగం సిద్ధం చేసుకున్నట్లు సమాచారం.? గెలుపే లక్ష్యంగా అభ్యర్థులు తర్జనభజన పడుతూ వివరి స్థాయిలో వారు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి తమ ప్రయత్నాలు కొనసాగించడానికి అన్ని రకాలుగా రంగం సిద్ధం చేసుకుంటున్నారు.

## అంజిరెడ్డి, మల్క కొమురయ్యలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

### - బిజెపి నేతలు ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, బొంతల కళ్యాణ్ చంద్ర



**కరీంనగర్, ఫిబ్రవరి 24(నినాదం న్యూస్ ):** ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకొని తిమ్మాపూర్ మండలంలోని అలుగునూర్, మహాత్మా నగర్, తిమ్మాపూర్ ప్రాంతాల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఎడ్ల జోగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర లు సోమవారం రోజున విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో పట్టభద్రులు, టీచర్స్ లను కలిసి బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి కి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టభద్రుల, ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి, వారి సమస్యలనుగాలికివదిలేసిందన్నారు. అందుకేనిరుద్యోగ పట్టభద్రులు , టీచర్స్ గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ తగిన గుణపాఠం చెప్పారని , అభయంతోనే నేడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేని పరిస్థితి ని కొనితెచ్చుకుందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గత బిఆర్ఎస్ బాటలోనే నడుస్తుందన్నారు. నిరుద్యోగ పట్టభద్రులకు ప్రతినెల రూ.4000 ఇస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిందని , నేడు 14 నెలల కాలమైనా ఏ ఒక్కరికి నిరుద్యోగ భృతి ఇవ్వలేక పోయిందన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఒక్కో నిరుద్యోగి 54 వేల రూపాయలు బాకీ పడిందన్నారు. ఇక ఉద్యోగులు కనీసం రిటైర్మెంట్ బెనిఫిట్స్ పొందలేని పరిస్థితిలో ఉన్నారని, టీచర్స్ అనేక సమస్యలు ఇబ్బందులతో బాధపడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందన్నారు. పట్టభద్రుల , టీచర్స్ ల సమస్యల పరిష్కారం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నిరుద్యోగ భృతి హామీ తో నిరుద్యోగ పట్టబద్రుల ఓట్లు దండుకొని మోసం చేసిన కాంగ్రెస్ కు జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు కనీస బెనిఫిట్స్ కూడా అందించలేని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి టీచర్స్ కూడా తగిన బుద్ధి చెప్తారన్నారు. పట్టభద్రుల , టీచర్స్ ల సమస్యల కోసం కొట్లాడింది, ముఖ్యంగా 317 జీవో కు వ్యతిరేకంగా ఉద్యమించింది కేవలం బిజెపి యే నని ఈ సందర్భంగా చెప్పారు. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి ఆశీర్వదిస్తే పట్టభద్రుల, టీచర్స్ గొంతుకను శాసన మండలిలో వినిపించి, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్ , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గడ్డం అరుణ్ , నాయకులు కొత్తూరి శ్రీనివాస్, జంగాపల్లి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకెళ్తున్న డి.ఎస్.పి అభ్యర్థి మంద జ్యోతి



**జమ్మికుంట, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో సంపన్నులపై బరిగీసి ధర్మ యుద్ధం చేస్తున్న ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని మంద జ్యోతి పక్షాన ఆ పార్టీ కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రచారంలో భాగంగా సోమవారం ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తలు మంద జ్యోతి గెలుపు కొరకు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ మంద జ్యోతి కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో పట్టబద్రుల కు ప్రలోభాలకు గురిచేసి ఓట్లు దండుకోవాలంటే సహించేది లేదని డబ్బు,మందు పంచిన బీజేపీ,కాంగ్రెస్ పార్టీల నాయకులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామని డిమాండ్ చేశారు.దళిత సామాజిక వర్గానికి చెందిన మహిళ ఆదర్శ వివాహం చేసుకొని ప్రజలందరికీ అనేక హెల్త్ క్యాంప్ లు నిర్వహించి ఉచితంగా కంటి వైద్య సేవలు అందిస్తున్న మెదక్, అదిలాబాద్, నిజాంబాద్ ,కరీంనగర్ జిల్లాలో ఎమ్మెల్సీ అభ్యర్థిని మంద జ్యోతి కి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ధర్మ సమాజ్ పార్టీ జమ్మికుంట మండల అధ్యక్షులు సందీప్ తెలిపారు. అలాగే జమ్మికుంట పరిధిలో ఉన్న అన్ని గ్రామాల పట్టుభద్రులను కోరారు. చట్టసభల ద్వారా ప్రజలకు మేలైన చట్టాలను రూపొందించాల్సిన లోక్ సభ శాసనసభలలో ప్రజలకు మేలు చేయాలన్న ప్రజాస్వామ్య భావన సమానత్వ భావన అంతరించిపోతున్న క్రమంలో భారత రాజ్యాంగ అనుసరణ శాసనమండలి ఏర్పాటయిందని అన్నారు. ఇందులో సమర్థులైన విద్యావంతులను మానవతవాదులను ఎన్నుకోవాల్సిన శాసన మండలి ఎన్నికలలో ఏ మానవతవాదము ప్రజల పట్ల ఎలాంటి ప్రేమాభిమానాలు లేని వాళ్లను ప్రజలను దోపిడీ చేసి సంపాదించిన డబ్బు బలంతో లక్షల కోట్ల రూపాయలతో మళ్లీ శాసనమండలి ఎన్నికల్లోకి అగ్రకుల రెడ్లకు రాజకీయ పార్టీలైన కాంగ్రెస్ బిజెపి పార్టీలు పెద్ద పెద్ద గుత్తేదారులు వ్యాపారస్తులైన అగ్రకుల నాయకులకు ఎమ్మెల్సీ అభ్యర్థిని ఇవ్వడం అత్యంత దారుణమని నిజంగా కాంగ్రెస్ బిజెపి పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే వారి అభ్యర్థిత్వాన్ని వెనక్కి తీసుకొని అనగారిన వర్గాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మహిళ మంద జ్యోతి కి సంపూర్ణ మద్దతు తెలియజేయాలని అప్పుడే సమానత్వ విధానాన్ని అనుసరించినట్లు అవుతుందని అన్నారు. భారత రాజ్యాంగ విలువల ప్రకారం ధర్మసమాజ్ పార్టీ అనగారిన వర్గాల నుంచి మహిళను నిలపడం జరిగిందని విద్యను వైద్యాన్ని వ్యాపారం చేసేటోళ్లు ప్రజలందరికీ ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్య వైద్యం అందించడానికి శాసనమండలిలో ఏ రకంగా మాట్లాడుతారని ప్రజలను దోచుకోవడం మాత్రమే తెలిసిన వాళ్ళు చట్టసభల్లో ఏమీ ప్రాతినిధ్యం వహిస్తారని అన్నారు. అందుకని మేధావులు, వివేకావంతులు అయిన మానవతవాదులందరూ ప్రజాస్వామ్య ప్రేమికులైన పట్టభద్రులు అందరూ మంద జ్యోతి వరుస సంఖ్య సీరియల్ నెంబర్ 9 మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని అలాగే భారత రాజ్యాంగ పరిరక్షణకు పాటుపడాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సదానందం, సాగర్, రవికిరన్, తిరుపతి, సాయి, మనోజ్, అభిలాష్, అజయ్, తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

- అక్రిడేషన్లు, హెల్త్ కార్డులు వెంటనే ఇవ్వాలి
- టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కె బాపురావు




**కరీంనగర్, ఫిబ్రవరి 24(నినాదం న్యూస్):** జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపూరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ పమేల సత్పతికి జర్నలిస్టుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాపురావు మాట్లాడుతూ, జర్నలిస్టుల పరిస్థితులు దారుణంగా మారాయని, అనేక ఒడిదుడుకుల మధ్య వృత్తిబాధ్యతలు నిర్వహిస్తున్నారని, చాలీచాలని వేతనాలతో బతుకులీడుస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండే మీడియాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. కనీస సమస్యలను పరిష్కరించకుండా ఏండ్ల తరబడి జాప్యం చేస్తున్నాయన్నారు. జర్నలిస్ట్ ల ఇండ్ల స్థలాల విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రీవ్యూ పిటిషన్ వేసి వాదనలు చేయాలని, జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలెక్కి, లేకపోతే కొత్త విధానం ద్వారా ఇండ్లస్థలాలు ఇవ్వాలన్నారు. కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టి ఉద్యోగుల మాదిరిగా అమలుచేయాలన్నారు. జర్నలిస్టుల కంట్రిబ్యూషన్ ను ప్రభుత్వమే భరించాలన్నారు. ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో అమలయ్యేలా చొరవ తీసుకోవాలన్నారు. కొత్త అక్రిడిటేషన్ కార్డులను అందజేయడంలో మీడియా అకాడమీ విఫలమైందని, ఇప్పటికే రెండుసార్లు వాయిదా వేసిందని, వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త కార్డులివ్వాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలుచేయాలన్నారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని, ఇందుకోసం ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలన్నారు. మహిళా జర్నలిస్టులకు పనిచేసే కార్యాలయం నుంచి ఇంటి వరకు రాత్రి పూట రవాణా సదుపాయం కల్పించాలన్నారు. అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలు ఎంపానెల్మెంట్లో చేర్చాలన్నారు.కరీంనగర్ జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాలు వివాదంగా మారాయని వెంటనే ఆ సమస్యను పరిష్కరించి నిర్మాణ అనుమతి పత్రాలను లబ్ధిదారులకు అందజేయాలని, హుజురాబాద్ లో కేటాయించిన స్థలాలు కోర్టు వివాదంలో ఉన్నాయని అట్టి సమస్యను పరిష్కరించి పూర్తిస్థాయి అనుమ తులతో జర్నలిస్టులకు అందించాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక సమస్యల పట్ల కలెక్టర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బిక్షపతి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నరేందుల ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యుడు గాదె కర్ణాకర్ రావు, నాయకులు చట్ల శంకర్, కొమ్ము గణేష్, అతికం రాజశేఖర్, శంకర్ రెడ్డి, గుండి కిరణ్, సుదర్శన్ రెడ్డి, సురేష్, రవీందర్, సతీష్, తిరుపతి, శ్రీనివాస్, జయేందర్, శేఖర్, జర్నలిస్టులు పాల్గొన్నారు.


## రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి

- వ్యవసాయ అధికారి ఎం భాగ్యలక్ష్మి




**జమ్మికుంట, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎం భాగ్యలక్ష్మి అన్నారు. సోమవారంగ్రామ నవనిర్మాణ సమితి ఆధ్వర్యంలో జమ్మికుంటలోని ప్రకాశం కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కార్యక్రమం సందర్భంగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్నటువంటి రైతులకి కృషి విజ్ఞాన కేంద్రంలో నైపుణ్యత శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి ఎం భాగ్యాలక్ష్మి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో తయారుచేసే కషాయాల గూర్చి రైతులకి శిక్షణ తరగతులు ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయాలని ప్రకృతి వ్యవసాయం చేస్తున్నటువంటి రైతులకు సర్టిఫికెట్లు కూడా ఇవ్వాలని ఎస్ హెచ్ జి అంగన్వాడి సెంటర్లు ఐకెపి ద్వారా రైతులకి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం జనరల్ సెక్రెటరీ పరిపాటి విజయగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రసాయన ఎరువులు ఎక్కువ వాడటం వలన భూసారం తగ్గుతుందని రసాయనాలు కొట్టినటువంటి ఆహారాన్ని మనం తీసుకోవడం వలన ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని మహిళా రైతులు అందరూ ముందుకు వచ్చి మన దేశానికి ఆదర్శంగా ఉండాలని అన్నారు. ప్రకృతి వ్యవసాయంలో పండించినటువంటి పంటలు వల్ల మనమందరము ఆరోగ్యకరంగా ముందు తరాలకి చరిత్రగా ఉంటామని తెలియజేశారు. రానున్న రోజుల్లో ప్రకృతి వ్యవసాయంలో పండించిన పంటలకు మంచి దిగుబడి గిట్టుబాటు ధర కూడా ఉంటుందని తెలియజేశారు. అదే విధంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త హెడ్ డా.ఎన్. వేంకటేశ్వర రావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని తమ ఇంటి మందం తినడానికి ఎలాంటి రసాయన ఎరువులు వాడకుండా పండించాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను సన్మానించారు.గ్రామ నవనిర్మాణ సమితి జనరల్ సెక్రెటరీ పరిపాటి విజయ్ గోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ వెంకటేశ్వర రావు, జమ్మికుంట వ్యవసాయ అధికారి షేఖ్ ఖాదర్ హుస్సేన్ కె.వికె శాస్త్రవేత్తలు విజయ్, మహేష్ , డి శ్రీనివాస్ రెడ్డి , జి వేణుగోపాల్, ప్రశాంతి ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కుమార్ యాదవ్ బి రమాకాంత్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ రోజున ఉద్యోగులకు ప్రత్యేక సాధారణ సెలవు




**కరీంనగర్, ఫిబ్రవరి 24(నినాదం న్యూస్):** ఈనెల 27న జరిగే మెదక్ -నిజామాబాద్ -కరీంనగర్ -ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకు నేందుకు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సాధారణ సెలవు వర్తిస్తుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నమోదిత ఓటర్లుగా ఉన్నవారు తమ ఓటు వినియోగించుకునేందుకు ఈ ప్రత్యేక సెలవు వర్తిస్తుందని తెలిపారు. వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థ లేదా ఇతర అన్ని ప్రైవేట్ మేనేజ్మెంట్, అథారిటీలలో పని చేస్తూ గ్రాడ్యుయేట్ ఓటు హక్కు ఉన్న ఉద్యోగులు, కార్మికులు సైతం వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు యాజమా న్యాలు అనుమతి, వెసులుబాట్లు ఇవ్వాలని కోరారు.ప్రైవేటు ఉద్యోగులు, కార్మికులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు షిఫ్టుల సర్దుబాటు, డ్యూటీ గంటల తగ్గింపు, ఆలస్యంగా హాజరుకావడానికి అనుమతి వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రత్యేక సాధారణ సెలవు, వెసులుబాట్లను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులందరూ తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

## ప్రజలకు సేవ చేయాలనే తన సంకల్పమే తనను బతికించింది



**కరీంనగర్, ఫిబ్రవరి 24(నినాదం న్యూస్ ):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బిక్నూర్ మండలంలో ప్రచార నిర్వహించిన స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు,రెండు రోజుల కిందట కోరుట్ల జరిగిన ప్రమాదం నుండి కోలుకుంటూ డాక్టర్ల సూచనలు పాటిస్తూ కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బిక్కనూర్ మండల కేంద్రంలో వీల్ చైర్ లో వచ్చి ప్రచారం నిర్వహించిన పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు ఆ దేవుని ఆశీస్సులు ప్రజలకు సేవ చేయాలనే తన సంకల్పమే తనను బ్రతికించిందని అన్నారు సేవ చేసే రుణం ఉన్నది కాబట్టే ఈరోజు మళ్లీ నన్ను మీ ముందుకు వచ్చేలా ఆ భగవంతుడు చేశాడని అన్నారు. ఈ ఎలక్షన్స్ కామన్ మ్యానుకు కార్పొరేట్ మ్యానుకు మధ్య జరుగుతుందని బిజినెస్ మ్యానుకు సర్వీస్ మ్యానుకు మధ్య జరుగుతున్న ఎలక్షన్స్ గా తను చూస్తున్నానని వందల వేల కోట్లు ఉన్న వ్యక్తులు ఈరోజు వస్తున్నారని యువత ఆలోచించి ఓటు వేయాలని అన్నారు ముఖ్యంగా తన వాకిట్లో ఉండేవాడినని ప్రజల పక్షావదినని గత 22 సంవత్సరాలుగా ట్రస్మా సంఘాన్ని స్థాపించి సేవా కార్యక్రమంలో ఉన్నానని అన్నారు. ప్రైవేట్ టీచర్ల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది వరకు ప్రైవేట్ పాఠశాలల టీచర్లు పట్టబద్రులు పాల్గొన్నారు.

## టిఎన్జీవో రాష్ట్ర నాయకులను ఘనంగా సన్మానించిన జిల్లా సంఘం



**కరీంనగర్, ఫిబ్రవరి 24(నినాదం న్యూస్ ):** కరీంనగర్ జిల్లాకు విచ్చేసినటు వంటి టీజిఓ రాష్ట్ర అధ్యక్షులు ఎంప్లాయిస్ జెఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాస్ రావు టీజీఓల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ ను మర్యాద పూర్వకంగా కరీంనగర్ ఉద్యోగుల జేఏసీ చైర్మన్, టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి,టీజీవోల జిల్లా అధ్యక్షుడు మడిపల్లి కాళీ చరణ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి శాలువా పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ సెక్రెటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు, కరీంనగర్ ఉద్యోగుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు త్వరలోనే ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కారమయ్యే దిశగా కృషి చేస్తున్నామన్నారు కరీంనగర్ జిల్లా జేఏసీ నాయకులతో అల్పాహారం చేసి దాని తదానంతరం జగిత్యాల జిల్లాకు బయలుదేరి వెళ్లారు వీరి వెంట టీజీవోల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, బుల్లెట్ శ్రీనివాస్ ఉన్నారు.

నినాదం అవని 10
మంగళవారం, ఫిబ్రవరి 25, 2025



# ఓం నమః శివాయః

## హర హర మహాదేవ... శంభో శంకర...



- మూడు రోజులు మహాశివరాత్రి ఉత్సవాలు
- ఆలయాల్లో శివనామస్మరణాలే
- ఉపవాసాలు, జాగరణలు ప్రత్యేకతలు
- కాళేశ్వరానికి తరలిరానున్న లక్షలాది భక్తులు

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):

### మాఘ మాసంలో 'మహా శివరాత్రి....

మహా శివరాత్రి చాంద్రమాన నెల లెక్కింపు ప్రకారం మాఘమాసం కృష్ణ పక్ష చతుర్దశి రోజున వస్తుంది. ప్రతీ ఏటా మాఘ బహుళ చతుర్దశి నాడు చంద్రుడు శివుని జన్మ నక్షత్రమైన ఆరుద్ర యుక్తుడైనపుడు వస్తుంది. శివుడు శివరాత్రి రోజే లింగాకారంగా ఆవిర్భవించాడని శివపురాణంలో ఉంది. చాంద్రమాన నెల లెక్క ప్రకారం, శివరాత్రి గ్రెగేరియన్ క్యాలెండర్లో ఫిబ్రవరి,మార్చి నెలలో వస్తుంది. హిందువుల క్యాలెండర్ నెలలో ఫాల్గుణ మాసం కృష్ణ పక్ష చతుర్దశి. సంవత్సరంలో పన్నెండు శివరాత్రులలో మహా శివరాత్రి అత్యంత పవిత్రమైనదిగా భావింప బడుతుంది. ఉత్తర ధ్రువంలోని గ్రహ స్థానాలు అంతా బలమైనవిగా ఉత్ప్రేరకాలు చర్యతో ఒక వ్యక్తి ఎక్కువ సులభంగా అతని, ఆమె ఆధ్యాత్మిక శక్తి పెంచడానికి సహాయంగా ఉంటాయి. మహా మృత్యుం జయ మంత్రం వంటి శక్తి వంతమైన పురాతన సంస్కృత మంత్రాల ప్రయోజనాలు శక్తి శివరాత్రి గొప్పగా పెరుగుతుంది.

### శివపార్వతుల పెళ్లి...

కైలాసంలో పరమేశ్వరుడు నిత్యం తపస్సులో ఉండేవాడు. కైలాసానికి సమీపంలో పర్వత రాజు హిమవంతుడు, అతని భార్య మేనకా నివాసం ఉండేవారు. వారి కుమార్తె పార్వ తీ దేవి శివుడిని ఆరాదించేది. శివుడిని వివాహం చేసుకోవాలనే నిశ్చయంతో ఉండేది. ధ్యానంలో ఉన్న శివుడిని ప్రసన్నం చేసుకోవటానికి పార్వతీ దేవి పూజలు చే స్తూ కైలాసంలోనే ఉండేది. అయితే తారకాసురుడు అనే రాక్షసుడు స్వర్గాన్ని ఆక్రమణ చేయడంతో దేవతలందరు కలత చెంది బ్రహ్మ దేవుడిని ఆశ్రయిస్తారు. తారకాసురుని అంతం శివుడికి జన్మించే కుమారుని చేతిలో ఉందని తెలిసిన బ్రహ్మదేవుడు శివ పార్వతుల వివాహం గురించి తలంచి, మన్మదుడిని పిలిపిస్తాడు. మన్మధుడు, అతని భార్య రతీదేవి కలిసి శివుని తపస్సును భంగం చేసేందుకు ప్రయత్నం చేయగా శివుడు ఉగ్రరూపంతో మూడవ కన్ను తెరవగా, మన్మధుడు భస్మం చెందాడు. ఇదంతా గమనించిన పార్వతీ దేవి శివుడిని కేవలం భక్తితో మాత్రమే ప్రసన్నం చేసుకోగలమని అక్కడినుండి బయలుదేరి, తాను శివుడి ప్రసన్నం కోసం తపస్సు చేయటం ప్రారంభిస్తుంది. పార్వతి భక్తి, తపస్సును మెచ్చిన శివుడు వివాహం చేసుకుంటానని చెపుతాడు. సకల దేవతలా సమక్షంలో శివపార్వతుల వివాహం జరుగుతుంది.

మహా శివరాత్రి పర్వదినమంటే హిందువులకు ఒక ప్రత్యేక పండుగ. శివుడిని తెలుగువారు ఎంతో భక్తి శ్రద్ధలతో కొలుస్తూ జరుపుకునే పండుగ మహాశివరాత్రి. ఇది శివ, దేవేరి పార్వతి వివాహం జరిగిన రోజు. మహా శివరాత్రి పండుగను 'శివరాత్రి' అని కూడా ప్రముఖంగా పిలుస్తారు. అంతేకాక శివరాత్రి, సివరాత్రి, శైవరాతిరి, శైవవరాత్రి, శివరాతిరి అని కూడా పలుకుతుంటారు. మరికొందరైతే 'శివుడి యొక్క మహారాత్రి అని శివ శక్తిల కలయికను సూచిస్తుందని అంటారు. శివుడిని బోళాశంకరుడు అంటారు, అంటే భక్తులను తొందరగా కరుణించి వారిని ఆదుకునే దైవంగా శివుడు ప్రసిద్ధి చెందాడు. మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్రంలోని శివాలయాలన్నీ శివనామస్మరణతో మార్మోగనున్నాయి.





### మహా శివరాత్రి పూజశివ...

రాత్రి పూజను దీక్షగా నిర్వహించవలసి ఉంటుంది. శివుడు అభిషేక ప్రియుడు. ఉపవాస దీక్ష జాగరణలు శివరాత్రి ప్రత్యేకతలు. ఉపవాసం అనగా కేవలం ఒంటిపూట భోజనం మాత్రమే కాదు, భూషణం, సాత్విక ఆహారం తీసుకోవటం, శారీరక మానసిక శౌచలం కలిగి ఉండటం వంటివి ఉండాలి. ప్రదోష వేళ అనగా సూర్యాస్తమయం, చంద్రోదయానికి మధ్య కలం నుండి శివుడికి అభిషేకం, పూజలు అర్ధరాత్రి లింగోద్భవ సమయం వరకూ అభిషేకాలు చేస్తూ ఉండాలి. మారేడు దళాలపై దీపపు దిమ్మెలను ఉంచి, ఆవునెయ్యితో దీపాలను వెలిగించాలి. శివరాత్రి నాడు విలిగించే దీపాలలో మూడు వత్తులను వేయాలి. శివలింగానికి పానమట్టం ఉన్న వైపు దీపాలు వెలిగిస్తే కుటుంబ సౌఖ్యం కలుగుతుందనీ, పాన మట్టానికి అవతలి వైపు దీపాలు వెలిగిస్తే వైరాగ్యం కలుగుతుందనీ నమ్మకం. పండుగ ప్రధానంగా బిల్వ ఆకులు శివుడికి, సమర్పణల ద్వారా జరుపుకుంటారు.రాత్రంతా శివ పూజలు, అభిషేకములు, అర్చనలు, శివలీలా కథా పారాయణలు జరుపుతారు. శైవులు ధరించే భస్మము విభూతి తయారు చేయటానికి ఈనాడు పవిత్రమైనదని భావిస్తారు. రోజు అంతా భక్తులు "ఓం నమః శివాయ", శివ యొక్క పవిత్ర మంత్రం పఠిస్తారు. రాత్రి జాగరణ తరువాత మరుసటిరోజు పూజలు నిర్వహించి, శివుడికి నైవేద్యాలు సమర్పించి, తాము స్వీకరించి ఉపవాస దీక్షను విరమిస్తారు.

### ముస్తాబైన కాళేశ్వర క్షేత్రం...

మూడు రోజుల పాటు జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు దేవస్థానం ముస్తాబైంది. తెలంగాణతో పాటు మహారాష్ట్ర, చత్తీస్ గఢ్ రాష్ట్రాల నుంచి శివరాత్రి ఉత్సవాలకు సుమారు 2.50 లక్షల మంది దర్శనం చేసుకోనున్నట్టు ఆలయ అధికారులు అంచనా వేశారు.

ఇందుకోసం వసతుల కల్పనలో అధికార యంత్రాగం నిమగ్నమైంది. ఉత్సవాలను కన్నుల పండువగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య మంత్రి ఆదేశాలు జారీ చేశారు. 25 నుంచి 27వ వరకు జాతరను అంగరంగ వైభవంగా జరిపేందుకు ఆలయం ను తీర్చిదిద్దుతున్నారు. గోదావరి తీరంతో పాటు ఆలయ పరిసరాల్లో ప్రత్యేక వసతులు ఏర్పాటు చేస్తున్నారు. ఆల యంను విద్యుద్దీపాలతో అలంకరిస్తున్నారు. గోదావరి నది వద్ద చలువ పందిళ్లు, మహిళలు దుస్తులు మార్చుకునేందుకు తాత్కాలిక షెడ్లు, స్నానాల కోసం నల్లాలు ఏర్పాటు చేశారు.

### ట్రాఫింక్ ఇబ్బందులు లేకుండా పార్కింగ్...

మూడురోజుల పాటు కాళేశ్వర క్షేత్రంలో జరిగే మహాశివ రాత్రి జాతర సందర్భంగా భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వాహనాల్లో వచ్చే భక్తుల కోసం స్థానిక హనుమాన్ గుడి సమీపంలోని ఖాళీ స్థలంను పార్కింగ్ స్థలం కోసం కేటాయించారు. అలాగే వీఐపీలకు దేవస్థానం పక్కనే ఉన్న ఖాళీ స్థలంను పార్కింగ్ కోసం కేటాయించారు. వికలాంగులకు నేరుగా గోదావరి నది వద్ద వాహన పార్కింగ్ ఏర్పాటు చేశారు.

### కాళేశ్వరం ఎలా వెళ్లాలంటే...

కాళేశ్వర క్షేత్రంలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు వివిధ మార్గాల ద్వారా చేరుకోవచ్చు. హైదరాబాద్ పట్టణ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు వరంగల్, భూపాలపల్లి జిల్లాల మీదుగా కాటారం ద్వారా కాళేశ్వరం చేరుకోవచ్చు. కరీంనగర్, గోదావరిఖని, పెద్దపల్లి, నిజామాబాద్, తదితర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు మంథని, కాటారం మీదుగా కాళేశ్వరం చేరుకుంటారు. మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లాల ప్రజలు చెన్నూరు మీదుగా కేవలం 30కిమీ దూరంలోనే ప్రణాహిత వంతెన మీదుగా కాళేశ్వరంకు చేరుకోవచ్చు. చత్తీస్ గఢ్ ప్రజలు కాళేశ్వరంకు 80కి.మీ దూరంలో ఉన్న ఇంద్రావతి నదిపై ఉన్న వంతెన మీద నుంచి చేరుకోవచ్చు. ఇక గోదావరి నదిపై వంతెన మీద నుంచి మహారాష్ట్ర, సిరివంచ నుంచి సందర్శకులు చేరుకుంటారు.

### గణపతి హోమంతో ఉత్సవాలు ప్రారంభం

పనకంటి ఫణీంద్ర శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు, కాళేశ్వర ముక్తేశ్వర ఆలయం



పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వర క్షేత్రంలోమహాశివ రాత్రి ఉత్స వాలు గణపతి హోమంతో ప్రారంభం అవుతాయి. ఈ నెల 25 నుంచి మూడు రోజుల పాటు మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. 25న గణపతి పూజ తో ఉత్సవం ప్రారంభమైన ఉత్సవాలు సాయంత్రం ఊరేగింపు, ఎదుర్కోలు సేవ, 26న సాయంకాలం శుభా నంద ముక్తీశ్వర కల్యాణం, రాత్రి 12 గంటలకు లింగో ద్భవ పూజ, 27న ఆదిముక్తీశ్వరాలయంలో స్వామి వారి కల్యాణంతో ఉత్సవాలు ముగుస్తాయి. మహాశివ రాత్రి సంద ర్భంగా లక్షలాది భక్తులు తరలివచ్చి త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకొని, రుద్రాభిషేకం పూజలు నిర్వహించుకుంటారు.

---

# మార్కెట్

## భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు.. 857 పాయింట్లు పతనమైన సెన్సెక్స్

దేశీయ స్టాక్ మార్కెట్ల పతనం కొనసాగుతున్నది. వరుసగా ఐదోరోజు సోమవారం నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రతికూల పవనాలు, ట్రంప్ హెచ్చరికతో మార్కెట్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఫిబ్రవరిలో యూఎస్ వినియోగదారుల సెంటిమెంట్ 15 నెలల కనిష్ఠానికి పడిపోయింది. డొనాల్డ్ ట్రంప్ సుంకాల ప్రణాళికలపై ఆందోళనల మధ్య ద్రవ్యోల్బణ భయాలు పెరిగాయి. ఈ ప్రభావం భారత్‌పై సైతం పడుతున్నది. గత సెషన్‌తో పోలిస్తే సోమవారం సెన్సెక్స్ 74,893.45 పాయింట్ల నష్టాల్లో మొదలయ్యాయి. మళ్లీ ఏ దశలోనూ కోలుకోలేదు. ఒక దశలో 74,387.44 పాయింట్ల కనిష్ఠానికి పతనమైన సెన్సెక్స్.. ఇంట్రాడేలో 74,907.04 పాయింట్ల గరిష్ఠాన్ని తాకింది. చివరకు 856.66 పాయింట్ల నష్టంతో.. 74,454.41 వద్ద ముగిశాయి. నిఫ్టీ 243.40 పాయింట్లు పతనమై.. 22,552.50 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 1126 షేర్లు లాభపడ్డాయి. 2,526 షేర్లు పతనమయ్యాయి. విప్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, టీసీఎస్, టాటా స్టీల్ భారీగా నష్టపోయాయి. ఎంఅండ్ఎం, ఐషర్ మోటార్స్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, హీరో మోటోకార్ప్, కోటక్ మహీంద్రా బ్యాంక్ లాభపడ్డాయి. ఆటో, ఫార్మా, ఎఫ్ఎంసీజీ మినహా, అన్ని ఇతర రంగాల సూచీలు ఐటీ, మెటల్, టెలికాం సూచీలు 2 శాతం క్షీణించాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి ఒకశాతం వరకు తగ్గాయి.



## రైల్వేలో థర్డ్ ఏసీకి భారీగా డిమాండ్

భారతీయ రైల్వేల్లో ప్రయాణ విధానంలో వేగంగా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. గతంలో స్లీపర్ క్లాస్ నుంచే రైల్వేకు ఎక్కువగా ఆదాయం వచ్చేది. ఆ స్థానాన్ని ప్రస్తుతం ఏసీ-3 టైర్ ఆక్రమించింది. గత ఐదు సంవత్సరాలుగా ఏసీ త్రీ టైర్ నుంచి రైల్వేల ఆదాయం భారీగా పెరిగింది. 2024-25లో రైల్వే అంచనా వేసిన మొత్తం ప్రయాణికుల ఆదాయం రూ.80వేల కోట్లలో రూ.30,089 కోట్లు.. దాదాపుగా 38శాతం థర్డ్ ఏసీ నుంచి వస్తుందని అంచనా. ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. 26 కోట్ల మంది ప్రయాణికులు (మొత్తం 727 కోట్లలో 3.5శాతం) మాత్రమే థర్డ్ ఏసీలో ప్రయాణిస్తున్నారు. అయినా.. థర్డ్ ఏసీ నుంచే రైల్వేకు అత్యధికంగా ఆదాయం సమకూరుతున్నది. 2025-26 బడ్జెట్ అంచనాల ప్రకారం.. 2024-25 సంవత్సరంలో భారతీయ రైల్వేలకు ప్రయాణికుల నుంచి వచ్చే ఆదాయం రూ.80వేలకోట్లకు చేరుకుంటుందని అంచనా. ఇందులో థర్డ్ ఏసీ నుంచి రూ.30,089 కోట్లు రావొచ్చు. మరో వైపు స్లీపర్ క్లాస్ కేటగిరి నుంచి 19.5శాతం ఆదాయం వస్తుందని అంచనా. ఈ ధోరణి భారత్‌లో మారుతున్న ట్రెండ్‌ను సూచిస్తున్నది. ప్రస్తుతం ఎక్కువ మంది ప్రయాణికులు సౌకర్యవంతమైన, మెరుగైన ప్రయాణానికి పెద్దపీట వేస్తున్నారు. దాంతో థర్డ్ ఏసీ నుంచి ఆదాయం పెరుగుతూ వస్తున్నది. గత ఐదు సంవత్సరాల్లో ఏసీ-3 టైర్ ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్నది. 201-20లో 11 కోట్లు ఉండగా.. 2024-25 నాటికి 26కోట్లకు పెరిగింది. వార్షిక వృద్ధి రేటు 19శాతంగా ఉన్నది. అదేకాలంలో ఈ కేటగిరి చార్జీలు సైతం పెరిగాయి. డైనమిక్ ధరల నేపథ్యంలో చార్జీలు పెరిగాయి. కానీ, ఇతర ఏసీ కేటగిరిలతో పోలిస్తే మాత్రం చాలా తక్కువగా ఉంది. ఓ నివేదిక ప్రకారం.. 2019-20లో ఏసీ-3 టైర్ సగటు చార్జీ రూ.1,090 కాగా.. 2024-25 నాటికి రూ.1,171కి పెరిగింది. టికెట్ ధర 7.4శాతం పెరిగింది. మరో వైపు ఏసీ ఫస్ట్ క్లాస్‌లో చార్జీలు 25.38శాతం పెరిగాయి. ఏసీ చైర్‌కార్ టికెట్ల ధరలు 23.24శాతం, సెకండ్ ఏసీ ధరలు 18.22శాతం పెరిగినట్లు నివేదిక పేర్కొంది. 2019-20లో సెకండ్ ఏసీ చార్జీలు రూ.1,267 ఉండగా.. 2024-25 నాటికి రూ.1,498కి పెరిగింది. ఇక స్లీపర్ క్లాస్‌లో ఆదాయం తగ్గుముఖం పట్టింది. 201-20 కొవిడ్ మహమ్మారికి ముందు రైల్వేల గరిష్ఠ




ఆదాయం స్లీపర్ క్లాస్ నుంచే వచ్చింది. ఈ కేటగిరి నుంచి రైల్వేకు రూ.13,641 కోట్ల ఆదాయం సమకూరింది. మొత్తం ప్రయాణికుల్లో దాదాపుగా 27శాతం వచ్చింది. కానీ, 2024-25 నాటికి రూ.15,603కే పరిమితమైంది. అంటే 19.5శాతం పరిమితమైంది. మరో వైపు స్లీపర్ క్లాస్‌లో ప్రయాణించే వారి సంఖ్య 37 కోట్ల నుంచి 38 కోట్లకు పెరిగింది. ప్రస్తుతం ప్రయాణికుల అభిరుచి మారుతున్నది. దాంతో ప్రయాణికుల థర్డ్ ఏసీలో ప్రయాణానికి ఇష్టపడుతున్నారని డేటా పేర్కొంది. 2019-20లో మొత్తం ఏసీ కేటగిరిలో ప్రయాణికుల సంఖ్య 18కోట్లు. ఇది 2024-25 నాటికి 38కోట్లకు చేరింది. అంటే దాదాపు రెట్టింపు కన్నా ఎక్కువగా ఉన్నది. మరోవైపు నాన్ ఏసీలో ప్రయాణికుల సంఖ్య 2019-20లో 790 కోట్లు కాగా.. 2024-25లో 688 కోట్లకు పడిపోయింది. భారతీయ రైల్వే ప్రయాణికుల సౌకర్యానికి పెద్ద పీట వేస్తున్నది. దాంతో ప్రజలు మెరుగైన సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని టికెట్ల ధరలు ఎక్కువగా ఉన్నా.. టికెట్లు బుక్ చేసుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. మెరుగైన ప్రయాణానికి ఆసక్తి చూపుతున్న నేపథ్యంలో థర్డ్ ఏసీ భారతీయ రైల్వేకు లాభదాయకంగా మారింది. రాబోయే సంవత్సరాల్లో ఇదే ట్రెండ్ కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. దాంతో రైల్వేకు మరింత ఆదాయం సమకూరనున్నది. ప్రస్తుతం రైల్వేశాఖ ఏసీ రైళ్లను ఎక్కువగా ప్రవేశపెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నది.

## బేరిష్ ట్రెండ్‌లోనే ట్రేడింగ్!



దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లోనే నడుస్తున్నాయి. నిజానికి జనవరి నుంచి సూచీలు తీవ్ర ఆటుపోట్లకే లోనవుతున్నాయి. స్థిరత్వం లోపించిందనే చెప్పాలి. అమ్మకాలు, కొనుగోళ్ల మధ్య ఇన్వెస్టర్లు ఊగిసలాటకు గురవుతున్నారు మరి. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 628.15 పాయింట్లు లేదా 0.82 శాతం పతనమై 75,311. 06 వద్ద ముగిసింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 133.35 పాయింట్లు లేదా 0.58 శాతం క్షీణించి 22,795.90 దగ్గర నిలిచింది. ఈ నెల 1న పార్లమెంట్‌లో ప్రకటించిన కేంద్ర బడ్జెట్, ఆ తర్వాత వచ్చిన ద్రవ్యసమీక్షలో అంచనాలు అందుకోని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వడ్డీరేట్ల కోతలు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వేస్తున్న సుంకాలు.. మదుపరులను పెట్టుబడులకు దూరం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ వారం కూడా ట్రేడింగ్‌లో ఒడుదొడుకులకు ఆస్కారముందని మెజారిటీ నిపుణుల అంచనా. ఇక డాలర్‌తో పోల్చితే ఆల్‌టైమ్ కనిష్ఠాల వద్ద కదలాడుతున్న రూపాయి మారకం విలువ.. మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తూనే ఉన్నది. అలాగే గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, విదేశీ మదుపరుల పెట్టుబడులు, ముడి చమురు ధరలు, అంతర్జాతీయ పరిణామాలూ ముఖ్యమేనని చెప్పవచ్చు. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 22,300 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 22,100 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 23,000-23,200 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

గమనిక..స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడుదొడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.

## సిఎం సభకు తరలిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు




**జమ్మికుంట, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కాలేజీ గ్రౌండ్ లో జరిగిన పట్టభద్రుల సంకల్ప సభకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు. సభ మధ్యలో సీఎం రేవంత్ రెడ్డి ప్రణవ్ ను ఆత్మీయ పలకరింపు చేశారు.అనంతరం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని పట్టభద్రులను కోరారు.అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపిస్తే పట్టభద్రుల సంక్షేమంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి పట్టభద్రులకు వారధిగా నరేందర్ రెడ్డి ఉంటాడని తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టభద్రులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సర్వేయర్ల రికార్డుల నిర్వహణ పటిష్టంగా చేయాలి

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి, ఫిబ్రవరి 24(నినాదం):** భూముల సర్వే సరిహద్దు రికార్డుల నిర్వహణ పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లాలోని సర్వేయర్ల కు నూతనంగా 8 ల్యాప్ టాప్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేయర్లు పని తీరు మెరుగు పర్చుకోవాలని,వారి నాణ్యమైన పనితీరుకు దోహదపడే విధంగా నూతనంగా అందించిన 8 ల్యాప్ టాప్ లను వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్ శ్రీనివాసులు,సర్వేయర్లు అనిల్, సునీల్,నరేష్,శ్రీనివాస్ కృష్ణప్రియ ,రాధిక,రాజశేఖర్,చారి ,రఘుపతి,సాయి చరణ్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ గెలుపుకోసం కరపత్రం విడుదల



**8ఇంక్లైన్ కాలనీ, ఫిబ్రవరి 24, నినాదం న్యూస్:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నరేంద్ర రెడ్డి గెలుపు కోసం రామగుండం నియోజకవర్గం శాసనసభ్యుడు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ నేతృత్వంలో కర్రపతం క్యాంపు కార్యాలయంలో విడుదల చేయడం జరిగింది. ఇట్టి కార్య క్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు యువజన కాంగ్రెస్ పెద్దపలి జిల్లా ఇరికి మహేష్, గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు తిప్పరపు శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు మహేష్, ఉదమ్ కుమార్, సాందిటి అక్షమ్ కుమార్, మైనారిటీ నాయకులు పాయాజ్, గఫూర్ పాల్గొనారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించండి

### -ఎంఎల్సీ ఎన్నికల జిల్లా కన్వీనర్ అలజపూర్ శ్రీనివాస్



**మంథని టౌన్ ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** ఉమ్మడి కరీంనగర్-ఆదిలాబాద్-మెదక్ -నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి, ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లను భారీ మెజారిటీ తో గెలిపించాలని బీజేపీ పెద్దపల్లి జిల్లా ఎంఎల్సీ ఎన్నికల కన్వీనర్ అలజపూర్ శ్రీనివాస్, బీజేపీ మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డిలు కోరారు. సోమవారం మంథని బీజేపీ కార్యాలయం లో ఎంఎల్సీ ఎన్నికల సన్నద్ధం కోసం మంథని అసెంబ్లీ నియోజకవర్గం లోని మండలాల వారీగా సమావేశం నిర్వహించి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుచేసిన అనేక సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియపరచాల్సిన బాధ్యత బీజేపీ కార్యకర్తలపై ఉందని వారు పేర్కొన్నారు. బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు సైనికులు లాగా పనిచేయాలని సూచనలు ఇస్తూ ఓటర్లందరు బిజెపి బలపరచిన అబ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్, బీజేవైఎం రాష్ట్ర కోశాధికారి నీలకంఠం పాండు, అసెంబ్లీ కన్వీనర్ మచ్చగిరి రాము, మంథని టౌన్ అధ్యక్షులు మండల అధ్యక్షులు వీరబోయిన రాజేందర్, సబ్బని సంతోష్ నాంపల్లి రమేష్, బోగోజు శ్రీనివాస్, నారమళ్ళ కృష్ణ, సామల అశోక్ సమావేశంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా యువ నాయకుడు శ్రీను బాబు జన్మదిన వేడుకలు



**మంథని టౌన్ ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్) :** మంథని పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో యూత్ నాయకుడు శ్రీపాద చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు జన్మదిన వేడుకలను సోమవారం కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. యువజన కాంగ్రెస్ నాయకులు సాదుల శ్రీకాంత్ , ఎరుకల ప్రవీణ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్తదానంచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్, స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు తనయుడు,మన అందరి ప్రియతమ నాయకులు,మంథని నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత,బడుగు బలహీన వర్గాలు ఆశాజ్యోతి తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు శ్రీను బాబు అని, మంథని నియోజకవర్గం లోని ప్రతికుటుంభంలో ఒక బాధ్యతగల చిన్న కొడుకుగా అనుక్షణం ప్రజలని కంటికి రెప్పలా కాపాడుకుంటూ.. ఈ ప్రాంత యువతకు ఆదర్శంగా నిలుస్తూ తండ్రి ఆశయాల కోసం మంథని నియోజకవర్గ ప్రాంత ప్రలకు అన్నతో పాటు నేను సహితం అంటూ.. అనునిత్యం ప్రజాసేవలో రాత్రనకా.. పగలనకా ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచు కుంటున్న మన ప్రియతమ యువ నాయకులు దుద్దిళ్ల శ్రీను బాబు అని వారు తెలిపారు. అనంతరం ఎన్ఎస్ యుఐ నాయకులు సందీప్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పెంద్రి రమ సురేష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనుబాబు జన్మదిన వేడుకలు



**మంథని ఫిబ్రవరి 24( నినాదం న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు యూత్ ఐకాన్ నిత్యం ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం ప్రజాసేవకే అంకితమైన దుదిల్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలు అట్టహాసంగా ఘనంగా ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో డీసీసీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, ముత్తారం ప్యాక్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య , మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు వాజిద్ పాషా, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం శ్రీనివాస్, మండల బీసీ సెల్ అధ్యక్షులు అల్లం కుమారస్వామి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్ రెండు చీకటి ఒప్పందం

- కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం
- 56 వేల పైచిలుకు ఉద్యోగాలు ఇచ్చాం
- ఒక్క ఓటుతో ఇద్దరు సేవకులు వచ్చారు
- నరేందర్ రెడ్డికి పట్టం కట్టండి
- పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం
- సీఎం రేవంత్ రెడ్డి



**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా నస్పూర్ లో సోమవారం నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతమైంది. సమ్మేళనంకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి పట్టభద్రులు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ నెలకొంది. సీఎం ప్రసంగం కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. నస్పూర్ లోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఖాళీ స్థలంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఐటీ శాఖ మంత్రి , శ్రీధర్ బాబు ,స్త్రీ శిశు సంక్షేమశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క , చెన్నూరు, బెల్లంపల్లి ఎమ్మెల్యేలు వివేక్, వినోద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ మంచిర్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు ప్రజలు ఒక్క ఓటు వేసినందుకు ఇద్దరు సేవకులు వచ్చారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే 16 గంటలు, డిసిసి అధ్యక్షురాలు సురేఖ ప్రజల కోసం 24 గంటలు పనిచేస్తున్నారని కొనియాడారు. టిఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థి లేదని ఎద్దేవ చేశాడు. మాజీ సీఎం కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత వీరు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓడించాలని పిలుపునిస్తున్నారని వారు ఎవరికి ఓటు వేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్, బిజెపి రెండు చీకటి ఒప్పందం కుదుర్చుకున్నాయని ఆరోపించారు. అందువల్లనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి లేరని పేర్కొన్నారు. ఉద్యోగాలు ఇచ్చాం...కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి 11 వేల నియామకాలు చేపట్టామని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో 15 వేలు , పారామెడికల్ 6 వేలు, వివిధ రంగాల్లో మొత్తం 55 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల్లో ఒకటి కిషన్ రెడ్డికి, మరొకటి బండి సంజయ్ కి మాత్రమే ఉద్యోగాలు ఇచ్చారని పేర్కొన్నారు. 65 ఐటిఐ లను అడ్వాన్సుడ్ ట్రైనింగ్ సెంటర్లుగా అఫ్ గ్రేడ్ చేశామని పేర్కొన్నారు. దీనికోసం టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ తో ఒప్పందం కుదుర్చుకున్నామని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ అందుబాటులోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు. దీంతో ప్రైవేట్ రంగంలో భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలుంటాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ హైదరాబాదులో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నామని పేర్కొన్నారు.ప్రభాకర్ రావు, శ్రావణ్ రావు ఎప్పుడు తీసుకొస్తావ్.. కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫోన్ టాపింగ్ కేసులో ప్రధాన నిందితులు ప్రభాకర్ రావు, శ్రావణ్ రావు లను విదేశాల్లో దాచి పెట్టింది నీవు కాదా అని ప్రశ్నించాడు. నీవు వారిని ఎప్పుడు తీసుకువస్తే అప్పుడు కెసిఆర్, కేటీఆర్ లను అరెస్టు చేస్తామని పేర్కొన్నారు. కిషన్ రెడ్డి మెట్రో రైలు అనుమతిని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. రైతు రుణమాఫీ, రైతు రైతుబంధు, రైతు భరోసా, 200 యూనిట్లు ఉచిత విద్యుత్, అందిస్తున్నామని పేర్కొన్నారు. లినరేందర్ రెడ్డిని గెలిపించండి.. పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలని పేర్కొన్నారు. ఆయన ఆదిలాబాద్ లో యూనివర్సిటీ సాధించే ప్రయత్నం చేస్తాడని పేర్కొన్నారు. ప్రభుత్వానికి పట్టభద్రులకు వారధిగా ఉంటాడని పేర్కొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి



**పెద్దపల్లి,ఫిబ్రవరి24(నినాదం న్యూస్):** జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ డిమాండ్ చేశారు.సోమవారం టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష కు వినతిపత్రం అందించారు.అనంతరం జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా ఇంచార్జి వల్లాల జగన్ లు మాట్లాడుతూ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు.జర్నలిస్టులందరికి తక్షణమే ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టులకు కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టి,ఉద్యోగుల మాదిరిగా ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రులలో అమలయ్యేలా కృషి చేయాలని అన్నారు.కొత్త అక్రిడిటేషన్ కార్డులను అందజేయడంలో మీడియా అకాడమీ విఫలమైందని,ఇప్పటికే రెండుసార్లు వాయిదా వేసిందని,వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త కార్డులివ్వాలని అన్నారు.ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని,రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని, ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలని డిమాండ్ చేశారు.అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలు ఎంపానెల్మెంట్లో చేర్చాలని, రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరికీ ఉచిత బస్ సదుపాయం కల్పించాలని అన్నారు.రైల్వే పాసులను వెంటనే పునరుద్ధరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుంక మహేష్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఫణి సుదర్శన్,నాయకులు ఇరుకుల్ల వీరేశం,సాబీర్ పాషా,సబ్బు సతీష్,చొప్పరి సుమన్,పూసాల రవి,జంగపల్లి సాగర్,సల్పాల ప్రశాంత్,శ్రీనివాస్,శోభన్,ప్రభాకర్ స్వామిలతోపాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**పెద్దపల్లి రూరల్ ఫిబ్రవరి 24(నినాదం):** ఎలిగేడు గ్రామానికి చెందిన ముంజంపల్లి అంజయ్య తండ్రి మల్లయ్య,73 సం,రాలు కులవృత్తి చాకలి పని చేసుకొని జీవిస్తున్నాడు.మృతునికి ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారు.అంజయ్య భార్య కమలమ్మ 65 సం,రాలు అను ఆమె,గత 5,సం,రాల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్దనే ఉంటుంది.ఇంటి పనులు మొత్తం అంజయ్య,అతని కొడుకు సంజీవ్,అనువారు చూసుకుంటూ కమలమ్మ ను చికిత్స నిమిత్తం పలు హాస్పిటల్లో తిప్పేవారు.అదే క్రమంలో దాదాపు సంవత్సరం నుండి అంజయ్య కు కూడా కడుపునొప్పి, కాళ్లవాపులు వ్యాధులతో బాధపడుతూ ఉండేవాడు.ఆదివారం 23 రోజున అంజయ్యకు తీవ్రంగా కడుపునొస్తుందని తన కొడుకుతో చెప్పగా,తన కొడుకు హాస్పిటల్ కు తీసుకెళ్తానని అనగా ఇప్పటికే అమ్మకు పెట్టే ఖర్చులు చాలా ఎక్కువ అయ్యాయని,నాకు కూడా ఖర్చులు పెడితే ఎలా అని సర్ది చెప్పి పడుకున్నాడు.సోమవారం 24. రోజున ఉదయం 5 గంటలకు రోజువారి లాగానే అంజయ్య నిద్రలేచి ఇంటి పనులు చేసినాడు.అందాల ఉదయం 6 గంటల సమయంలో అతని ఇంటి ఆవరణలో గల మామిడి చెట్టుకు నైలాన్ త్రాడుతో ఉరి వేసుకుని చనిపోయినాడు.మృతుడు తన భార్య పరిస్థితి,అతని ఆరోగ్య పరిస్థితి బాగాలేదని మనసులో పెట్టుకుని ఆలోచిస్తూ జీవితం పై విరక్తి చెంది ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని మృతి భార్య ముంజంపల్లి కమలమ్మ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జూలపల్లి ఎస్సై సిహెచ్ సనత్ కుమార్ తెలిపారు.

# 8 ఇంక్లైన్ కాలనీలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

- పాల్గొన్న కందుల సంధ్యారాణి



**8ఇంక్లైన్ కాలనీ, ఫిబ్రవరి 24, నినాదం న్యూస్.:** రామగుండం బీజేపీ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి 8 ఇంక్లైన్ కాలనీలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీజేపీ అభ్యర్థుల గెలుపు మాత్రమే ప్రజల ఆకాంక్షలకు న్యాయం చేయగలదని స్పష్టం చేశారు. అభివృద్ధి, పారదర్శక పాలన, యువత భవిష్యత్తు దృష్ట్యా ప్రతి ఓటు విలువైనదని, అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని బీజేపీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.ఆమె మాట్లాడుతూ, "ప్రస్తుతం రాష్ట్రంలోని విద్యార్థులు, ఉపాధి ఆశించే యువత, ఉద్యోగులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడం లో విఫలం అయిందని అన్నారు.బీజేపీ అభ్యర్థుల గెలుపుతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందనీ, అందరూ సంఘటితంగా ఉంటూ బీజేపీ విజయానికి కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు.ఈ నెల 27 వ తేదీన జరిగే ఎన్నికలలో ఉమ్మడి కరీంనగర్-ఆదిలాబాద్-మెదక్ నిజామాబాద్ బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి మరియు ఉమ్మడి కరీంనగర్-ఆదిలాబాద్-మెదక్-నిజామాబాద్ జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోడూరి రమేష్, గుండబోయిన భూమయ్య, ముకిరి రాజు, దాసరి శ్రీనివాస్, ఆకుల కుమార్, ఐలవేణి అనిల్, లింగం నాయక్, వేణుగోపాల్ రావు, ముత్యాల బాలయ్య, బద్రి దేవేందర్, మనోహర, నాగేందర్, లక్ష్మణ్,బండారి శ్యాం ,మాదరాబోయిన రాకేష్ తదితరులు పాల్గొన్నారు...

# కమనీయం రమణీయం శివపార్వతుల కళ్యాణం

- మహాశివరాత్రికి ముస్తాబైన శ్రీ మహాదేవ లింగేశ్వర ఆలయం
- ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన తహసిల్దార్ రమేష్ బాబు



**జమ్మికుంట, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్) :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట లో గల శ్రీ మహాదేవ లింగేశ్వర స్వామి ఆలయాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సుందరంగా తీర్చిదిద్దారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం శ్రీ మహాదేవ లింగేశ్వర ఆలయంలో శివపార్వతుల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా ఆలయ అర్చకులు ఫణీంద్ర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జమ్మికుంట తహసిల్దార్ జి రమేష్ బాబు శివపార్వతుల కళ్యాణాన్ని వీక్షించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన ఈ దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఆలయ కమిటీ తీసుకుంటున్న చర్యలు అద్భుతంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రజలందరూ కూడా మహాశివరాత్రి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకొని అన్నపూర్ణ సమేత శివపార్వతుల ఆశీర్వాదం పొందాలని ఆయన తెలిపారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహాశివరాత్రి కి ప్రతిరోజు స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు హోమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు రావికంటి సదాశివుడు ఒక ప్రకటనలో తెలిపారు. కమిటీ సహకారంతో దాతల సహాయంతో మహాశివరాత్రి పండగను భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించడానికి సకల ఏర్పాటు చేశామని భక్తులందరూ కూడా భక్తిశ్రద్ధలతో స్వామివారి దర్శనం చేసుకొని వారి కృపకు పాత్రులు కాగలరని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ తోపాటు రెవెన్యూ సిబ్బంది కమిటీ సభ్యులు స్థానికులు మహిళలు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మధుమేహ వ్యాధి నిర్ధారణ యంత్రాన్ని ప్రారంభించిన ఏరియా జనరల్ మేనేజర్



**8ఇంక్లైన్ కాలనీ, ఫిబ్రవరి 24, నినాదం న్యూస్.:** వకిల్ పల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోని రేమేడియేషన్ ప్లాన్ క్రింద 8 ఇంక్లైన్ కాలనీ సెక్టార్3 డిస్పెంసరి నందు హెచ్ బిఏ1సి మధుమేహ వ్యాది నిర్ధారణ పరీక్షా యంత్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ హెచ్ బిఏ1సి మధుమేహ వ్యాది నిర్ధారణ పరీక్షా యంత్రాన్ని ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య ప్రారంభించారు. ఈ యంత్రము ద్వారా మధుమేహ వ్యాది గ్రస్తులకు వ్యాది నిర్ధారణ కచ్చితమైన, సమయాభావం లేకుండా ఫలితాలను అందించడం జరుగుతుందని మెడికల్ సూపరింటెండెంట్ డా.. మహిపాల్ తెలిపారు. ఈ యంత్రం ద్వారా ఉద్యోగుల మధుమేహ వ్యాది ప్రతి మూడు నెలలకు ఒకసారి పరీక్షకు హాజరు కావడం వలన వ్యాది యొక్క హెచ్చు తగ్గులు మానిటరింగ్ చేసుకోవడం జరుగుతుందని, అలాగే మధుమేహ వ్యాది నిర్ధారణ యంత్రం ద్వారా పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకునే విధంగా మెడికల్ క్యాంప్ లలో ఉపయోగించడం జరుగుతుందని ఏరియా జనరల్ మేనేజర్ బి .వెంకటయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ నర్సింహులు, వకీల్ ఎస్ఓ టు జీఎం ఎం.రాముడు, పల్లి గని అఫిషియేటింగ్ ఏజెంట్ సంతోష్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డా.. మహిపాల్, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, వకీల్ పల్లి గ్రూప్ ఇంజినీర్ చంద్ర శేఖర్, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, పర్యావరణ అధికారులు సురేష్ బాబు, వేణు, సీనియర్ ఎస్టేట్స్ అధికారి సునీత, వైద్యులు డా.చంద్ర శేఖర్, డా.వెంకటేశ్వర్లు,మరియు ప్యారా మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులతో మమేకమై పని చేయాలి

- ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య నిమ్ లో శిక్షణా తరగతులను ప్రారంభం
- ఉద్యోగులతో మమేకమై పని చేయాలి
- ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య



**8 ఇంక్లైన్ కాలనీ, ఫిబ్రవరి 24, నినాదం న్యూస్:** సింగరేణి సంస్థలో అండర్ మేనేజర్ నుండి డిప్యూటీ మేనేజర్ గా ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు శిక్షణ తరగతులను ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ బి వెంకటయ్య ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ శిక్షణలో 38 మందిలో అండర్ మేనేజర్ నుండి డిప్యూటీ మేనేజర్ గా ఉత్తీర్ణత సాధించిన అధికారులు పాల్గొన్నారు. వీరికి వారం పాటు సింగరేణి సంస్థలోని వివిధ అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుంది. క్రింది స్థాయి ఉద్యోగులతో కలిసి మెలిసి వారితో మమేకమై, ఉద్యోగుల యొక్క సాదకబాదకలను అడిగి తెలుసుకుని పని చేయాలని ఏరియా జనరల్ మేనేజర్ బి వెంకటయ్య అన్నారు. అలాగే ఈ శిక్షణ ద్వారా ప్రతిభ, సామర్థ్యం, పని సంస్కృతలను పెంచుకుంటూ ముందుకు సాగాలని నిరంతరం నేర్చుకుంటూ సంస్థ పురోభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం ఏం.రాముడు, డిజిఎం నిమ్ ఎస్డీఎం హుస్సైనీ, నాగరాజు జియాలజిస్ట్ ఫాకల్టీ మరియు శిక్షణ తరగతుల వచ్చిన అభ్యర్థులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం




- ముస్తాబైన భ్రమరాంబ మల్లికార్జున దేవస్థానం
- నేటి అర్ధరాత్రి నుంచే పూజలు ప్రారంభం



**సృష్టి స్థితి లయకారుడు, అభిషేక ప్రియుడు, అర్ధనారీశ్వరుడు,** బోళా శంకరుడు ఇలా ఎన్నో నామాలతో పాటు భ్రమరాంభిక మల్లికార్జున స్వామి నామం ఎంతో ప్రసిద్ధి. శ్రీశైలం భ్రమరాంభిక మల్లికార్జున స్వామి ఆలయం తర్వాత అంతటి ప్రసక్తి కలిగి భక్తుల పాలిట కొంగుబంగారంలా మారింది బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంభిక మల్లికార్జున స్వామి దేవస్థానం. ఇక్కడ కొలువైన మల్లికార్జునుడు సాక్షాత్తు శ్రీశైలం మల్లికార్జునితో సమానమని, శ్రీశైలం వెళ్లలేని భక్తులకు ఇక్కడే దర్శనమివ్వడంతో నిత్యం వేలాది మంది భక్తులతో కిటకిటలాడుతోంది. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని అన్ని ఏర్పాట్లతో ముస్తాబవుతోంది. సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మండలం మండలం బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయం మహా శివరాత్రి ఉత్సవాలకు సకల హంగులతో ఏర్పాట్లకు సిద్ధమవుతోంది. జిల్లా ప్రజలతో పాటు చుట్టు పక్కల రాష్ట్రాల ప్రజలు సైతం ఇక్కడకు వచ్చి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు.

**జిన్నారం/పటాన్ చెరు ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):**


### ఆలయ చరిత్ర....

శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం ఆరవ శతాబ్దానికి చెందినదిగా చరిత్ర చెబుతోంది. బాదామి చాళుక్య, రాష్ట్ర కూటములు, కళ్యాణి చాళుక్యులు, కాకతీయుల రాజుల కాలములో ఈ ఆలయం గొప్ప పుణ్యక్షేత్రం గా విరాజిల్లింది. భృగుమహర్షి ఈ ప్రదేశంలో తపస్సు చేశారని, తన తపస్సుకు మెచ్చి శివపార్వతులు ప్రత్యక్షమై దర్శనమివ్వడంతో శివుని అనుమతితో ఈ గుట్టపై భృగు మహర్షి చతురస్రాకారంలో ఉన్న పెద్ద శివలింగాన్ని ప్రతిష్టించినట్లు వ్యావహారములో గలదు. శివలింగం వెనుక వైపునే భ్రమరాంబిక అమ్మవారు కొలువై భ్రమరాంబిక మల్లికార్జున స్వామిగా భక్తులకు దర్శనమిస్తూ కోరిన వారికి కొంగుబంగారంగా నిలిచారు. బీరంగూడ భ్రమరాంబిక మల్లికార్జున దేవస్థానానికి ఆనుకుని ఉన్న ఒక సొరంగం శ్రీశైలం భ్రమరాంభిక మల్లికార్జున స్వామి ఆలయం వరకు ఉన్నట్లు పూర్వీకులు చెబుతుంటారు. ఇక్కడి ఆలయంలోని శివలింగానికి అభిషేకాలు, పూజలు చేస్తే శ్రీశైలంలోని ఆ స్వామికి చేసినట్లుగా ఇక్కడి భక్తులు భావిస్తుంటారు. ఈ ఆలయానికి ఐదంతస్తుల రాజ గోపురం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఆలయం ప్రాంగణంలో నవగ్రహాలు, కాల బైరవ స్వామి, వినాయకుడు, సుబ్రహ్మణ్య స్వామి, ఆంజనేయ స్వామి కాళ్ల కింద శనీశ్వరుని రూపం కొలువై దర్శనమిస్తాయి. ప్రతి ఏటా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. 6 నుంచి 7 లక్షల మంది భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకోనున్నట్లు ఆలయ కమిటీ నూతన చైర్మన్ సుధాకర్ యాదవ్ తెలిపారు.

### భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశాం...
**ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్**



మహాశివరాత్రి వేడుకలకు అమీన్ పూర్ లోని బీరంగూడ శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయం ముస్తాబైంది. ఈ నెల 25 నుంచి మార్చి 1 వరకు ఉత్సవాలు నిర్వహించేందుకు దేవాదాయ శాఖ ఏర్పాట్లు ముమ్మరం చేసింది. ఆలయ కమిటీ అధ్యక్షుడు సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. క్యూలైన్లు, షామియానాలు, తాగునీటి వసతులు ఏర్పాటు చేశారు. మహాశివరాత్రి మరుసటి రోజు స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు వచ్చే భక్తుల కోసం పార్కింగ్, ఇతర సదుపాయాలు కల్పించారు. అన్నదానం చేసేందుకు వీలుగా నాలుగు ప్రత్యేక కేంద్రాలు సమకూర్చారు. పటాన్చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో బందోబస్తు కల్పిస్తున్నారు. కోనేరును మహాశివరాత్రి సందర్భంగా ప్రారంభించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.





# జాతీయలోక్ అదాలత్ కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

### ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ జడ్జి నారాయణబాబు




**భూపాలపల్లి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారానికి కృషి చేయాలని ప్రిన్సిపాల్ డిస్టిక్ అండ్ సెషన్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ నారాయణ బాబు పిలుపునిచ్చారు. సోమవారం న్యాయవాదులు, బ్యాంకు, ఇన్సూరెన్సు కంపెనీల మేనేజర్లు, ఆర్ టి సి సూపరింటెండెం ట్ లతో నేషనల్ లోక్ అదాలత్ సమన్వయ సమావేశం జరిగింది. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలనీ, సమన్వయము తో పని చేయాలని సూచించారు. లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకుంటే కలిగే లాభాలను ప్రజలకు తెలియజేయాలని వారు అన్నారు. బ్యాంకులు, ఇన్సూరెన్సు కంపెనీలు, ఆర్ టి సి లో పెండింగ్లో ఉన్నటువంటి ప్రీ లిటిగేషన్ కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలని జడ్జి సూచించారు. 08/03/2025 రోజున జరగబోయే జాతీయ లోక్ అదాలత్ లో అందరూ పాల్గొని పెద్ద ఎత్తున కేసుల పరిష్కారం చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రా రావు , అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక, న్యాయవాదులు వేషాల రవీందర్, సంగేమ్ రవీందర్, రజినీకాంత్, ఇందరపు శివకుమార్, లీడ్ బ్యాంకు మేనేజర్ తిరుపతి, ఎస్ బి ఐ, పంజాబ్ నేషనల్ బ్యాంకు, ఐ సి ఐ సి ఐ, తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకు మేనేజర్లు, టి జి ఎస్ ఆర్ టి సి బస్సు డిపో సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి : ఆర్డీఓ

**చేవెళ్ల ఫిబ్రవరి 24(నినాదం న్యూస్):** ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ అన్నారు. సోమవారం చేవెళ్ల ఆర్డిఓ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండు ఫిర్యాదులు స్వీకరించామని తెలిపారు. స్వీకరించిన ఫిర్యాదులను ఆయా శాఖల అధికారులకు పంపించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ఎంతో ఉపయోగపడుతుందని ప్రజలకు సూచించారు. ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మార్వో కృష్ణయ్య ఆర్డీవో కార్యాలయ ఇన్చార్జి రాజశేఖర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజాసాబ్‌లో నా పాత్ర ఎంతో స్పెషల్



ప్రభాష్‌కు నేను పెద్ద ఫ్యాన్ : మాళవిక మోహనన్

కొత్త పరిశ్రమ, కొత్త భాష అనగానే కాస్త కంగారు పడ్డా. అయితే.. నిదానంగా అలవాటు పడ్డా. కొత్త నగరంలో కొత్త సంస్కృతిని ఆకళింపు చేసుకున్నా..ముఖ్యంగా తెలుగు భాషపై ఇష్టం, ఆసక్తి రెండూ పెరిగాయి. ఆ పదాలు పలికే విధానం, శబ్దం నాకు నచ్చాయి.' అంటున్నది కేరళ కుట్టి మాళవిక మోహనన్. రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో ప్రభాస్ 'ది రాజాసాబ్' గురించి ఆమె మాట్లాడిరది. అందులో తన పాత్ర గురించీ, అనుభవాల గురించి ఆసక్తికరంగా వెల్లడిరచింది. "ది రాజాసాబ్' హారర్ కామెడీ మూవీ. ఇప్పటివరకూ నేను చేయని జోనర్. చాలా సినిమాల్లో హీరో పాత్ర ఎదిగే కొద్దీ స్త్రీ పాత్ర తగ్గిపోతూవుంటుంది. కానీ 'ది రాజాసాబ్'లో అలాకాదు. ఇందులో ఆద్యంతం నా పాత్ర బలమైనదే. అద్భుతమైన సన్నివేశాల్లో నటించాను. 'బాహుబలి' నుంచి ప్రభాస్‌కి నేను పెద్ద ఫ్యాన్. ఆయనతో కలిసి పనిచేయాలని కలలు కన్నా. సెట్‌లో ఆయన్ను చూసి ఆశ్చర్యపోయా. అంతపెద్ద స్టార్ చాలా నార్మల్‌గా ఉంటారు. సపోర్టివ్ కూడా. ఆయన ఉన్న ప్రదేశాన్నంతా కంఫర్టబుల్‌గా మార్చేస్తారు. మనతో సరదాగా గడుపుతారు. సెట్‌లో ఉన్న టీమ్ మొతానికీ మంచి ఫుడ్‌ని పంపిస్తారు. దగ్గరుండి బిర్యాని తినిపిస్తారు.. కామెడీ టైమింగ్‌తో నవ్విస్తారు. నిజంగా ప్రభాసే చాలా స్వీట్.' అంటూ తెగ పొగిడేసింది మాళవిక మోహనన్.

# బాలీవుడ్‌లో స్త్రీ పాత్రలకు తక్కువ ప్రాధాన్యత : కంగనా

డైరెక్టర్ అనురాజ్ బసు దర్శకత్వం వహించిన గ్యాంగ్ స్టర్ చిత్రంతో కంగనా బాలీవుడ్ తెరంగేట్రం చేసింది. ఇందులో ఆమె నటనకు ప్రసంసలు అందుకుంది. ఆ తర్వాత ఫ్యాషన్ సినిమాతో సూపర్ హిట్ ఖాతాలో వేసుకుంది. ఈ చిత్రానికి ఉత్తమ సహాయ నటిగా జాతీయ అవార్డు అందుకుంది. హిందీలో క్వీన్, మణికర్ణక, తను వెడ్స్ మను వంటి చిత్రాలతో స్టార్ డమ్ అందుకుంది. తెలుగులో ప్రభాస్ నటించిన ఏక్ నిరంజన్ చిత్రంలో నటించింది కంగనా. ఈ మూవీతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యింది. ఆమె నటించిన తను వెడ్స్ మను సినిమా రూ.100 కోట్లు దాటిన తొలి హీరోయిన్ సెంట్రిక్ సినిమాగా నిలిచింది. ఇప్పుడు రాజకీయాల్లోకి అడుగుపెట్టింది. ముక్కుసూటిగా మాట్లాడడంతో బాలీవుడ్ పెద్దలు ఆమెను దూరం పెట్టారు. ఆమెకు అవకాశాలు రాకుండా అడ్డుకున్నారు. దీంతో తనే నిర్మాతగా మారి సినిమాలను నిర్మిస్తుంది. ఇప్పుడు బీజేపీ పార్టీలో చేరింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో హిమాచల్ ప్రదేశ్ లోని మండి నుంచి ఆమె ఎంపిగా పోటీ చేసి ఘన విజయం సాధించింది.



# ఒకేసారి రెండు భాషల్లో తొలి భారతీయ సినిమా

## యశ్‌కు మరో రికార్డు

కేజీఎఫ్ ఫ్రాంఛైజీ తర్వాత కన్నడ స్టార్ హీరో యశ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ టాక్సిక్. పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్‌పై వెంకట్ కే నారాయణ తెరకెక్కిస్తున్నారు. యశ్ 19వ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త అభిమానులు, మూవీ లవర్స్‌ను ఫుల్ ఖుషీ చేస్తోంది. ఈ మూవీని ఒకేసారి రెండు భాషల్లో షూట్ చేయనున్నారు. టాక్సిక్‌ను కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో చిత్రీకరించనున్నారు. భారీ స్థాయిలో ఒకేసారి రెండు భాషల్లో తెరకెక్కుతున్న ఇండియన్ మూవీగా నిలువనుంది టాక్సిక్. యశ్ ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ చిత్రాన్ని హిందీ, తెలుగు, తమిళం, మలయాళం భాషల్లో డబ్బింగ్ చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్. ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. లేడీ సూపర్ స్టార్ నయనతార, బాలీవుడ్ నటి హ్యూమా ఖురేషి, తారా సుటారియా కీలక పాత్రలు పోషిస్తున్నారు. బ్రదర్-సిస్టర్ కథతో 1970స్ గోవా, కర్ణాటక బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా సాగనుందని ఇన్‌సైడ్ టాక్. కేజీఎఫ్ ఫ్రాంఛైజీ లాంటి గ్లోబల్ బ్లాక్ బస్టర్ ప్రాజెక్టు తర్వాత యశ్ కాంపౌండ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి. ఇప్పటికే మేకర్స్ వింటేజ్ టాక్సీ, రౌండప్ క్యాప్ పెట్టుకున్న యశ్ ప్రీ లుక్ విడుదల చేయగా సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది.



# ఇలాంటి అవకాశాలు ఒక్కసారే వస్తాయి

## తమన్నా

మిల్కీ బ్యూటీ తమన్నా ఒకానొక సమయంలో టాలీవుడ్‌ను ఏలింది. వరుసగా సినిమాలు చేసి మంచి క్రేజ్ తెచ్చుకుంది ఈ అమ్మడు. తెలుగులో దాదాపు స్టార్ హీరోలందరి సరసన సినిమాలు చేసింది. శ్రీ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ఈ చిన్నది.. హ్యాపీడేస్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా తర్వాత తెలుగులో బిజీగా మారిపోయింది. తమన్నా ప్రస్తుతం తెలుగులో సినిమాలు తగ్గించింది. హిందీ మీద ఎక్కువ ఫోకస్ పెట్టింది ఈ చిన్నది. తెలుగులో చివరిగా చిరంజీవి హీరోగా నటించిన భోళాశంకర్ సినిమాలో చేసింది. ఈ సినిమా డిజాస్టర్ గా నిలిచింది. ఇదిలా ఉంటే తమన్నా త్వరలోనే పెళ్లి పీటలెక్కనుందని వార్తలు వినిపిస్తున్నాయి. బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో రిలేషన్ లో ఉంది ఈ బ్యూటీ. ఇటీవల స్పెషల్ సాంగ్స్ లోనూ నటిస్తూ ఆకట్టుకుంటుందో. రీసెంట్‌గా విడుదలైన 'స్త్రీ 2' చిత్రంలో తమన్నా స్పెషల్ సాంగ్ సెన్సేషన్ క్రియేట్ చేసింది.



# వారే నా బెస్ట్ హీరోయిన్స్ : సమంత



ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో బెస్ట్ హీరోయిన్ ఎవరో సమంత తెలిపారు. పార్వతీ తిరువోతు (ఉల్లొళుక్కు), సాయి పల్లవి (అమరన్), నజ్రియా (సూక్ష్మదర్శిని), అలియా భట్ (జిగ్రా), అనన్య పాండే (సీటీఆర్ఎల్), దివ్య ప్రభ (ఆల్ వి ఇమాజిన్ యాజ్ లైట్). వీరంతా రాక్‌స్టార్స్. ఇంకెవరినైనా మర్చిపోయి ఉంటే మరో వీడియో చేసి చెబుతా అని సరదాగా సంభాషించారు. ''నెగెటివ్ ఆలోచనలను అధిగమించడానికి ప్రత్యేకంగా చేసేదేమీ లేదని, రెగ్యులర్‌గా చేసే మెడిటేషన్ తదితర వాటి వల్ల నెగెటివిటీ దూరం అవుతుందనుకుంటున్నా'' అని తెలిపారు. ఇటీవల కొన్ని రోజులు ఫోన్‌కు దూరంగా ఉన్నా. మొబైల్ లేకపోవడంతో మరో ప్రపంచంలో ఉన్నట్టు అనిపించింది. దానికి ఎంతగా అడిక్ట్ అయ్యామో అర్థమైంది'' అని సమంత అన్నారు. ప్రస్తుతం సమంత 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్'లో నటిస్తున్నారు. 'తుంబాడ్' ఫేమ్ రాహి అనిల్ బార్వే దర్శకత్వం వహిస్తున్నారు. తన నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్‌లో 'మా ఇంటి బంగారం' చిత్రాన్ని గత సంవత్సరం ప్రకటించారు. ఇప్పటిదాకా దానిపై మరో అప్‌డేట్ రాలేదు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741